శివ వేంకటీయ గ్రంథమాల. తృతీయపుష్పము.

శ్రీ

# జగన్నాథీయము.

(అను వడాలిక్షేత్ర మాహాత్మ్యము)

అడవి సాంబశివరావు

నందగిరి వేంకటప్పారావు

అను

శివ వేంకట కవులచే రచియింపఁబడి, కృష్ణాజిల్లా గుడివాడతాలూకా

అంగలూరు వాస్తవ్యుఁడగు నందగిరి వేంకటప్పారావుచేఁ

ప్రకటింపఁబడియె.

సేతు ముద్రాక్షరశాల, మచిలీపట్టణము.

1915

 వెల 8 అణాలు. 

# విషయసూచిక.

పుట. విషయము.

## ప్రథమాశ్వాసము.



## ద్వితీయాశ్వాసము.

| పుట. | విషయము. |
|---|---|
| 31 | యజ్ఞనారాయణుఁడు తండ్రికి నీలాచలము తెరఁ గెరింగించుట |
| 32 | ఇంద్రద్యుమ్నుఁడు నీలాచలమునకు బయలు వెడలుట |
| 33 | సూర్యాస్తమయ వర్ణనము |
| 34 | ప్రభాతవర్ణనము |
| 35 | ఇంద్రద్యుమ్నునకు నీలశైలవాసులతోడి యుద్ధము |
| 36 | శ్రీహరి నీలశైలవాసుల మఁదలించుట |
| ,, | శ్రీహరి యింద్రద్యుమ్నునిఁ దోడ్తెమ్మనుట |
| 37 | ఇంద్రద్యుమ్నుఁడు శ్రీహరిని సందర్శించుట |
| 39 | జగన్నాథుఁ డింద్రద్యుమ్నునకు వరమిత్తు ననుట |
| ,, | ఇంద్రద్యుమ్నుఁడు శ్రీహరిని వరమర్థించుట |
| 40 | శ్రీహరి యింద్రద్యుమ్నునకు వరమిచ్చుట |
| 41 | స్వామి యజ్ఞనారాయణునికి వరం బిచ్చుట |
| 42 | ఇంద్రద్యుమ్నుఁడు పురీనిర్మాణము సేయించుట |
| 43 | ఇంద్రద్యుమ్నుఁడు సముద్రము నందలి వృక్షముఁ ఛేదించుట |
| ,, | ఇంద్రద్యుమ్నునకు విప్రయుగంబు కనుపించుట |
| 44 | రాజు వృద్ధవిప్రుని బ్రతిమలు సేయ నియమించుట |
| 45 | రాజు కోవెల తలుపులఁ దీయుట |
| ,, | వికృత విగ్రహములఁ జూచి రాజు పరితపించుట |
| 46 | రాజున కాకాశవాణి హరియుద్దేశము తెలుపుట |
| 47 | రాజునకు బ్రహ్మ హరిప్రతిష్ఠ జరిగినదని చెప్పుట |
| 48 | రాజు భూలోకమునకు వచ్చి జగన్నాథుని దర్శించుట |

## తృతీయాశ్వాసము

| | |
|---|---|
| 53 | కనకాకరపుర వర్ణనము |
| 54 | లింగరాజచరిత్రము |
| 55 | లింగరాజు సంతానప్రాప్తికై చింతించుట |
| 56 | జగన్నాథుని రాజదంపతులు గొలచుట |

పుట. విషయము.



## చతుర్థాశ్వాసము.

# కవిజీవితము.

—:o:—

"శివ వేంకటకవులు" అను సంసృష్టనామముతో గ్రంథప్రకటనమునకుం దొరకొనిన యీకవి ద్వితీయమునందు,

## ప్రథముఁడు అడవి సాంబశివరాయకవి.

ఇతఁడు ఆరువేలనియోగిబ్రాహ్మణుఁడు. సాంఖ్యాయనసగోత్రుఁడు, ఆపస్తంబసూత్రుఁడు, కృష్ణయజుశ్శాఖాధ్యాయి, అద్వైతి, తండ్రి పాపయ్యమంత్రి. తల్లి సీతమాంబ. వీరి కాపురము కృష్ణామండలము నందలి కైకలూరు తాలూకాలోని బొమ్మినంపాడు అనుగ్రామము. వీరి పూర్వులనుండియు నీ గ్రామమునకుఁ గరణీకపువృత్తి వహించియుండిరి. ఈకవిశేఖరుఁడు క్రీ-శ 1864 సం॥ రమున జన్మించెను. బాల్యమున నుండఁగనే పితృవియోగము సంభవించినందున శైశవమునుండియు నస్మన్నివాసమగు కైకలూరు నందు మాతామహగృహమునను౦డెను. కైకలూరు తర్కశాస్త్రమునందు దిగ్విజయముచేసి, దిగంతవిశ్రాంత శాశ్వతకీర్తి వహించిన యస్మత్పితామహులు, శ్రీకురుగంటి వేంకటరామశాస్త్రులవారి జన్మభూమి. ఈకవికిఁ జిన్నఁదనమునందే మాతులులుగూడ పరలోకయియాసువులైనందున గ్రామవిద్యాభ్యాసమునకుఁ బెక్కుభంగములు దటస్థించెను. ఎట్లయిననేమి "పూర్వదత్తాచయావిద్యా" అనున్యాయము సార్థకముగా నీకవిపుంగవున కతిక్షితమయ్యు నప్రయత్నముగా సహజముగ కవిత్వధారాపటుత్వ మంకురించెను. కైకలూరు కొల్లేరను తియ్యనీటి మహాసరోవరమునకు దక్షిణతీరముననుండుటయుఁ దత్సరోవరము నిరంతరజాజృంభమాణమహోదకల్హారపుండరీకసరోరుహ ప్రకాండహిండమాన మకరంద బిందుబృందచంద్రకితశాకపూరపరివర్ధమాన కమలాకరరమావికీర్యమాణ కైశ్యలీలావిలాల శైవాలమతంగరంగసంగచ్ఛదకోకజల విహంగకులకలకలారావ సంపూర్యమాణద్యావాపృథివ్యంతరంబై దివ్యఋషిశ్రేష్ఠ జననయనశ్రవణానంద సంధాయకంబై విలసిల్లుటం జేసి తత్తీరమునం దంకురించిన కవితాలతిక బ్రోదిసేయుట కామకూల్యకలనంబు గలదమట వింతకాదుగదా! ఇట్లు, ఆబాల్యమువరకుఁ బదిరెండవయేటనే జనించిన కవిత్వకన్యక నీకవి స్వప్రయత్న ప్రాముఖ్యముచే సుచితసంస్కారపరిష్కారఁ గావించి పెక్కుగ్రం

థలును రచించెను. ఐనను నీకవికిఁ బదునాల్గవయేఁడు దాఁటెనో లేదో యనునప్పుడే సకలమాతుల వియోగమునుఁ గూడఁ గలిగి స్వకుటుంబయాజమాన్యముఁ దానే నిర్వహింపవలయు భారము పైఁ బడినందునఁ గైకలూరు విడిచి దానికిఁ గ్రోశద్వయమాత్రి నికటవర్తియగు బొమ్మినంపాడు గ్రామముఁ జేరి, కరణికోద్యోగ ధర్మముల స్వయముగ నెరవేర్పవలసిన వాఁడయ్యెను. ఇట్లు కవితాలతా వృద్ధికి మహత్తరం బగు నంతరాయంబు సంఘటించినను నీకవి నిరుత్సాహుండు గాక కుటుంబపోషణోద్యోగ ధర్మనిర్వహణమునకంటె నధికమగు పట్టుదలతోఁ గవితాలతాభివృద్ధి సేయుచుండె. ఈకవి గురుకులవాసక్లేశము ననుభవింపకయే స్వప్రయత్నమువలన గీర్వాణభాషాభ్యాసమునకు దొరకొని ప్రప్రథమమున నా బాల్యంబున నా చేయు విద్యాభ్యాస దశలో జింతనాదిసమయములయందు సహవాసవశంబునఁ జెంగటఁ జేరి స్వయముగా నే విశేషాంశములు గ్రహణధారణ పూర్వకముగ సంగ్రహించుచుండినందునఁ దదనంతరము మేఘసందేశకావ్యమును జదివి, దాని నప్పుడే శుద్ధాంధ్రకావ్యముగా భాషాంతరీకరించెను. ఈకవి రచించిన గ్రంథములు.

## రచనాసమాప్తి.

| | | కాలము. |
|---|---|---|
| (1) | శుద్ధాంధ్రమేఘసందేశము | 1884 |
| (2) | హైమవతీపరిణయము | 1890 |
| (3) | అశ్వలక్షణసారము | 1890 |
| (4) | సత్యనారాయణచరిత్ర | 1891 |
| (5) | అద్వైతమతాదర్శము | 1901 |
| (6) | సాత్రాజితీపరిణయము | 1905 |
| (7) | బిల్వనాథీయము | 1908 |
| (8) | ఆంధ్రమత్స్యపురాణము | 1914 |
| | హరిహరాది స్తోత్రశతకములు | 20 |

* * * * * *

ఈకవి చిన్నఁదనంబుననే రామాభ్యుదయము, స్వారోచిషసంభవ మను నాటకమును రచించెనుగాని కారణాంతరమున నవి నామావశిష్టము లైనవి. పిదప

హైమవతీ పరిణయాది పైనఁ జెప్పఁబడిన గ్రంథములను, ఇరువదిశతకములను రచించెను. మొత్తముమీఁద స్వయముగా నీకవి యష్టావింశతి గ్రంథకర్త.

## ద్వితీయుఁడు నందగిరి వేంకటప్పారాయకవి.

ఈకవి మధ్వబ్రాహ్మణుఁడు. విశ్వామిత్రసగోత్రుఁడు. ఆశ్వలాయనసూత్రుఁడు. ఋగ్శాఖాధ్యాయి, ద్వైతి. తండ్రి వేంకటనరసింహపండితుఁడు. తల్లి శేషమాంబ. వీరికాపురము కృష్ణామండలమున నస్మన్నివాస గ్రామమగు నైకలూరున కనతిదూరమనఁగా యోజనద్వయ మాత్రములో గుడివాడతాలూకాలోని అంగలూరు అను గ్రామము. వీరిపూర్వులనుండియు అంగలూరు గ్రామమునకుఁ గరణీకపు వృత్తి నవలంబించియుండిరి. ఈకవిచూడామణి క్రీ॥ శ॥ 1868 సం॥రమున జననమందెను. చిన్నఁదనమునందు బ్ర॥శ్రీ రెండుచింతల సీతారామకవిగారియొద్ద ఛందోలక్షణాదులు నభ్యసింపదొరకొనెను గాని, అచిరకాలముననే ఆకవిగారు గద్వాల రాజాశ్రయమువలన నచ్చట కేగుటచే నంతరాయము కలిగెను; కలిగినను నిక్కవిపట్టుఁదల విడువక స్వయంకృషివలననే గీర్వాణభాషాపరిచయముఁ గలిగించుకొని సహజయగు కవితాలతికనభివృద్ధి నొందించెను. ఈకవి తన 13 వ యేఁడు నిండనిబాల్యము నుండియుఁ గవిత్వరచనగావింపఁ దొరకొనెను. తొలుదొల్త హనుమద్విజయమను మైరావణనాటకము రచించెను. ఆకాలమునందలి యీకవిగారి మేధాశక్తి, అత్యద్భుతమై యుండెడిది. ఒకనాఁడాగ్రామమున నొక పండితుం డొక గ్రంథము సదివి పురాణము సెప్పుచున్నప్పుడు, అందుఁ గథామధ్యమున నొకపత్రము నశించి కొఱంతపడియుండఁగాఁ బండితుఁడును శ్రోతలును గథా భంగమాయెనని చింతించుచుండ నీకవి, అపోయినపత్రమునందలి కథాభాగమును స్వకీయమగు వాక్కవన ధోరణిచే గద్యపద్యాత్మకముగాఁ జదివి కథాసందర్భముఁ గుదిర్చి వారిచే బహుమతుండయ్యె. ఇదిచాలదా, ఈకవియసామాన్య ప్రతిభఁ దెలుపుటకు! అట్టి యనర్గళ ప్రతిభావిశేష విలసనమువలననే, అష్టావధానముల నొనర్చి విద్వద్బహుమానితుండయ్యె. ఈకవి మొదట కేరీ కలవపూడి గ్రామమునకుఁ గరణమై పిదపదిద్దుబాటులో, ఆగ్రామమింకొక గ్రామముతోఁ గలపఁబడినందున స్వగ్రామమగు నంగలూరు గ్రామమునకు సహాయగ్రామ గణకుఁడు (అసిస్టంటు కరణము) గా నియమితుండయ్యె. ఈయన, ఈవృత్తియందు రేయుం బవలును దీరికలేని రాజకీయవ్యాపారములచేఁ గాలక్షేపము సేయుచుండియు నెట్లెట్లో తీరిక చేసికొని సద్గ్రంథరచన వలనఁ గవిత్వలతికకు దోహదము సేయుచుండును.

ఈకవి 1886 సంవత్సరమున గ్రంథరచనకుఁ బ్రారంభించి 1912 సంవత్సరము తుదకు 1 ఆంగ్లీకృతమేఘసందేశము 2 నిర్గద్యచతురముఖీవిలాసము 3 శుద్ధాంధ్రభీమసేనవిజయము 4 శ్రీమద్వాల్మీకి మహర్షి విరచిత శ్రీమద్రామాయణోద్భవోత్తరకాండమున కాంధ్రీకరణమగు మొదలగు 5 ప్రబంధములును 10 శతకములును 2 నవలలును 1 నాటకము 7 శ్రీకృష్ణమానసపూజ మొదలగు యితరపుస్తకములును రచించెను. ఇట్లు మొత్తముమీద నీకవి పంచవింశతి గ్రంథకర్త.

ఈకవి ప్రోత్సాహ ప్రయత్న బాహుళ్యము చేతనే యంగలూరు గ్రామమునఁ గవిత్వలతిక నవనవోన్మేషము నొంది పెక్కండ్ర మీఁదఁ బ్రాఁకఁ జొచ్చినది. ఈకవి స్వప్రతిభావిశేషమున దాను మొదటనే యష్టావధానము చేసి మార్గదర్శకుం డగుటచే నయ్యంగలూరు పురంబునఁ బెక్కండ్రు బుద్ధిమంతు లవధాన శీలురై శతాష్టావధానాదులు చేసిరని చెప్పితీరవలయును. ఈయుత్సాహశీలుని ప్రోత్సాహముచేతనే యంగలూరునందు 1890 సం॥ లో "బుద్ధిప్రదాయిని" అను సంఘసంస్కరణసభ నెలకొల్పఁబడి 10 సంవత్సరములు శ్రద్ధతో నడుపఁ బడినది. తత్కాలమందే బుద్ధిప్రదాయిని యను పత్రికారత్నము సంఘపక్షమునఁ గొంతకాలము ప్రచురింపఁ బడినది.

1889 సం॥ లో గుడివాడ పురమున నొక నాటక సమాజమీ కవివరునిచేఁ బ్రతిష్ఠితమై నేటివరకు నవిచ్ఛిన్నముగా నడచుచున్నది.

హిందూమహాసంఘమునుండి పెద్దకాలమేని పరావృత్తయై స్త్రీజాతినెల్ల నజ్ఞానాంధకారంబునఁ గూలఁద్రోఁచి తద్ద్వారా దేశౌన్నత్యంబు నడుగంటించి తానడుగంటిన స్త్రీవిద్యను బ్రస్తుతకాలమునఁ బునరుద్ధారిత నొనర్చవలెనని దేశాభిమానులెల్లరు ప్రయత్నప్రోత్సాహంబు లొనర్చుచుండు నీకాలమునఁ గేవలవాక్యశూరతఁ బాపువారివలెఁగాక క్రియాశూరుఁడై యీమహామహుండు, అంగలూరు గ్రామమునందు 1904 సంవత్సరం మేనెల 1 తేదీన 15 గురు బాలికలతోడ నొక బాలికాపాఠశాల స్థాపించి దానిపోషణకై పెక్కు కష్టములోర్చి తుదకు 1,250 లు స్వంతద్రవ్యము ఖర్చుపెట్టి మిక్కిలి పాటుపడి మిగుల నభివృద్ధిదశకుఁ దెచ్చెను.

1907 సం॥ లో విశాఖపట్టణమున జరిగిన ప్రొవిన్షియల్ కాన్ఫరెన్సుకు సంబంధించిన సంఘసంస్కరణసభకు, ఈపాఠశాలనుండి ముగ్గురు విద్యార్థినులు ప్రతినిధులుగాఁబోయి యాసభలోఁ బ్రసంగించి యాసభవారిచేతను, శ్రీశ్రీ కురుపాం

రాజావారిదర్బారులో విజ్ఞాపనపత్రమర్పించి యాన్నృపాలశిరోమణి చేతను, బహుమానములనందియుండిరి. పాఠశాల యిట్లు చిరకాలమున నత్యున్నత స్థితినొంది యైదుతరగతులలో 159 గురుబాలికలు చదువుచుండఁగాఁ దదధ్యక్షుఁడగు నీతఁడు 1909సం॥ జూను నెల 11 తేదిన దీనిని లోకల్ బోర్డువారిపాలనలో నొప్పగించెను. అందిప్పటికి 284 బాలికలు చదువుచుండిరి ప్రస్తుతమీపాఠశాల, ఉత్తరసర్కారులోని బాలికాపాఠశాలలలో నగ్రస్థానము వహించుచున్నది. ఈపాఠశాల యభ్యుదయమునకై యీమహానుభావుఁడు చూపినపట్టుదల, స్వార్థత్యాగము, దేశహితైకచికీర్ష మొదలగునవి వర్ణనీయములనుట నిస్సంశయము. ఇది యీమహాపురుషుని దిగంతవిశ్రాంతకీర్తిధ్వజమై యాచంద్రార్కము వర్థిల్లఁగాత.

## సంసృష్టి.

ఈయిద్దఱుకవులును మానివాసగ్రామమగు కైకలూరునకు సమీపవర్తులు. నాకుఁ గృతపరిచయులును స్నేహితులును గావున వీరిచరిత్రములు నాయెఱింగినవఱకు నెఱిఁగించినాఁడ. ఈయుభయులును చిరకాలమునుండి యకృత్రిమస్నేహభావభరితులై మెలఁగుచుండి తమయభేదమైత్రి శాశ్వతమై జగత్ప్రఖ్యాతినొందవలెననుతలంపుతోఁ దమయుభయులనామములు 1913 సంవత్సరాదినుండియు సమ్మిళితములు చేసి శివశంకరీయ గ్రంథమాలను బ్రచురపరచుచున్నారు. ఈగ్రంథమాలకుఁ బ్రథమపుష్పము శ్రీకనకదుర్గాస్తోత్రరత్నమాల. తృతీయపుష్పము, ఈజగన్నాథీయము. ఈయుభయకవుల కవితాపరిపాకము పాఠకులకీగ్రంథపఠనమువలననే విశదమగునుగాన గ్రంథవిస్తరభీతిచేఁ దత్కృత పూర్వగ్రంథోదాహరణ మొనర్చుట విరమించుచున్నాఁడ.

చం॥ నయముగ మున్ను భారతము • నన్నయ నారయఁగూడి చేయ న
ట్లయి శివశంకరాహ్వయులు • మిత్రులు వీరు మిళత్స్వభావ వా
క్క్రియులయి కొన్నికబ్బములఁ • గేల్ రచియించియు నిప్డు జగ
ద్దయితు చరిత్ర వ్రాసిరిది • ధాత్రిపయిన్ జిరకాల మొప్పుతన్॥

ఇట్లు
పండితమండలవిధేయతామండనుండు
కురుగంటి సూర్యనారాయణశాస్త్రి
గవర్నమెంటు క్వీన్ మేరీస్ ఇండియన్ గరల్స్
హైస్కూలు సంస్కృతాంధ్ర పండితుఁడు.

విశాఖపట్టణము,
ఏప్రిల్ 1914.

సరస చతుర్విధ కవితా సామ్రాజ్య ధురంధరులగు

బ్రహ్మశ్రీ

నాదెళ్ళ పురుషోత్తమశాస్త్రిగా రొసంగిన

పంచరత్నావళి.

శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః

క౧। ఈయసదృశ సన్మహిమా, భూయిష్ఠక్షేత్రి చరిత పానరు జగన్నా
థీయము సువృత్తలసితము, థీయుత కవి విరచితంబుఁ దృష్టిగఁ గంటిన్।

క౨। ఈకవులు తొంటిభవముల, నేకాలఁది సుకృతమొనర్చి యిక్కావ్యంబుం
జేకొని చేయం గలిగిరొ, శ్రీకరపదవుల్లటిల్లి చిరసుఖ మొందన్। ౨

చ। హరిహరు లొక్కరూపమని యందరకుం దెలుపంగ నైరె యీ
యిరుగురు సత్కవీశ్వరు లహీనసమర్థత లొప్పువార లొ
క్కరుగ నటంచుఁ దోఁచెడిని గాదె సమాఖ్యలతొప్పఁ బ్రాయముం
బరువుఁ బ్రవర్తనంబు సమపొందికతో తమ భేద మెన్నఁగన్। ౩

ఉ। చందమెఱుంగ నీ యడవి సాంబశివాహ్వయు సత్కవీంద్రుఁడు
న్నందగి ప్రసిద్ధుల నందన చందన వేంకటప్ప రా
వుం దమ సఖ్య మెల్లెడలఁ జొప్పుగ శోభిలఁజేయ కాంతు పే।
ర్మిం దమ కీర్తి రేకమయి యుల్లిగఁ గూర్చిరి దీని నిద్ధరన్। ౪

ఆ॥వె॥ తనరు నా రవీందుతారకముగ నిది। పండితాళి మెప్పు పడయునట్టి।
విట్టి కబ్బములు రచించు నిక్కవి। ద్వితయ మతులవిభవయుతుల నగుత। ౫

బందరు
20—1—15 } నా. పు.

## ఈ జగన్నాథస్వామి సంస్థానమును పరిపాలించు చుండెడి

మ॥ రా॥ శ్రీ

1 తుమ్మలపల్లి గోపాలకృష్ణమూర్తి పంతులుగారు
2 దోర్నిపాడుల శోభనాద్రినాయుడుగారు
3 అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారు
4 పర్వతనేని మల్లికార్జునుడుగారు
5 మంచ లక్ష్మన్నగారు

ఒకరికంటె యొకరు కనుపరచు చుండెడి యౌదార్యము ధర్మాసక్తి ప్రోత్సాహశక్తి వివేచనాయుక్తి పట్టుదలలే ప్రకృతధర్మకర్తను వేయిమడుంగుల సత్కార్యాచరణమునకుం బురికొల్పుచున్న దనుట స్వభావోక్తి యగును. వీరల నా జగన్నాథుం డాయురారోగ్యైశ్వర్యసంతులం జేయుగాత. మరియు గ్రామవాసులగు బ్ర॥ జగ్గయ్యశాస్త్రిగారు తరణికంటి సీతారామయ్యగారు మొదలగు విద్వద్బ్రాహ్మణు లొనర్చు సాహాయ్యము లత్యంత శ్లాఘనీయములు.

# భూమిక.

వడాలి జగన్నాథక్షేత్రములందెల్ల మహిమకలిగి ప్రఖ్యాతి వడసి యున్నది. ఈక్షేత్రమహిమస్థలపురాణము విరచింపవలెనని దేవస్థానపాలకునిచేఁ గోరఁబడి మావల్ల జగన్నాథీయ మను నీగ్రంథము రచింపఁబడినది. గ్రంథాంశములు బ్రహ్మాండాది పురాణములనుండి గైకొనఁబడినవి. ప్రసిద్ధజగన్నాథక్షేత్రమగు నీలాచలమునకును నీక్షేత్రమునకును సంబంధముండుటచే మొదటి రెండాశ్వాసములందు నీలాచలమందు పురుషోత్తమస్వామి యవతరించుట, అచ్చట నింద్రద్యుమ్నమహారాజుచే శ్రీజగన్నాథస్వామిగఁ బ్రతిష్ఠింపఁబడుట, మొదలగు సంగతులు వ్రాయఁబడినవి. మూడవయాశ్వాసమునందు శ్రీజగన్నాథస్వామివారి వడాలియందలి ప్రతిష్ఠాదులు వర్ణింపఁబడినవి. ఈదేవాలయప్రతిష్ఠాపకుఁడు శ్రీపురుషోత్తమానందావధూత యను పరమహంసస్వాములవారు. ఈస్వామి పూర్వాశ్రమమునందు నియోగిబ్రాహ్మణకులోత్పన్నుఁడగు కర్లపాలెము నారాయణసోమయాజియనువారి ఈయన సత్కులప్రసూనుఁడును, విద్వద్వతంసుండును, పాకయాజిసోమయాజ్ఞకర్తయగు శ్రోత్రియశ్రేష్ఠుండునై యుండి పూర్వవాసనావశంబున స్వామింగూర్చి తపంబాచరించి తదుక్తమార్గంబున సన్యసించి పరమహంసయోఁ దపోబలంబున బూర్ణుండునునై శ్రీజగన్నాథుని తదాజ్ఞాప్రకారంబున నీవడాలియందుఁ బ్రతిష్ఠించెను. వీరిసంతతివా రిప్పుడు బాపట్లతాలూకా కర్లపాలెము నందున్నారు. ఈస్వాములవారు అద్భుతమగు యోగమహిమకలవారు. కృష్ణానదియందు మునిఁగి హైదరాబాదులో నిజాముద్దౌలావారి యాస్థానమందుఁ దేలి వారిచే నీగ్రామము శ్రీస్వామి వారికి మాఫీరుగా ఫరమానా తెచ్చుట నేటివరకును గ్రామమునందలి పెద్దలచే పరంపరగాఁ జెప్పఁబడుచున్నది.

ఈవడాలిగ్రామమిప్పటిగణకముంబట్టి కృష్ణా (జిల్లా)మండల మందలి కైకలూరు ఖండంబున జేరి గుడివాడ పురంబున కనతిదూరంబున విరాజిల్లుచున్నయది. ఇందు ప్రస్తుతవ జగన్నాథస్వామి దేవాలయముగాక కోదండరామస్వామి దేవాలయము, గోపాలస్వామిదేవాలయము, అనునవి రెండుకట్టడములు కలవు. వైదిక నియోగివిభుసన

నానాశాఖలంబరగు బ్రాహ్మణులును వైశ్యులును, రెడ్లును, గాపులును, గౌండ్లును బరమ
భక్తులయి నిత్యశాస్త్రాచారధర్మంబులు నెరవేర్చికొనుచు భూతదయాపరనిఖ్యాతివహించియు
న్నవారు, ఈదేవస్థానపు ధర్మకర్తృత్వమును గురజ జమీన్దారులు విడువగని లింగాల
వాస్తవ్యులు న్ముఖాసాదారులునగు కమదన జగన్నాథరాయణంగారువడాలివాసులగు
వారణాసిలక్ష్మన్నశాస్త్రులుగారు మున్నగువారి యాలోచన ననుసరించి ధర్మకార్య నిర్వ
హణము జరిగెను. నాటంగోలెఁ దద్ధర్మకర్తృత యేకముఖంబున ననేకంబై యాలోచన
సభాముఖంబునఁ బ్రవర్తిల్లుట యుక్తమనుయుక్తి పొడమె. అప్పుడు యొకసభయేర్పడె.
జగన్నాథరాయణంగారు దీనికధ్యక్షులయి యుండిరి. ఇందదినకు ఏర్పడియుండిన
అడుసుమల్లి సుబ్రహ్మణ్యము మొఖాసాదారుగారి యనంతరమున ముఖ్యులయి తమ
ఐతెనె గ్రామాంతరవాసులగు దేవరకొండ నాగన్నగారు, వక్త్రము వెంకటసుబ్బయ్య
గారు, చిన్నకోట వెంకటవరదయ్యగారు నప్రముఖుల సమయోచిత సహాయంబు
దక్షేత్రవాసులగు పూర్వోక్తపౌరగణ నిత్యసహాయమును బడయుచు దమకుఁగలప్రసిద్ధ
దైవభక్తి విశేషంబుకొలఁదిని ధర్మకార్యంబులెల్లను మిగులవర్ణనీయములుగా నెఱ
వేర్చుచువచ్చిరి. ఈలోకంబునఁ గొలిచినట్లె యాలోకంబునఁ గొలువ జగన్నాథసన్ని
ధికి సుబ్రహ్మణ్యముగా రేగిన పిదప తజ్జ్యేష్ఠపుత్రుండగు సూర్యనారాయణగారా ప
నింబూని తగువారి మంత్రతంత్రబలంబులు సహాయములుగాఁ గొనియాడఁ బడదగినట్లు
పూనినకార్యము నెఱవేర్చి జనకునకెల్లపరమపదవికేంజనిరి. ఇప్పుడు తత్పుత్రుండు పితా
మహానిర్మలనామధారియై యాగతకార్య నిర్వాహకాఁగలయోగ్యత ఉత్పన్నములయి
యభివృద్ధినందునట్టుల వర్ధిల్లుచున్నందునఁ దత్పితృవ్యుండగు గోపాలకృష్ణయ్యగారు తు
మ్మలపల్లి గోపాలకృష్ణమూర్తిపంతులుగారు ద్రోణాదులశోభనాద్రినాయుడుగారు, పర్వ
తనేనిమల్లికార్జునుడుచౌదరిగారు, మందలక్ష్మన్నరెడ్డిగారు, వారితోడంగూడియేతద్గ్రంథ
నిర్మాణప్రోత్సాహకులని యిందువర్ణింపఁబడి యున్నట్టియు నీసభకగ్రాసనాధిపత్యము
వహించి సకలసత్కార్యనిర్వహణదీక్షాదక్షుడయియున్నట్టియు శ్రీకొల్లిసీతయ్యగారికిఁ
గుడిభుజముగాశోభించుచున్నారు. ఇట్టిసభ నెరవేర్చుటంబట్టియే పనులెల్లమిగులశోభిల్లుట
యటుండ సువర్ణమునకు సుగంధముతోడ్పడినట్లు సభికుఁడుగానుండియు పురనివాసియై
యుండుటంబట్టి లోకానుమతి నెతెంగి వలసినమార్పులు స్ఫురింపఁజేసి నెఱవేర్పింపఁజేయు
కాలంబునఁ బ్రసిద్ధింగాంచినతరణికంటి వెంకటనృసింహనీలారామకృష్ణశాస్త్రిగారునిఖిల
విషయంబులందునీసభకున్నభాగ్రణికిని సహాయులయియుండుటచే నిప్పుడప్పనిమిక్కిలి

యొప్పియున్నది. ఇట్లు సజ్జనస్వార్థ సేవాధురంధరులగు యెల్లరకు నెల్లెడల సకల శ్రేయోభివృద్ధి యగునట్లు భగవత్ప్రసాదంబు సిద్ధింపఁగోరుచు మేమీగ్రంథమురచియింపం బూనువెడ నిందులకు వలయు నంశములను సేకరించు కొనుటకు బ్రహ్మాండాది పురాణముల నొసంగి బ్రహ్మశ్రీ చింతలపాటి వేంకటశాస్త్రిగారు, రామమూర్తి శాస్త్రిగార్లు మాకుసహాయులైనందున వారికి మేము మిగులకృతజ్ఞుల మగుచున్నాము. గ్రంథపరిపాకాది విషయములు పాఠకులకే విశదమగును గాన మేమిచ్చట వ్రాయుట యనావశ్యము.

ఈగ్రంథము బందరునందు నేటి ముద్రాక్షరశాలలో ముద్రింపఁ బడునపుడు వానిని సావకాశముగఁ బరిశీలించు నవకాశము మాకును లభింపకుండుటచేత గ్రంథమునందు పెక్కు స్ఖాలిత్య దోషములు సంభవించినవి. అట్టితప్పులకు శుద్ధపత్రమిందుఁ పొందుపరుపఁ బడినది చదువరులు ముందుగా శుద్ధపత్రము ననుసరించి గ్రంథమును సవరించుకొని పిదపఁ జదువుటకుఁ బ్రార్థితులు.

రేఫద్వయభేద మీగ్రంథమునందుఁ బాటింపఁ బడలేదు. గ్రంథవిస్తరభయముచే నర్ధానుస్వారపరుషసరళాదిస్ఖాలిత్యము లీ శుద్ధ పత్రికయందుఁ జేర్పఁబడవయ్యె. పాఠకులు మన్నించెదరుగాక.

అంగలూరు,
22—11—14.

ఇట్లు
గ్రంథకర్తలు,
శివవేంకట కవులు.



ఓం

శ్రీజగన్నాథస్వామినేనమః.

# జగన్నాథీయము.

## ప్రథమాశ్వాసము.

ఆత్మాఖ్యా పదయుగ్మకాంక కలనా । త్సంసూచయన్ తత్ప్రకృ
త్యాత్మా యోగమత ష్షడక్షరమనుం । శక్తీశ్వ రాభేదతాం
తద్వ త్తారకతత్త్వ మాత్మవిదుషా । మైక్యంచ విష్ణీశయో
ర్వ్యక్తీవ్యక్త ప్రదదాతున స్సహీజగ । న్నాథ స్సుభద్రాధిపః॥

---

౧ ప్రకృత్యాత్మాయోగము { జగత్ + నాథ ప్రకృతి పురుష
౮+౩+౧+౯=౨౧=౩+౩+౬=౧౨ ౧ ౨ ౬=౯=౨౧

౨ షడక్షర మంత్రము { మరల
జగత్ నాథ ఓం నమః శి వా య
౮, ౩, ౦, ౯=౨౦=౫ ౦ ౫ ౫ ౪ ౧ = ౨౦

౩ శక్తీశ్వరాభేదము { శ క్తి శి వ
౫+౬=౧౧ ౫,౪=౯=౨౦
ఇది జగత్ శబ్దము } ఇది నాథ శబ్దము

శా॥ శ్రీరాజిల్లెడు శైవవైష్ణవమను • శ్రీస్తార్థ సంధానము
ఖ్యారూఢాక్షరయుక్త సంచితనిజా • ఖ్యాయుక్తి జీవేశ్వరై
క్యారోహంబు ఘటింపఁగాఁ బ్రణవమై • ద్యాశక్తి రాజిల్లు నీ
తారాముం డఖిలార్థసిద్ధులను భ • క్త శ్రేణి కిచ్చుం దయన్ ॥ ౨

శా॥ స్వాతంత్ర్యంబున విశ్వసర్గవిలయ • స్థానాదికృత్యంబు ల
జ్ఞాతప్రోద్భవ రుద్ర మాధవులచే • సల్పించుచున్ విశ్వరూ
పాతత్త్వప్రణవాకృతిస్ఫురితయై • యాత్మా వినాభూత యౌ
సీతాదేవి మదీయవాంఛితఫల • స్ఫీతిన్ బ్రసాదించుతన్ ॥ 3

శా॥ వాగర్థంబుల భాతి శబ్దదవినా • భావంబుచే నాత్మసం
యోగం బీ సకల ప్రపంచనిచయ • ప్రోద్భూతికిన్ హేతువై
ప్రాగుద్యోగముఁ గాఁగ విశ్వజనక • త్వప్రాప్తి శబ్దత్త్వపా
ప్రాగల్భ్యంబు నుమామహేశ్వరులు మా • పైఁ జూపెద ర్గావుతన్ ॥

ఉ॥ ఓలి యఖండరూపమున • నుల్లము సొచ్చి ముఖాంబుజంబులన్
నాలుగిటన్ బయల్వెడలి • నాలుగుపేరుల నొప్పి వేదముల్
గ్రాలఁగ సృష్టి నాల్గగతు • లన్ విలసిల్లఁగఁ జేయుతాత యు
న్మీలిత సత్కృపామహిమ • నించి శుభంబులు మా కొసంగుతన్ ॥ ౫

సీ॥ పరికింప నపరిభా • వ్యస్వరూపంబున, భాసిల్లుఁ దొలుదొల్త • పరయనంగ
నా మీఁద హృదయపీ • ఠారూఢ యగుచు న, వ్యాకృతస్థితిని బ • శ్యంతి యనఁగ
నవల సంకల్పరూ • పావిష్టయై బహి, రాగమోద్యుక్తి మ • ధ్యమ యనంగ

---

తారక ౮ తత్త్వము
- ౨ × ౩ × ౦ × ౯ = ౨౧౬
- శ్రీమన్న్యాసము ౬౨౧ లేక ౧౨౬  ౧, ౨, ౬ = ౯
- తారక  కరతా  ఓం ప్రణవము.

శివ ౫ విష్ణు భేదము.
- ఏకలోపపత్తే $\frac{౨౧౬}{౨౧౮}$ ౧ న్యాసే ౦ ౨ ౧ ౫ నారాయణ
- జగత్  నాధ  ౦, ౮ క శం
- ౨, ౩ = ౧౧ × ౦ ౯ = ౯౯  శివ  విష్ణు
- ౫, ౮ = ౯  ౮, ౫ = ౯

రూఢిగా వర్ణస్వ♦రూపంబుఁ గొని బహి, ర్గతిఁ గాంచు నెడల వై♦ఖరి యనంగ

గీ॥ నాల్గు రూపంబులను ధాత ♦ నాల్గుమోముఁ, దమ్ములఁ జరించు చతుర ♦ తత్త్వ [యగుచు

నిగమ విద్యా వినిర్ణేత ♦ నిఖిలమాత, యగు సరస్వతి మాజిహ్వ ♦ నలరుఁగాత॥

చ॥ నలు వలరార భౌతికగ♦ణంబులకున్ బతియై సుధీవిధా
కలన ననేకహాననతఁ ♦ గైకొని లోకనివిష్టసర్వ వి
ద్యల కధినాథుఁడై ప్రణవ ♦ తత్త్వ విబోధకుఁ డౌ గణాధిపుం
డెలమి మదీయకావ్యమున ♦ కిచ్చెడుఁగాత నిరంతరాయమున్॥ ౭

మ॥ రఘువంశాగ్రణి యానవాలు గొని వా ♦ రాశిన్ క్షణార్ధంబునన్
లఘులీలన్ వెస దాఁటి సీతఁ గని యా ♦ లంకేశు నాత్మీయశౌ
ర్య ఘనోద్వృత్తిఁ దృణీకరించి పతికా ♦ ర్యస్ఫూర్తిఁ బాటించు శ
త్రుఘనధ్వాంత ఖరాంశుమంతు హనుమం♦తున్ బ్రస్తుతింతున్ మదిన్॥ ౮

మ॥ తతమాయాపరిత స్స్ఫురద్యవనికాం♦తర్వర్తి వర్ష్మాంతరా
కృతియై దేవుఁడె జీవుఁ డౌ ననుచుఁ ద ♦ త్త్వప్రదార్థపాశాంతర
స్థితి జీవుండు విభిన్నుఁ డంచును బృథ ♦ క్సిద్ధాంతనిర్ణేతలై
యతులఖ్యాతి వహించు శంకరుఁడు మ ♦ ధ్వాచార్యుఁ డీడ్యు ల్గడున్॥ ౯

మ॥ నిరతోదంచిత గాఢభక్తి విలస ♦ న్నిష్ఠారతిన్ బూని శం
కర నారాయణ పాదసేవన సమ ♦ గ్రప్రాప్తి తేష్టార్థులై
పరమఖ్యాతి వహించు సద్గురువులన్ ♦ బ్రహ్మణ్యులన్ గొల్తు నే
మురవన్ బాపయమంత్రి వేంకటనృసిం ♦ హున్ బ్రహ్మసంకాశులన్॥ ౧౦

మ॥ కవితామధ్యమవిష్టపావతరణా ♦ గ్రస్థానసోపానమా
ర్గవిధోదంచితవాగ్విలాసులఁ దొలిన్ ♦ బ్రాచేతసవ్యాసులన్
స్తవసంతుష్టులఁ జేసి బాణసుకవిన్ ♦ దండిన్ మయూరాహ్వయున్
భవభూతిన్ గవి కాళిదాసుని మదిన్ ♦ భావింతు మెల్లప్పుడున్॥ ౧౧

సీ॥ శబ్దానుశాసను ♦ సన్నుతించి యుభయ, కవిమిత్రునకు నమ ♦ స్కారము లిడి
భక్తి మీరఁ బ్రబంధ ♦ పరమేశ్వరుఁ భజించి, సహజపాండిత్యని ♦ చ్చలును [గొల్చి

సంచితకవితా య ♦ శస్కులఁ బ్రణుతించి, నవ్యగుణసనాథు ♦ నతులఁ దేల్చి
కవిసార్వభౌము వి ♦ ఖ్యాతిఁ బ్రశంసించి, సౌజన్యకేయు వా ♦ క్సరణిఁ బొగడి
గీ॥ వినయవిద్యాసముద్రుని ♦ వినుతిఁ జేసి, యాంధ్రకవితాపితామహు ♦ నభినుతించి
మంజులాంధ్రకవిత్వ ని ♦ ర్మాణధనుల,ఘనలసత్కీర్తివిభవులఁ ♦ గవులఁ దలఁచి॥

ఉ॥ శీలయు విజ్ఞమానులయు ♦ శ్రీబయు మొల్లకమున్నగాఁగ ని
ర్వాలనిలింపవాఙ్మయభ ♦ విష్ణమహాకృతికల్పనాఢ్యలన్
జాలఁగ వేంగమాంబికయు ♦ శారదయచ్చమనర్సమాదులన్
శ్రీలలితాంధ్రకావ్యకృతి ♦ సిద్ధయశస్కులఁ గొల్తు మెప్పదున్॥ ౧౩

క॥ రసలసమానసద్గుణ ని ♦ రంతరసంస్కృత సత్పదాఢ్యు లౌ
రసికుల సత్పదంబులు శి ♦ రంబులఁ దాల్చి సమగ్రదోష ల
క్ష్యసకలసత్క్రియారహిత ♦ కష్టపదాకరులైన యట్టి నీ
రసులకు మత్పదంబులు శి ♦ రంబులపై ఘటియించు టొప్పదే! ॥ ౧౪

వ॥ అని యిట్లు ప్రాగీప్సితగ్రంథనిర్విఘ్నపరిసమాప్తి సంప్రదాయావిచ్ఛేద లక్షణ నిబంధనంబుగాఁ బూర్వరంగపరిసాధనంబు నిర్వర్తించి యొక్క మహాప్రబంధంబు రచియింపఁదలంచి యున్న యవసరంబున.

సీ॥ నల్లఁబాఁబలుకునాదు ♦ గులుక నెల్లజగాలు, గలిగించు నెలతేఁటి ♦ పాలుపుమీటి
పాక్కలివిరిదమ్మి ♦ నక్కజంబుగఁ గ్రమ్మి, నీటిపుట్టువు కెంపు ♦ నిబ్బరంపుఁ
దళుకుఁ దీవఁ గడాని ♦ వలువ సుట్టినమేని, జిగిక్రొమ్మెఱుఁగుతోడి ♦ మొగిలుపోడి
మిజగా దటాయింప ♦ మినుకు లెల్లెడ నింపఁ, గల చుట్టువాగ్గల ♦ నలరిక్రాల
గీ॥ మలయు వెపరి యడుగు తా ♦ మరరుటంబుఁ, గన్నవూఁదేనియాల మాక ♦ మి
[న్నవాఁక
యనఁగు పైదోషు బలుపున్ని ♦ యాములవీఁడు, కలుములకు నాలవాలము ♦ కమ్మ
[కౌలము॥ ౧౫

తే॥ అట్టికమ్మకులంబున ♦ నలఘుపైడి, పాలగోత్రంబునం బ్రాలు ♦ పాలవెల్లి
నిండుచందురుగతిఁ గీర్తి ♦ పండువెన్నె, లెల్లెడల నింపఁగలవారు ♦ కొల్లివారు॥

ఉ॥ అంకమనీఁడు దానమహి ♦ మాపరకల్పనగంబు సద్గుణా
లంకృతుఁ డిద్ధకీర్తి మహి ♦ ళాముఖమండలరాజమానచం

ద్రాంకథవిష్ణుపూర్ణతుహి • నాంశవిబింబవిడంబనుండు స
ర్వాంకషసంపదున్నతి ని • రాకృతశేఖవిభుం డనం దగెన్ ॥ ౧౮

చ॥ అతనికి బుచ్చిబాపయన • మాఖ్యుఁడు మాఘ్యలసత్యమాఖ్యుఁడు
న్నతగుణసంప్రహర్షిత జ • నప్రకరుండు జనించె నాబుధ
స్తుతునకు శౌరి కిందిరయు • ధూర్జటికిన్ గిరిపుత్రి కైవడిన్
సతి లలనాశిరోమణి య • నన్ దనరున్ మహాలక్ష్మి పేరునన్ ॥ ౧౯

తే॥ అమ్మిథునము పురాజను • రార్జితోరు, పుణ్యఫల మన జనియించెఁ • బుత్రయుగము
శీతయయు సుబ్బయ యనంగ • ఖ్యాతినీతి, యాకృతులుగొన్న చందాన • నం
[దులోన ॥ ౨౦

సీ॥ మతి యహర్నిశము స • మ్మతిమీరఁగాఁ బరో, పకృతిప్రవీణ మై • పరఁగువాఁడు
వి త్తమంతయు నెప్పు • డు త్తమపాత్రా త్త, వితరణప్రవణ మై • వెలయువాఁడు
తలఁపెల్లవేళలఁ • దలఁగక హరిపాద, జలజాతములయందు • నిలుపువాఁడు
తనమనికి సాధుస • జ్జనసపర్యాయుక్తిఁ, జేకొని సఫలంబు • సేయువాఁడు
గీ॥ పున్నెముల కెల్లదా వగు • పున్నమాఖ్య, తనకుసహధర్మిణిగఁ బెంపుఁ • గని
[నవాఁడు
కొల్లికులవార్ధిపూర్ణిమా • కుముదహితుఁడు, సీతయాహ్వయుఁ డోకనాఁడు • క్షి
[తితోడ॥ ౨౧

మ॥ మను గోత్రాత్రభవామనోహరకృపా • మాహాత్మ్యసంప్రాప్తవా
క్ప్రముదంచత్కవితారసజ్ఞుల మహా • కావ్యప్రబంధాదిశి
ల్పమునన్ బండితమండలీబహుమత • ప్రాగల్భ్యులన్ దత్త్వవి
త్తములన్ సాంబయ వేంకటప్పకవులన్ • దర్శించి తా నిట్లనెన్ ॥ ౨౨

సీ॥ ఉర్వినార్వేల ని • యోగివంశంబునఁ, జే రెన్నికవహించి • పేరుఁ గొన్న
సాంఖ్యాయనసగోత్ర • సంలితాడమ్యన్వ, వారాంబురాశిపా • ర్వణవిధుండు
మాన్యుఁ డౌ పాపయా • మాత్యమౌళికి సీత, యాంబకుఁ బుత్రుఁడ • వగుచు సహజ
పాండిత్యకవితా ప్ర • భావంబునను బిల్వ, నాథీయ ముఖ్య నా • నాప్రబంధ
గీ॥ ములను మార్కండపురాణంబు • నొందఁబంచ, వింశతిగ్రంథకర్తృత • వెలసికీర్తి
గంటి సాంబశివాఖ్య స త్కవివరేణ్య!, నీదు చరితంబు బుధకీర్తనీయముగద॥

సీ॥ మధ్వసిద్ధాంత స • మ్యగ్జ్ఞానమునరాజ, కార్యనిర్వాహైక • గరిమఁ బేరుఁ
గొన్న విశ్వామిత్ర • గోత్రపవిత్రనం, దగిరి వంశాబ్ధి చం • ద్రముఁ డనంగఁ
గరమొప్పు వేంకట • నరసింహారాయార్య, వరునకు శేషమాం • బకును బుత్ర
రత్నమ వగుచు శ్రీ • రామాయణాద్భుతో, త్తరకాండమాది గ్రం • థములు పంచ
గీ॥ వింశసంఖ్యరచించి క • విత్వతత్త్వ, కోవిదుఁడ వై తనర్చి య • ష్టావధాన
దక్షతవహించి యతులమే • ధాసమృద్ధి, నలరితివి వేంకటప్పరా • యా! కవిచంద్ర!॥

చ॥ ఉరుతరవాగ్విభూతి కృతు • లొప్పఁగ నింతకు మున్ను పేరుగా
విరచనచేసి చేసి బుధ • బృందము మెచ్చులుఁ గన్న మీరు మీ
చిరతరమైన చెల్మి విల • సిల్లఁగ నింతటనుండియుం బర
స్వరమితి నైక నామతఁ బ్ర • బంధములన్ రచియింపఁ బూనుటన్॥ ౨౫

చ॥ ఇగురుపురి పేరు లోకములఁ • జేర్పడఁగా శివవేంకటేశు నా
మరుచిర దివ్యకల్పన మ • మర్చ రచించు ప్రబంధకోటికిన్
దరమగు మేల్శిరోమణి వి • ధంబున రాజిల నామకోర్కి నై
పురి చరితార్థమై యొసఁగఁ • గాఁ గృతియొండు రచింపుఁ డింపుగన్॥ ౨౬

మ॥ కర మొప్పన్ బురుషోత్తమాహ్వయము వి • ఖ్యాతంబుగా క్షేత్రమీ
ధర బౌద్ధాకృతిఁ గన్న విష్ణునకు హ్వా • ద్యంబై జగన్నాథ భూ
సుర నామంబున నందు నెప్పుడును ని • ల్చున్ దేవదేవుండు శ్రీ
హరి కారుణ్యము మీర మర్త్యులకు స • ర్వార్థంబులన్ గూర్చుచున్॥ ౨౭

మ॥ నరులం బ్రోవఁగ నందునిల్చినజగ • న్నాథుండె మూర్త్యంతర
స్ఫురణం బైకొని సిద్ధసంయమికృతా • స్తోకప్రతిష్ఠాసమా
దరుఁడై స్వాంశ వడాలిపట్టణమునన్ • దాసావనాత్యంతస
త్కరుణాదృష్టి వసించెడున్ దనమహా • త్త్వం బెల్ల రాణింపఁగన్॥ ౨౮

కం॥ నీలగిరిశిఖరమునఁ గరు, ణాలంకృతుఁ డగుచు నిలుచు • నచ్యుతుఁ డే నేఁ
డీ లీలన్ వసియించు వ, డాలిజగన్నాథుఁ డన వె • డం గగుమహిమన్॥ ౨౯

తే॥ అట్లు గావున క్షేత్రమ • హాత్మ్యసహిత, ముగ జగన్నాథచారిత్ర • మును వడాలి
శ్రీజగన్నాథసంప్రతి • స్థితియుఁ గూర్చి, కృతి యొనర్పుఁడు! లోకోప • కృతి
[యొసంగ॥ ౩౦

సీ॥ శ్రీజగన్నాథుని • సేవాదికైంకర్య, ములకు యోగీంద్రు ను • బోధితుండయి
యివ్వాడాలిపురంబు • నిచ్చెనవాబును, స్వాదాయముగను దే • వాలయాది
పరిపాలకసమితు • వలనఁ దత్పాలన, కృత్యమం దేను ప్ర • వృత్తుఁడనయి
యాదేవదేవుని • యందలిదృఢభక్తిఁ, దన్మహత్వము సువి • స్తరముగాఁగఁ
గీ॥ కృతిముఖంబున శాశ్వత • స్థితినొనర్చి, తత్కృపాపాత్రమగు వేడ్క • దగఁ [జనించె
నీశ్వరారాధనంబె యౌ • నిదియుఁగానఁ, గాదనక దీనిఁగృతిసేయఁ • గడఁ [గుఁడనిన ॥ ౩౧

ఉ॥ ఇరువురి పేరులన్ గలిపి • యేకసమాఖ్యఁ గృతుల్ రచింపఁగా
దొరఁకొనినట్టి మాకుఁ బోలు • దొల్త జగజ్జనవందనీయ
త్యరిపురచరిత్రవర్ణన ము • హోత్తరసత్కృతిసేఁత మంగళా
కరమగుటన్ బ్రసన్నుని • కన్వరచిత్తులమై కడంకతోఁ ॥ ౩౨

తే॥ ఆజగన్నాథ దివ్యమ • హాత్మ్యవర్ణ, నముజగన్నాథచరితంబ • నంగ నేర్చి
నట్టి కృతిసేయఁ దొడఁగి యా • కావ్యకృతికి, నీవుఁ దెవ్వండొ యని మది • నెంచు [చుండ॥

సీ॥ నాయనాయను మనంగ • నగుదారి గాదని, గాన లేక యున్న నా • రాయణాఖ్య
నసినాయ యనఁగ నుం • డియు మేలు గాదన, నా లేక యున్న న • మశ్శి [వాయ
నామ్న యసారముల్ • నాకివారమంత్రము, లష్టాక్షరియును బం • చాక్షరియును
దన్ముఖ గాక్షర • ద్వయమేకనముఁ దన, న్మాత్ర ద్వితయసార • ముగ నిజాఖ్య
గీ॥ మెరయనాత్మస్వరూపుఁడై • నరుల కెపుడు, సంతతోపాస్యుఁ డగు రామ • చం [ద్రుఁ డుదిత
పటుకృపాసాంద్రుఁ డో పర • బ్రహ్మమగుట, నర్హుఁ డాతండ మత్కృతి • క [ధిపుఁ డయ్యె॥ ౩౪

ఉ॥ కొండలు నీటఁ దేల్చి బలు • కోతుల దండు దరల్చి మానిసిం
దిండుల దండులన్ గలన • డీకొని గెల్చి దశాస్య శీర్షముల్
గండువడల్చి కావు మనఁ • గా నరిదమ్ముని రాసిరుల్గనన్
దండిగ నేలి పొల్చు గుణ • ధాముని రాముని నాటి యేలికన్! ॥ ౩౫

చ॥ ఎవనిపదాబ్జరేణు వొక • యించుక సోఁకిన రాయి నాతియై
యవనిరహించె? నెవ్వనిమ • హత్వము కొండలఁ దేల్చె నీటిపై?
నెవని నియుక్తిఁ గ్రోఁతిదరి • యించె మహాంబుధి గంతులోన వా
రవికులచంద్రుఁడైన రఘు • రాముఁడు కేవలవిష్ణుఁడే కదా ॥ ౩౬

హితమతి నిచ్చినన్ శబరి • యెంగిలిపండ్లు పరిగ్రహించి శా
శ్వతపద మిచ్చె దానికి వె • సన్ శరణన్న విరోధితమ్ము వా
యతకృప రాజుఁ జేసె శర • ణాగతరక్షణదీక్షితుండు మ
త్కృతి గ్రహియించి మాకు సక • లేష్టఫలంబు లొసంగకుండునే? ॥ ౩౭

చ॥ అరయఁగ రామనామ సుగు • ణాత్మము సంఖ్యకు నిర్వదైదుగాఁ
బరఁగును బ్రత్యగాత్మ తదు • పాసన మాత్మసమర్పయే కదా
ధరనిటు లౌటఁ గాదొకొ స • దా నరకోటికి రామనామసం
స్మరణము ముఖ్యకృత్యముగ • సమ్యగుదీరిత మయ్యె నెయ్యెడన్ ॥ ౩౮

వ॥ అట్లుగావున రామభజనంబు నరుల కవశ్యకర్తవ్యం బగుటం జేసి కృతిసమర్పణంబును నారాధనవిశేషంబ కావున నేతత్కృతిరత్నంబు శ్రీరామార్పణంబు గావింపం దలంచి. ౩౯

సీ॥ శ్రీమంతమయిన కృ • ష్ణామండలమ్మునఁ, గయికలూరను తాలు • కాకుఁ జేరి
సహకారసురసాల • జంబుజంబీరాది, రమణీయమందిరా • రామతతుల
నతులశోభా సము • న్నతమైన బొమ్మినం, పాడని వాడెడు • బ్రిస్మాపురికి
శాఖానగరమయి • సమధికలక్ష్మిని, శోభితం బయి యొప్పు • సూర్యపురము
గీ॥ నందు భక్తజనావనా • నందుఁ డగుచు, నాశ్రితావనదీక్షామ • హత్వమెసఁగఁ
జిరకృపావైభవము నవేం • చేసియున్న, ఘనసుగుణధాము శ్రీరాముఁ • గని భజించి ॥

## కృతిసమర్పణము.

కం॥ రాముఁడు సద్గుణలతికా, రాముఁడు నతదురితచయవి • రాముఁడు సుమహా
రాముఁడు సమస్తజగదభి, రాముఁడు నిక్కముగ సురల • లాముండగుటన్ ॥

కం॥ రామునిఁ బ్రావృడ్జలద, శ్యాముని నతిసన్నిహితిమ • హామానిమన
శ్శ్యాముని సంతతకరుణా, ధాముని భజియించి భక్తి • తాత్పర్యమునన్ ॥ ౪౦

కం॥ రామునిచే దశకంఠవి, రామునిచే సార్వజనత • రణ్యాయశ్శోని
స్సీమునిచే భాస్కరశత, ధామునిచేఁ గలుగు నీప్సి • తంబు ల టంచుర్॥ ౪౩

కం॥ రామునికొఱకుల్ రవికుల, తామరసోద్వృత్తహాసి • ధామునికొఱకుల్
భూమిసుతామోదమనః, కామునికొఱకుల్ ప్రణామ • కలనం బమరర్॥ ౪౪

కం॥ దాశరథివలన నుపచిత, గీశరథివలన సమస్త • గీర్వాణవిప
న్నాశరథివలన సాత్తా, ద్వీశరథివలన జగంబు • వెలయు నటంచుర్॥ ౪౫

కం॥ శ్రీరామునకుల్ జగదా, ధారగుణోద్దామునకును • ధాత్రీతనయా
చారుమనఃకామునకు ద, యారసనిస్సీమునకు స • మర్పణగాఁగర్॥ ౪౬

కం॥ రఘురామునందు నుల్లస, దఘటనఘటనాప్రకాము • నందు బదనమ
న్మఘభుగ్లలామునందున, నఘ ఛందచ్ఛిత్స్వవృత్తి • యభిరతి నొందర్॥ ౪౭

కం॥ రామా! సేవక దురిత వి, రామా! కల్యాణగుణప • రాయణ తాని
స్సీమ! మహిమాభిరామా!, రామ! యశోధామ! సకల • రాజలలామా! ౪౮

అవధరింపుము, భవదంకితంబుగా జగన్నాథీయ మను ప్రబంధంబు వినిర్మింపం బూనితిమి. ఈకృతి బహూకృతింగైకొని యస్మదభీష్టసిద్ధిఁ గావింపుమని విన్నవించి తత్కథావిధానంబు విరచింపం దొడంగెద నెట్లనిన.

క థా ప్రా రం భ ము ,

తే॥ నైమిశారణ్యమునను శౌ • నకుఁడు మొదలు, గాఁ గలుగునట్టి సంయమి • గణము దీర్ఘ
సత్త్రయాగంబు గావించు • సమయమునను, రోమహర్షణతనయుఁడౌ • రూఢయశుఁడు॥

తే॥ వార లడుగంగ నంచిత • వాగ్విభూతి, దగఁ బురాణాగమార్థక • థాకథనము
సలుపువేళ నా సంయములే • సకలగాథ, లింపుమీరఁగ వినివిని • యిట్టు లనిరి॥

తే॥ సూత! సకలపురాణ వి • జ్ఞాత! నీవు, వ్యాసుని కృపావిశేషంబు • వలన నీకుఁ
దెలియఁ జాలనియర్థంబు • గలుగ దొకటి, నీమహాత్వంబు వర్ణింప • నేర్తు మెట్లు!॥

సీ॥ వింటిమి మేము నీ వలన • విష్ణుమహాత్మ్యకథావిధానముల్
గంటిమి సర్వదుష్కృతస • మాజవినిష్కృతి నిష్కపంబుగాఁ
కంటిమి పుణ్యహేతుబహు • గాథలు సాధుల సచ్చరిత్రముల్
తొంటి తెఱంగు లన్నియును • దోరముగాఁ బ్రమదంబు మీఱఁగన్॥ ౫

క॥ తత్తరఁదీర్థక్షేత్రమహా, త్త్వము లెన్నియొ వింటి మఖిల • దానతపోయ
జ్ఞముల తెరంగు తెలిసితి, మమలగుణాకర! సమగ్రమగు • చందమునన్ ॥ ౫౪

క॥ భావికలియుగమునను మను, జావళి ధీబలవిరహితు • లల్పాయుష్కుల్
గావున యజ్ఞతపంబులు, గావింప సమర్థతరులు • కారింపకయుండ్ ౫౫

ఆ॥ భిన్నఫలము లైన • పెక్కుతీర్థక్షేత్ర, ములకు నరిగి యరిగి • యలయఁ జాల
రల్పమగు ప్రయాస • మధికఫలప్రద, మైన తీర్థమెద్ది? • యానతిమ్ము॥ ౫౬

క॥ ఒకమాటు చూచి నంతనె, సకలదురితముల నడంచి • స్వశ్రేయసముల్
సుకరముగ నొసఁగఁ జాలిన, యకలంకక్షేత్ర మెద్ది? • యది చెప్పు దయన్ ౫౭

తే॥ సకలలోకోపకారవాం • ఛానిరూఢి, నడుగుచున్నట్టి మా ప్రశ్న • కవహితమతి
వినుచు నొప్పు సదుత్తర • మానతిమ్ము, ప్రాజ్ఞులకు మేలుబంతివి • ప్రజ్ఞ మెరసి॥

క॥ అనిశౌనకాదు లడిగిన, విని సూతుం డతిరహస్య • విజ్ఞానపరా
యణతావిఖ్యాతుఁడు దా, ననియెఁ బ్రహర్షమున వికసి • తాననుఁడగుచున్ ॥

ఇంద్రనీల ప్రతిమావతార కథనము.

చ॥ మునివరులార! మీరలు ప్రమోదముతోఁ బలుమారుఁ గోరినన్
వినిచితిఁ బెక్కుగాథలను • వేమరు చెన్నువచించినన్ మనం
బునకును దృప్తిగల్గదిట • మెందుజగజ్జనలోకోపకారసా
ధన మగు నిట్టిప్రశ్న ముచి • తంబుగ మీర లొనర్ప కుండుటన్ ॥ ౬౦

ఉ॥ అడిగితి రిప్డు మీరు పర • మాద్భుత మైన తెరంగు దాని కేఁ
బడియెడు నుత్తరంబు బహు • భద్రవిధం బతిగోప్య మైతన
ర్చెడు జగదాత్మకుం డయిన • శ్రీధరు డానతిఁ జేసి మాకు నే
ర్పడ నెఱిఁగించెదన్ వినుఁడ • పారముదంబున సావధానులై॥ ౬౧

తే॥ విశ్వసర్గేచ్ఛచే ధాత • విపులతపము, నడపి వారిచేత నిగమముల్ • వడసి లోక
ములను సృజియించి ప్రజలకు • నలఘుధర్మ, సిద్ధిమఖములఁ గట్టడ • చేసెఁదొలుత॥

క॥ వేదాధ్యయనంబును యా, జ్ఞాదిక్రతుదీక్షయును ని • హాముత్రసుఖా
పాదక మైనను సులభం, బై దొరకొని ప్రజల కభిమ • తార్థము లిడమిన్ ॥

క॥ సులభోపాయంబున హరి, యలఘుకృపాపాత్ర మైయి • హాముత్రమహా

ఫలసిద్ధి నరున కేగతిఁ, గలుగు నొకో యనుచుఁ దలఁచెఁ గమలజుఁ డంతన్ ॥

చ॥ వనరుహనాభు భక్తజన • వత్సలు నీరదనీలవర్ణుఁ గాం
చనమయవాసు శార్ఙ్గధర • చక్రగదాసిధరున్ • బరాత్పరున్
గనుగొని యీప్సితార్థముఁ బ్ర • కాశము సేయఁ బ్రసన్నుఁడై జనా
ర్దనుఁడు సుధామయోక్తు లల • రన్ దయ నానతి యిచ్చె నీ గతిన్ ॥

ఉ॥ తామరచూలి! నీ యభిమతంబు నెఱింగితి సర్వలోకర
క్షామతి నీలశైలమునఁ • గారవి నీలశిలాసమంచద
ర్చామహనీయమూర్తి దన • రన్ వసియించి దివ్యతఁ గోటికిన్
గామితసిద్ధు లెప్డు నవి • కంపితలీల నొసంగు చుండెదన్ ॥ ౬౬

చ॥ అని కరుణామయుం డగుచు • నానతి యిచ్చినఁ దాత ప్రీతుఁడై
చనియెఁ దదాదినీలగిరి • సంచితవాసరత్నమూర్తి యై
కొని వసియించె శ్రీహరి యకుంఠితభక్తజనావనవ్రతం
బొనరఁగ నాత్మదర్శనసు • భోన్నతి లోకుల కెల్ల నిచ్చుచున్ ॥ ౬౭

## పురుషోత్తమ క్షేత్రమహిమ.

కం॥ పురుషుం డన క్షేత్రజ్ఞుఁడు, పురుషోత్తముఁ డనఁగఁ బరమపురుషుం డగుఁ ద
త్పురుషోత్తమవాసంబై, పురుషోత్తమ మనఁగ క్షేత్ర • మునువిలసిల్లెన్ ॥

కం॥ పురుషోత్తమతీర్థగతుల్, పురుషోత్తముఁ జూచినరులు • భూరిభవాబ్ధిన్
దరియింతు రనాయాస, స్ఫురణన్ బహుజన్మపాపపుంజరహితులై ॥

కం॥ పురుషోత్తమమున సాక్షా, త్పురుషోత్తముఁ డధివసింపఁ • బురుషుండు భవా
తురుఁడై యడలుట చూడఁగఁ, బరమాద్భుత మింతకంటెఁ • బాపము గలదే ॥

కం॥ చని కనుఁగొన లేకుండిన, మనమునఁ బురుషోత్తమంబు • స్మరియించినఁ బాల్
ఘనదురితము లడఁగును ద, జ్జనుఁ డందితమోక్షపదము • సరగునఁ గాంచున్ ॥

కం॥ మునులార! నన్ను మీరడిగిన ప్రశ్నకు నుత్తరం బంకిల్బవ మగు నీ
ఘనపురుషోత్తమతీర్థం, బని యెఱుఁగుఁడు కలుగ దిఁకఁ దదన్యం బవనిన్ ॥

కం॥ అని సూతుఁడు చెప్పిన వృత్తము విని యెడఁదను విస్మయప్ర • మోదంబుఁ జెలఁగ
గొన నాలకించి యాతనిఁ, గనుఁగొని యిట్లనిరి యమరఁ • గౌతుకమతులై ॥

సీ॥ ధాత్రిని పురుషోత్తమక్షేత్రమెవ్వి, ధన్యుఁ డ్రకాశ మొందెనో నాఁ ద్యంతమునుఁడ
దీయమహిమానువర్ణనం మీరెయిడన్ని, దంతరంగంబు లుప్పొంగ నానతిమ్ము॥

వ॥ అని యడిగిన శౌనకాదిమహాత్ములకు సూతుం డిట్లనియె.

ఉజ్జయినీపుర వర్ణనము.

చ॥ అలరు సమస్తసంపదల • కాకరమై శరమైనభృత్కలా
కలితవతంసమూర్ధరుచి • కంపితకందళజిందుకాంతని
ర్మలవరగోపురాంతరచ • రన్నిటలాంబకభాసమానమై
యలఘునిరూఢి నుజ్జయిని • యన్ పురి మాళవదీశరత్నమై॥

ఉ॥ ఆ పురిరత్నసౌధశిఖ • రాగ్రచరిష్ణువధూజనస్మరో
ద్దీపకలోచనాంతదృగు • దీరితచంచలచంచరీకమా
లాపరివారితాననవి • లాసమహోత్పలహావభావలీ
లాపరిభూతి నప్పురవె • లందులు గండ్రిని మేషవృష్టులై॥

చ॥ త్రిదివనివిష్టసౌధవిత • తిన్ బరికించి తదీయశిల్పసం
పదకు మెరుంగువెట్టిన క్రమంబున నప్రతిమానచాతురిన్
బొదలఁగఁ జేసి రీనగరిఁ • బొల్పొడి మేడల నీడు లేని యొ
ప్పిదముల నిట్టివంచు విని • యెంపఁగ శక్యమె? మర్త్యుబోంట్లకున్॥

మ॥ సకలర్తుప్రచరత్ఫలోద్గమజఘ్న • శ్రీపూర్తిక్కృత్తత్పురీ
ప్రకటారామతరువ్రజంబుఁ బురఁ జెం • పన్ జేసి హో! శ్రీరవా
ర్ధికనశ్వరథవిష్ణు నిర్జరపురీ • వృక్షంబులన్ దాత సా
మ్యకళన్ బొందమిఁ దెల్పఁగల్పతరునా • మంబుం జేఁజూ వానికిన్॥

మ॥ అతిలోకోజ్జ్వలశిల్పకల్పనల హృద్యంబైన యప్పీఠి యా
ద్భుతసౌందర్యము దృష్టిదోషదళనంబున్ బొందకుండన్ జామీ
వితతాధ్రింకవసాలగోపితము గావించెన్ గృహాంచత్పర
శృతకేతుచ్ఛదగుప్తి మింటికి డెసెంచన్ దాత నేర్పొప్పదే!॥

మ॥ వరరత్నాంచితసౌధయూధకృతనా • నాధాతురాగాఢ్యమై
లలితానంబయి దంతురాంతరజనాలంకారమై విశ్వధా
త్రివిలాసంబునఁ బొల్పుఁ బ్వరము సంత్రింజుట్టి వీతెంచెనో
లవణార్ణోనిధినాఁ దగున్ బరిఘదు • ర్లంఘ్యప్రాకారోన్నతిన్॥

సీ॥ ఏకముఖంబున • నెల్లవిద్యలు దాల్చి, చతురాస్యు లగు విప్ర • సత్తములును
కువలయానందంబుఁ • గూర్చుచుఁ జక్రిరం, జన హేమరని రాజ • సత్తములును
స్వాశ్రితమిత్రపో • షకమనూపగతి నో, కోత్తరుల్ ధనదులౌ • నూరుభవులు
హలముఖప్రాప్త మ • హోగ్రశాభవాఢ్యులౌ, బలసమున్నతులంఘ్రి • భవకులంబు

గీ॥ శరదములఁ బోలుసరదముల్ • ద్విరదములును, తురగములువీరభటులు దం • తుర
[ముగాఁగ
నెందుఁ గొఱలేని సిరులచే • నిరవుమీరు, నాపురం బొప్పు నధరిత • ద్యోపురంబు॥

తే॥ ఎన్న నాకారభేద మొ • క్కింత గాక, నగము లనరాదె? యమ్మద • నాగములను
తార్క్ష్యనామంబు దమకు సా • ర్థకము గాఁగఁ, గదియుఁబురుషోత్తములఁ
దురం • గములగములు॥

తే॥ చారురూపసౌందర్య సం • చారములను, వారు వీ రన వచ్చు న • వ్వారసతుల
నచ్చరలఁ జూచువారల • కబ్బురముగఁ, జూపులో భేద మిఱచుక • నూపకున్న॥

తే॥ ఇట్లు లెనలేని సిరులచే • నింపునింపు, నట్టి యుజ్జయినీపురం • బనవరతము
నేలుఁ జక్రిహితుం డయి • యనుదినంగ, నిందువంశాఢ్యుఁ డైన ధా • త్రీం
ద్రుఁడొకఁడు॥

కం॥ ఇంద్రద్యుమ్నుం డనఁగా, సాంద్రయశస్సహితుఁ డై ప్ర • జారంజనని
స్తంద్రగతి నేలు నయ్యవ, నీంద్రునిఁ బోలంగఁ గలుగ • రెన్నండున్నృపుల్॥

శా॥ నైల్యం బింతుల కొప్పులందె బహుబం • ధంబుల్ రతిక్రీడలన్
లౌల్యంబు ల్వనితాతులందె కృశత • ల్లామావలగ్నంబులన్
స్థౌల్యం బబ్జముఖీస్తనద్వయి నమాం • ద్యంబుల్ నడన్ దృష్టిచాం
చల్యంబుల్ జనుఁ గాని కల్గ విఁకఁ ద • ద్రాజ్యంబు నం దెచ్చటన్॥

తే॥ విప్రయోగంబుపరిణయో • పవేశములనె, యక్షపాశంబుసంతోష • మందె తమము
రాత్రులందెయుత్పథవృత్తి • రతులయందె, కాకతద్రాజ్యమున నెందుఁ • గలుగఁ బోవు॥

తే॥ ప్రజలఁ దాఁగన్నప్రజలట్ల • ప్రీతిఁ జేసి, ధర్మవృషభంబునాల్గుపా • దములనడపి
యాతఁ డిల యేలినట్లు మాం • ధాతృముఖ్యు, లైన నేలిరె? పొగడఁగ • శకుటకాదు॥

తే॥ అవ్విధంబున శాస్త్రంపు ♦ జతులధర్మ, విభవకీర్తిసమృద్ధులు ♦ విస్తరిల్లఁ
దనకుఁ దానొక్కఁడే పాటిఁ ♦ యనఁగ నేఁటి, యగుచు నిలనేలు చుండెడియవసరమున॥

ఇంద్రద్యుమ్నునకు సంతానము లేకుండుట.

తే॥ ఉల్లమలరెడు గ్రొత్తావు ♦ లుల్లసిల్లఁ, జెల్లుగాఁ బూయుఁగా కేమి ♦ మల్లె? కులము
నిలుప నొకపండుపండఁగా ♦ నేరనట్లు, కలిమి కెనలేని శోకసంతు ♦ గలుగదయ్యె॥

ఉ॥ దాపునఁజేరి తల్లికినిఁ ♦ దండ్రికి ముద్దులుమూపి వింత రా
రాపులుసేయుచున్ దెలియ ♦ రాని మిటారపు ముద్దుపల్కులన్
దీపకఁదేనె వెల్లువలఁ ♦ దేలుచుఁబున్నియ మబ్బదేని యి
న్నీ! పసిపిల్లలేనియిలు ♦ చీఁకటికోణ మటంచుఁజెప్పరే॥

కం॥ సంతానహీనుఁ డగు భూ, కాంతుం డఖిలవ్రతములు ♦ ఘనదానము ల
త్యంతము లగు ధర్మంబులు, సంతుష్టమతిన్ బొనర్చె ♦ సమ్యగ్భంగిన్॥

తే॥ అఖిలశాస్త్రపురాణాగ ♦ మాదులందు, హితమతిఁ బ్రశంసితము లైన ♦ వ్రతములందుఁ
జెనసికల్పోక్తవిధి రాజు ♦ చేయుచున్న, యట్టివ్రతమొక్కటైన లేఁ ♦ దవనియందు॥

తే॥ వ్రతము లెన్నెన్నొ చేసిభూ ♦ వరుఁడు విసికి, వేసరియుదేటిగొడవ యీ ♦ భవసేవ
పుత్రరాహిత్యమున సుఖా ♦ నంద మొందు, వారిఁగంటిమె? దుఃఖప్ర ♦ పణులఁగాక॥

సంసారసుఖ నిరసనము.

కం॥ దారాపత్యధనాదులఁ, గోరుట దుఃఖంబు మొంద ♦ గుఞ్ దుదకవి చే
కూరినను దుఃఖమే యగు, ధీరుల కివణజిఘ్నృత్ష ♦ ద్రెకొక్కఁ దగునే?

కం॥ పారావారముగతి దు, ష్పారము సంసార మిందుఁ ♦ బడి యున్నఁడు నే
తీరముఁజేరక యూరక, గారుపడి నశించు నరుఁడు ♦ కర్మవశమునన్॥

తే॥ అతులసంసారఘోరదా ♦ వాగ్నితప్తు, లకు సుధారసవర్షమౌ ♦ లలితవాఙ్
దేవసేవావిశేషంబు ♦ గావున హరి, పాదభజనాదరుండ నై ♦ బ్రదుకువాఁడ॥

కం॥ అనితరలఁబి జనార్దనపద, వనజసపర్యానిరూఢి ♦ వర్తిల్లదు న
జ్జనవరుఁడు తదేకధ్యా, ననివిష్టత నన్యచింత ♦ నలుసారనీకన్॥

ఆ॥ తనువు ధనము మనముఁ • దప్పక నిత్యంబు, హరిసమర్పణముగ • నాచరించి
విష్ణుసేవ కాక • వేఱొండు కృత్యంబు, మఱచియుఁ దలఁగు చుండె•మనుజవిభుఁడు॥

కం॥ ఏ దేశమునందుల మఱి, యే యే తీర్థముల మఱియు • నేయేవిధులం
దేయే యర్చారూప, చ్ఛాయల నర్చింప హరి ప్ర•సన్నుండగునో!॥

ఇంద్రద్యుమ్నుని కడకు సిద్ధుఁడు వచ్చుట.

మ॥ అని డోలాయితచిత్తుఁడై యవనినా • థాగ్రిసరుం డెందఱో
ఘనులన్ సర్వపురాణదర్శనుల వి • జ్ఞానాఢ్యులన్ మౌనులన్
గని ప్రార్థించుచు నుండుకాలమున సా • త్త్వాంభుఁ డీతం డనన్
జనుదెంచెన్ వెస సిద్ధుఁ డొక్కఁడు యదృ•చ్ఛన్ దైవయోగంబునన్॥

ఉ॥ వచ్చినసిద్ధుఁ గాంచి జన • వల్లభుఁ డీతఁడ నిక్కువంబుగా
నచ్చతురాననుం డనుచు • నర్ఘ్యసమర్చన లిచ్చి భక్తి తో
నచ్చుపడంగ మ్రొక్కి విన • యంబున నిట్లనె యోమహాత్మ! మీ
రెచ్చటనుండి యెచ్చటికి • నేగుచు నిట్లరుదెంచి రీడకున్॥

కం॥ ఏయేతీర్థక్షేత్రము, లేయే పుణ్యస్థలముల • నేయే కొండల్
పాయక సేవించితి రిల, నేయే వింతలను గంటి•రెంతయుఁ బ్రీతిన్॥

తే॥ మీరు ప్రాజ్ఞులు గావున • మీకుఁ దెలియ, రాని యట్టివిశేషము•లీ నిఖిలము
నందుఁ గలుగంగ నేరవు • నాదుమనవి, విని సదుత్తర మిమ్ము స•న్మునివరేణ్య॥

తే॥ అవని నేతీర్థ మతుల మ•హత్త్వకలిత, మెందు నేరూపమునను ము•కుందుఁ బూజ
సేయ సంప్రీతుఁ డగు? నతి•శీఘ్రముగను, దాఁపఁకిది యెఱిగింపు స • త్యముగ నాకు॥

వ॥ అని యడిగిన నరనాథున కా సిద్ధసంయమి యిట్లని యానతిచ్చె॥ ౧౦౪

ఇంద్రద్యుమ్నునికి సిద్ధుఁడు ఇంద్రనీలమూర్తి మహిమ సెప్పుట.

సీ॥ పార్థివోత్తమ! విష్ణు • భక్తుఁడ వగు నీకుఁ, జెప్పరానట్టి వి • శేష మెంకఁటి
గలుగునే! వినుము నేఁ • గంజగర్భుని చేత, విన్న విశేషంబు • విశద మరతుఁ
బురుషోత్తమం బనఁ • బరఁగుపుణ్యక్షేత్ర, మమరుఁ బూర్వాబ్ధి తీ•రమున నొక్క
వెలుఁగు నచ్చట మేరు•శిఖర మెక్కఁటి నిగూ, ఢముగాఁ గనీలర•త్నమయమగుచు

గీ॥ నందు నీలాశ్మమూర్తి శ్రీ•హరి వసించు, నంచితాప్రాకృతమహస్స•మగ్రుఁడగుచు
నచటనయ్యింద్రనీలమూ•ర్త్యంచితునిము, కుందుదర్శించి కాంక్షిత• మొందు నరుఁడు

కం॥ లోకానుగ్రహశీలుం, డై కమలాక్షుండు వచట • నర్చామూర్తిన్
గైకొని పురుషోత్తముడా, యాకలితుం డై వసించె • ననవధికకృపన్॥

తే॥ పురము దేహంబు తచ్ఛాయి • పురుషశబ్ద, వాచ్యుఁడైన క్షేత్రజ్ఞుండు • ప్రత్యగాత్మ
పురుషకారణుఁడగుపరా • త్పరుఁడు విష్ణుఁ, డలరుఁ బురుషోత్తమాఖ్య చే • నవనినాథ!

తే॥ అట్టి పురుషోత్తముండు స్వ • యంప్రభుండు, నిత్యసన్నిహితుం డయి • నిలుచుకతన
నవ్వి తాతీర్థమును బురు • షోత్తమాఖ్యఁ, గాంచు విశ్వంబునందుఁ బ్ర • ఖ్యాతలీల.

తే॥ బహువికల్పంబుగఁ బురాణ • పథములందుఁ, దీర్థమాహాత్మ్యములు పెక్కు • తెలుపఁ బడెడుఁ
గాని పురుషోత్తమక్షేత్ర • కల్ప మైన, దీర్థరాజంబు లేదు సం • దియము వలదు॥

తే॥ విష్ణునకుఁ దుల్యుఁ డగునట్టి • వేల్పు లేఁడ, వంగ నిది యర్థవాద మం • చనఁగఁ దగునె?
యట్లె పురుషోత్తమము వోలు • నట్టి తీర్థ, మెందు, లేదు ముమ్మాటికి • నిది నిజంబు॥

కం॥ పురుషోత్తమ తీర్థగతుల్, బురుహూతమణిప్రకలిత • మూర్తిసమేతున్
హరిదర్శించిన మాత్రనె, యరనిముసములోన ముక్తి • నందుదురుఁ డొనిన్ ౧౧౪

తే॥ సత్య మిది సత్యమిది త్రిధా • సత్యమిద్ది, మదిఁ బరమగోప్యముగ దాఁచి • నది యుఁ దనుమి
విష్ణుభక్తుఁడ వని నీకు • వేడ్కతోడ, దీనిఁ దెలిపితి సందియ • మూనవలదు॥ ౧౧౫

వ॥ అని చెప్పినసిద్ధసంయమి నాలోకించి దేవా! యిట్టివిశేషంబు భూలోకంబున కృపాళుండగు వాసుదేవుండు సంఘటించె నేని మర్త్యులోకవాసు లెల్లరు నవశ్యంబుగఁ దద్దర్శనంబునం జేసి ముక్తు లయ్యెదరు గాదె? వేదశాస్త్రసమ్మతంబు లగు కర్మజ్ఞానంబులతోడం బ్రయోజనం బిసుమంతయైనం గలుగదు గదా. ఈసందియంబు నివారింపవే! యని యడిగిన రాజునకు సిద్ధుం డిట్లనియె.

యము డింద్రనీలమూర్తి యగు విష్ణుని కడకు వచ్చుట.

కం॥ నరవర! నీసంప్రశ్నం, బురు వింతయు నిట్టు లయుగ • నోపుదునె! యొరుల్
పరమంబగు గోప్యం బిది, హరిచే మును బ్రహ్మవినిన • యది యిది వినుమా!॥

ఉ॥ హరి పురుషోత్తమాఖ్యనము • దంచితతీర్థమునందు నింద్రనీ
లరుచిరమూర్తిఁ గైకొని మెలంగుట మర్త్యులోకవాసు లె
ల్లరుమఁ దదీయదర్శనఫలంబున మోక్షముఁ బొందుచున్న న
త్తరణిజుఁ డాత్మసంస్థితి వ్యథాయగుటన్ సువిషణ్ణచిత్తుఁడై

ఉ॥ అంతటఁ దోర్కృశానుఁడు ప్రియం•మూరఁగ నర్వికి వచ్చి సాగరో
పాంతమునన్ మహేంద్రమణి • హారివపుర్ధరుఁ డైన యిందిరా
కాంతునిఁ జూచి భక్తి • నవి•కస్థలసంచితపాణికంజుఁడై
చెంత నొగిన్ నమస్కృతులు • చేసి నుతుల్ పచరించి యిట్లనెన్॥

సీ॥ దేవ! స్వయంవ్యక్త•మై వెల్గు నీ మూర్తి, సాక్షాద్గతిని నీ వె•సంగి యునికి
నిన్ను దర్శించిన • నిఖిలమానవులును, మోక్షభాజనులయి • పోవు చునికి
నా లోకమెల్లశూ•న్యంబయ్యె మదధికా, రప్రసక్తియును వ్య•ర్థమయి తోఁచె
నదిగాక వేదశా•స్త్రాదిష్టకర్మ వి, జ్ఞానఫలంబులు వృథా•జల్పితంబు

గీ॥ లయ్యె నదిగాన నిదె దండ • మఖిలనాథ!, నీయుసన్నిధి నుంచితి•నాదు తప్పు
సైఁచి భవదీయదర్శన • క్షణనిరూఢ, ముక్తిభాజనుఁ జేయుమి!•మురారికరుణ॥

ఇంద్రనీలమూర్తియగు విష్ణుఁ డంతకునితో ముచ్చటించుట.

కం॥ అని విన్నవింప నంతటఁ, గని వనజాక్షుండు గాఢ • కారుణ్యరసా
భినివేశ మేర్పడంగ ని, ట్లనియెన్ బ్రాస్ఫుటప్రరూఢ • గౌరవఫణితిన్॥

చ॥ పరమదయార్ద్రభావమున • భక్తజనానుజిఘృక్షచే వసుం
ధర నిటు నిల్వఁగోరితిని • దద్యము మామకదర్శనంబుచే
నరులు విమోక్షభాగు లయి • నా రని నీ యధికారపద్ధతిన్
దొరఁగుట మేలుగాదు విను • తొందరనొందకు మద్వ్యవస్థితిన్॥

సీ॥ అబ్ధితరంగస•మానీతవాలుగా, వితతిచే నీ శైల • మతినిగూఢ
ముగఁ జేసి యిందుమ • న్మూర్తి కాంచనశో, వేష్టితంబుగను గా • వించి గోప్య
మొనరింతుఁ బ్రాకృత • జనులకు వృక్షల, తావృతంబగు నైక • తంబె దృశ్య
మగుఁ గాక తీవ్రభ • క్త్యతిశయనిష్ఠులౌ, జ్ఞానులకే నీల • శైల మింద్ర

గీ॥ నీలమూర్తియుఁ గనఁబడు నీలశాదు, లెల్లఁగాంచనమయములై•యెసఁగి తోఁచు
నట్టి మన్మూర్తిదర్శనం • బబ్బు నట్టి, వారలకె మోక్షపదవి చే • కూరుఁగాక॥

తే॥ అన్యులకు క్షేత్రదివ్యమ • హాత్యశక్తి, సిద్ధపుణ్యలోకాప్తిల • భించుఁ గాక
ప్రాకృతుల కెల్లక్షేత్రద • ర్శనజిఘృక్షు, లగుచుండఁగ మన్మా•నసములుగాక॥

కం॥ అని యాదేశించి జనా, ర్దనుఁ డచట నదృశ్యమూర్తి • యై నిలిచెను గా
వున నృప! నీ ప్రశ్నమునకుఁ, బని లే దిఁక సంశయం బు • పాత్రముగాఁగన్ ॥

వ॥ అని చెప్పి సిద్ధుండు నిజేచ్ఛం జనియె నదియాదిగా నింద్రద్యుమ్నుండు పురుషోత్తమ క్షేత్రదిదృక్షాసక్తుండై తత్తీర్థనిర్దేశం బెచ్చటనో యనియు నది యెట్లు లభ్యంబగుననియు విచారించుచుండె నిట్లుండఁగంత.

యజ్ఞనారాయణ జననకథ.

ఉ॥ ఆ పురిఁ గల్గె నొక్క ద్విజుఁ • డాగమతత్త్వరహస్యవేది గౌ
రీపతి పాదపద్మ భ్రమ • రీకృతచిత్తుఁడు నుంఛవృత్తి దీ
క్షాపరుఁ డాహితాగ్ని యుత • సత్తముఁ డంచితకర్మకుండు ను
ద్దీపితబోధశాలి క్షితి • దేవవరేణ్యుఁడు విష్ణుశర్మనాన్ ॥

విష్ణుశర్మ దరిద్రుఁడగుట.

తే॥ అతఁడు భార్యా ద్వితీయుఁడై • యుఞ్ఛవృత్తి, నప్పురంబున నివసించు • నవసరమునఁ
బండితుల పాలి దేవత • పరమమాద, రిద్రిలక్ష్మి వరించె • తద్గృహమునందు॥

ఉ॥ సిరి పెను పొంద భోగములఁ • జెందఁగ నెందము గందళించి దు
స్తరమగు సంసృతిన్ విడువఁ • జాలక పొందునభోగతిన్ దరి
ద్రిదమయనుగ్రహంబున విరాగము చుల్కన లభ్యమై భవో
పరమముఁ గాంచు జేష్ఠతనుఁ • బాటిలు శ్రేష్ఠత లేమి కొప్పదే॥

తే॥ అట్లు దారిద్ర్యయుతుఁడైన నతఁడు ధీర, తావిముఖితను గనక నిత్యము నయాచి
తోంఛవృత్తి పరత్వంబు నొంది బ్రహ్మ, తత్త్వవిదుఁడై వసించు నద్ధాత్రిసురుఁడు॥

యజ్ఞనారాయణ జననము.

తే॥ చక్రవర్తిత్వలక్షణసహితుఁడైన, పుత్రుఁడొకఁ డుద్భవించె నాభూసురునకు
నఖిలలోకైక విఖ్యాతుఁడగు నటంచు, ననిరి జ్యోతిర్విదులు సమయంబు దెలిసి॥

యజ్ఞనారాయణుని తలిదండ్రులు చచ్చుట.

తే॥ ఎన్ని సల్లక్షణము లుండె నేమి! కర్మ, మనుభవింపక తీరునా? • యతనికైన
నుదిటిగతి గొన్ని నెలలు గడచెనో లేదో, తల్లిదండ్రులు కరవైరి • తత్సుతునకు॥

### మాతాపితృహీనుఁడగు యజ్ఞనారాయణుని రాజు పోషించుట.

మత్తకోకిల.

తల్లిదండ్రులు లేనిబిడ్డ యి • తం డటంచును సూరివా
రెల్ల జాలిజనించి పాకిరి • యెట్టిలోపము లేక సా
పిల్లవాని యదృష్టమెట్టిదొ • బిడ్డపాపలు లేని భూ
వల్లభుండు పరిగ్రహించెను • వానిఁ బోషితుఁ జేయఁగన్.

కం॥ మాతాపితృహీనుండగు, నీతని నీతనయునట్లు • నెద నెంచుచు సం
జాతకృపం బోషించుము, నాతీ! యనియెనఁగ భూమి • నాథుఁడు సతికిన్॥

వసంతతిలక.

ఆరాజపత్నియు నిజాత్మజు • నట్లు ప్రేమో
దారాత్మయై పెనుచుచుండెను • తత్ప్రియామా
గ్లారేఖితీరునఁ బ్రవృద్ధినిఁ • గాంచె నాతం
డౌరా! పురాకృతసుకర్మమ • హత్వయుక్తన్॥

### యజ్ఞనారాయణుని రాజు పుత్త్రునిగాఁ బెంచుట.

కం॥ అల్లారుముద్దుగా భూవల్లభుఁడును సతియుఁ బెనుప • బాలుఁడు గడువ
ర్ధిల్లఁగ నుపనయనాదుల, నెల్లను విప్రోచితముగ • నే చేయించెన్॥ ౧౩౬

తే॥ బ్రాహ్మణోచితసంస్కార • శక్తిఁ గెరపి, మరుపు విప్రుని యింట నే • నడపుచుండె
దల్లిదండ్రులటంచు నా • దంపతులను, దలఁచి యట్లనె బాలుండు • పిలుచుచుండె॥

తే॥ యజ్ఞనారాయణుం డను • నాఖ్యయొసఁగ, పుత్రనిర్విశేషంబుగా • భూమివరుఁడు
పెంచుచుండఁ గొన్నాళ్లకా, బిడ్డబుద్ధిఁ, దెలిసి యిట్లని యోజించెఁ • దలఁపులోన॥

### యజ్ఞనారాయణుని సందేహము.

మ॥ తలిదండ్రుల్గద నాకు వీరు మదిపు • త్రప్రేమ కేలోపముల్
గలుగం బోదటులయ్యు భోజనము నా • కెట్లో దేవు గేహంబునం
దలనాటున్ బోనరించి రిందులకు నే • మైనన్ విశేషం బొనిన్
గలుగంగా వలె నంచు నెంచి మదిఁ గన్ • త్స్నాహాలు నీ యర్థమున్॥

పుష్పితాగ్ర.

నరపతి విని చాటొ • నర్పనేలా, ధరణిసురాన్వయవ • ర్ధనుండ వెన్నన్
గురుమతి కథ పూసఁగ్రుచ్చిన ట్లా, దరమునఁ జెప్పెదఁ జిత్తగించు మిల్లన్॥

యజ్ఞనారాయణుఁడు బ్రాహ్మణకుఁడని చెప్పుట.

కం॥ అని విప్రకులుం డనుటయు, జననియు జనకుండు మిగుల • శైశవమందున్
జనుటయుఁ దాఁజెందుటయును, వనమానము లేక చెప్పె • నాద్యంతంబున్॥

మ॥ విని యాతం డవ్వాయ మహీసురుఁడఁ బృ • థ్వీభర్త నా దీవు న
న్ననుకంపామతిఁ బెంచితేని యిది న్యా • యంబా! భవద్ద్రివ్యభో
జనమోచారక చేయ నన్నుచితమా • సత్కృత్యమం దిప్పుడ
ర్థి నియోగింపు మొనర్తు నాపనికి సౌ • జన్యంబు సిద్ధింపఁగన్॥

తే॥ అనినవిని భూతలేంద్రుఁడి • ట్లనియె నీవ, పుత్రకుఁడనన్నుఁ బెంచితిఁ • బుత్రుఁడనుచు
నెరవుగా నేల? యీరాజ్య • మెల్ల నీది, కాదె? తగవౌనె? నీకు నిఁ • కర్కరణిఁబలుక॥

తే॥ వృద్ధతను గాంచినట్టి నా • వెనుక రాజ్య, కర్త వీవక దా! ఋణ • కలనమెట్లు?
లనిన బాలకుఁడిట్లనె • నవనిసురుఁడఁ, గానరాజ్యార్హతయు నాకుఁ • గలదె? తండ్రి!

తే॥ పుణ్యవశమున నీ చేత • భూవరేంద్ర, తనయనిర్విశేషంబుగాఁ • బెనుపబడితి
నింతచాలదె? యిఁక రాజ్య • మేలఁగోర, భృత్యభావంబుచాలు న • ర్వీశ! నాకు॥

యజ్ఞనారాయణుని దేశసంచారమునకు నియోగించుట.

వ॥ అని నిర్బంధించిన భూవరుండును నతని తలం పెరింగి యాతని వలసిన ధనంబుగొని కతిపయ పరివారసహితుండవై వసుంధరఁ గలయం ద్రిమ్మరి యొండెని యపూర్వంబులగు విశేషంబు లున్న నవి నా కెరింగింపుమనఁడి. విశేషంబుగఁ బూర్వసముద్రతీరంబునఁ దిరిగి యచ్చటఁ బురుషోత్తమక్షేత్రంబు గలదని వింటిని; గానఁ దద్విశేషంబు లెల్ల నరసి నాకు నివేదించుమని యాజ్ఞాపించిన నద్విప్రబాలకుండు తదాజ్ఞానురూపంబుగా వెడలి.

మ॥ బహుదేశంబులు సంచరించి బహుదే • వస్థానము ల్గాంచి త
ద్బహుచారిత్రము లాలకించి బహుచి • త్రంబు ల్విలోకించి త
న్మహితోదంతము లెల్ల భూపతికిఁ స • మ్యక్భంగిఁ బుత్తెంచుచున్
బహుకాలంబున కేగెఁ బూర్వజలధి • ప్రాంతంబు వీక్షించుచున్॥

యజ్ఞనారాయణుఁడు పూర్వసముద్రతీరారణ్యము సొచ్చుట.

కం॥ పురములు నూళ్లును బల్లెలు, గిరులు సరిత్తులును దెలిసి • క్రేవలఁ గనుచున్
శరనిధి చెంగటఁ గడు ద, వ్వరిని యరిని చొచ్చె దుర్గ • మారణ్యంబున్.

క॥ దవ్వెంత యరుగ జూచిన, నవ్వడి యిటుటుంత లేక • శార్దూలాదుల్
గ్రొవ్వెసలారఁ జరింపఁగ, నవ్వడిఁ బరిజనులు భీతి•నంది మరలిరున్॥

క॥ ఘోరారణ్యం బిది యిం,దే రూపున నైనఁ జొర • నొద్దిరు యుండున్
వేరుగ లే దేమియునని, భూరమణున కెల్లఁ దెలిపి • పుచ్చెద ననుచున్॥

క॥ తలఁచి మనంబున గడు ని, శ్చలముగ నొనరించి ధైర్య • సహితుండై తాఁ
దొలఁగని పూనిక నొక్కఁడు, నలవున నయ్యడవిలోన • నరిగె రయమునన్॥

చ॥ పులులు సెలుంగులున్ శరభ • ముల్ హరులున్ గరులున్ దరక్షువుల్
బలితఁపు జేదులున్ బలసి • వంగులు మన్నులు దున్నలున్ హాలా
హాలవముడుగ ప్రపన్నగచ • యంబులు గ్రిందుగఁ ద్రిమ్మరన్ మదిన్
గలఁక యొకింతలేక భయ • కంపము నొందక సాగె ధీరుఁడై॥

క॥ ఆకలియు దప్పియును గడుఁ, బైకొనఁ గాయలను గసరు • భక్షించుచు ని
ద్రాకలన మఱచి పవలును, జీఁకటి యని యెంచ లేక • చిత్తం బగుచున్॥

క॥ పూనిక విడనాడి వెనుక, కై నీచత నతఁడొకింతఁ • గష్టము గలదే?
మానవుఁడు నిత్యమా! యే, మైనం గాని మ్మటంచు • నరిగె నుడుగకన్॥

క॥ పృథివీసురబాలుం డీ, విధమున నక్కాననలోన • వెసఁ జని చని య
ప్పథమునకు నవ్వల మనో, వ్యథఁ దీరఁగఁ గాంచె రమ్య • మగునొకతటమున్॥

యజ్ఞనారాయణుం డరణ్యంబున రమ్యాశ్రమంబు చూచుట.

సీ॥ పులులు మచ్చికఁ దెచ్చి•పులినోటి కందిచ్చి, యింపుగా లేళ్లఁ బో•షింపుచుండ
దుండంబులను జాఁపి•తొడరి యేఱెల్లలూఁపి, కరులు సింగఁపు బాల•కములఁ బోవఁ
బడగ లెచ్చుగ విప్పి • పరపునీడలఁ గప్పి, కాలాహిచయ మెలు • కములఁ బ్రోవ
ఘనవృకంబులు పొంచి • గంతులు వేయించి, పలుమారు శశడింభ•ములను ద్రిప్ప
గీ॥ జాగిలఁపుకూనలకు మేత • సంతరించి, గండుఁ బోఁతులు విడ్డెముల్ • గరపుచుండ
జాతివైరము విడివన్య • సత్వసమితి, కూడి నెయ్యంబుతోఁ జెర • లాడుచుండ॥

చ॥ సురుచిరపల్లవ ప్రసవ • శోభితమంజునికుంజపుంజమం
ధురితసుగంధలోలుపమ • ధువ్రతపూతనగానమాధురీ
పరిచయసంతతశ్రవణ • పారణకోకిలకాకలీమనో
హారమ్ముదు గీతకాకలిత • మై హితమై తగు నిష్కుటంబటన్॥ ౧౫

ఉ॥ దట్టముగాఁ జిగిర్చి విత • తచ్ఛదసంపద యుల్లసిల్లఁ గ
న్పట్టి వెడంగు నీడలఁ జె • నంగి మనోహరలీలఁ జెంతి ను
న్నట్టి సమస్తప్రాణులకు • హాయి యొసంగు వనస్పతివ్రజం
బట్టె గనుంగొనంగ హృద • యంబు ప్రమోదనిమగ్నతన్ గనున్॥

వ॥ అది మఱియును వటకుటజకపిత్థాశ్వత్థసాలతాలహింతాలరసాలకందరాళ జంబుజంబీరవానీరనీరజకోవిదారమందారసిందువారశాబర సహకార మధూలకాం కోలకతిలకవకుళవంజులపిచుళపిచ్ఛిల నిచుళసరళమరువకకురువకపాటలాశోక నాగ పున్నాగపారిభద్రపీతద్రుసర్వతోభద్రకవిద్రుమద్రుమోత్పలమహిళాగంధఫలీపనస తినిశచంపకచాంపేయజీమూతమాగధీమాలతీ నవమాలికాకుందబంధూకకరవీరబీజపూర ప్రముఖమహీరుహనికురంబకరంబితపల్లవాంకురప్రకరసుకరాంశు ప్రశంసనీయప్రవాళమాలికాపరివాతకోరకవారకముక్తాప్రయుక్తకోమలదళనారిస్మణిఫలకతల పరిసర కుసుమరసవిస్మృమరపరాగపూరసందర్శనీయచంద్రద్రవసమంచిత విష్ణుపసంతనిరంతరకోరకీకృతప్రచారసంపాదిత మనోజ్ఞతావిరాజితంబును, శుకపికశారికా కలకలారావమేదురంబును, నగుచు నపూర్వ శోభాభిరామంబై విలసిల్లుచుండె. అట్టి సుందరప్రదేశంబు సందర్శించి యమందానందకందళితాంతరంగుండై యందుఁ జొచ్చి, యా ధరావృందారకనందనుం డమందగమనంబున నరుగుచుండె నని చెప్పుటయును.

ఆశ్వాసాంత్యము.

మ॥ లవణార్ణోనిధిసేతుబంధన విధా • లంఘ్యప్రభావోదయ
ప్లవమానక్షితిభృత్పథ ప్రవిచర • త్ప్లవంగసేనాముహు
ర్లవమానాసురవీరవిక్రమయుత • ల్లంకాపురీగోపురా
గ్రవసద్రావణగర్వనిర్మథనజా • గ్రత్సాక్షికాంచత్కరా॥ ౧౬౦

కం॥ శరణాగతభరణాయత, కరుణాపరిణాహచిత్త • కమలకమలభూ
పరినీతశుభాచరణా, చరణాగ్రరజఃపునీత • సాధ్వీకరణా॥ ౧౬౧

పుష్పితాగ్రవృత్తం

రవికులజల • రాశిపూర్ణచంద్రా, ప్రవితతసంచిత • భవ్యకీర్తిసాంద్రా
సవభుగధిప • సంస్తుతావనీంద్రా, ర్భువిపులకీర్తిశ • రణ్యరామచంద్రా॥

గద్య.

ఇది శ్రీమద్వ్యాసాకవి కృపాకటాక్ష పరివర్ధిత సహజసారస్వత
సమ్పాదిత ప్రబంధకవిపంచాననబిరుదాభిరామ విశ్వామి
త్ర బ్రహ్మర్షి సంప్రదాయాడవి నందగిరివంశాబ్ధిసో
మసరాజ సౌహార్దమహోద్యమ సాంబ
శివవేంకటప్పరాయకవి లలామ
వినిర్మితంబగు శివవేంకటీ
య గ్రంథమాలయం
దుతృతీయపుష్ప
జగన్నాథీయ
మహాప్రబంధ
మునప్రథ
మాశ్వా
సము.

---

# జగన్నాథీయము.

## ద్వితీయాశ్వాసము.

---

కం॥ శ్రీమదమేయదయాగుణ, ధామా కళ్యాణగుణక • దంబమహాత్మో
ద్దామ సుధామా దశరథ, రామా, లోకాభిరామ • రాజలలామా॥

అవధరింపుము. తదనంతర కథావిధానంబు శౌనకాదులకు సూతుం డి ట్లనియె.

యజ్ఞనారాయణుండు భూసురకన్యం బిలకించుట.

మ॥ విపులామర్త్యకుమారుఁ డందుఁ గనియెన్ • విద్యుల్లతావిగ్రహన్
చపలాక్షిన్ దళితేంద్రనీలచికురన్ • చంద్రాస్యఁ జక్రస్తనిన్
విపులశ్రోణి విమృగ్యమధ్యకలితన్ • బింబాధరోష్ఠిన్ మిటా
రపుఁజేజవ్వనిఁ జిత్తసంభవుని సా • మ్రాజ్యేందిరన్ బోలఁగన్॥ ౩

చ॥ ధరణికిఁ డిగ్గి దేవతలఁ • దాల్చినచందురురేక యొక్కొ కాఁ
దిర మయి మేలిక్రొందళుకు • దీరెడుకారుమెఱుంగుఁదీవెయో
మరు లిడుమోహనఁ గైకొనిన • మన్మథమోహనవిద్యయో యనన్
గర మలరారు నక్కలికిఁ • గన్నులపండువుగాఁ గనుంగొనెన్॥ ౪

కం॥ లలితదరస్మిత చంద్రిక, లలరఁగఁ దిలక మనుచిహ్న • మను వై సొగసుం
జిలుకుపరిపూర్ణశశిమం, డల మగుచున్ దోఁచెఁ జెలివ • దనబింబ మటన్॥ ౫

కం॥ అక్కుచము మీఁద వెలుపుఁ, జక్కఁ రబొమ్మలను ముగిలి • చక్కఁదనంపున్
జక్కఁ యను నలరు విలుపుల, యిక్కయన్ దనరెఁ జెలువ • మెల్లం దానై॥ ౬

కం॥ సౌపర్వసతులగర్వా, లాపంబులె కాని రూప • లావణ్యములం
దీపాలఁతిఁ బోలఁ గలరే, చూపున భేదం బొ కింత • చూపక యున్నన్॥ ౭

సీ॥ మాట మాత్రమె కాని • మంజుఘోషకు నీక, లాలాపలాలిత్య • మబ్బఁ గలదె
ఛాయసోఁడిమి కాక • శశిరేఖ యామంజు, లాస్యకళాయుక్తి • నలరఁ గలదె
ప్రౌఢ నేయుటె కాక • పారశేకరంభ యా, మృదులోరుసౌభాగ్య • మొదవఁ గలదె
హైవన్నెలే కాక • తనమీఁదమోహను యా, కనకాంగిలావణ్య • మొనయఁగలదె

యురువిలాసము శాక తిలోత్తమాఖ్య, యీ మానవిలాసంబు • నెనఁగఁగలదె
యచ్చరల మెచ్చురూపములను బొకాని, నిలువుగన్నులఁగనరె యీ • నెలఁతఁ జూచి

చ॥ మెరుపులలోని క్రొమ్మిసిమి • మేలికడాని జగాని గారముల్
బరువపుఁ జందమామ జిగి • ప్రన్ననిపూవుల సౌకుమార్యముల్
నెరయ తలంపులో మురిసె • నీరజగర్భుఁడు దెచ్చి చేసె నీ
తరుణిశుభాభిరామ వర • వర్ణినియాకృతి నేర్పు పెంపునన్.

కం॥ చక్కఁదన మంతయును నొక, చక్కని నిబిడ మయి రూప • సంపద గనెనో
యక్కజముగ నన నీమరు, చిక్కని జిగిచిక్కటారి • చెలి విలసిల్లెన్॥

కం॥ కనుఁగొనమె రాచనగరుల, ననబోఁడుల నెందరినో కంనం జూలుదుమే
యని రూప్యమాన సౌంద, ర్యనిరూఢిన్ దనరు నీమ్ను • గాత్రిన్ బోలన్॥

కం॥ అబ్బురపాటు జనింపఁగ, బిబ్బోకవతీలలామ • వీక్షించి మదిన్
నిబ్బరపున్ గోరిక లా, గుబ్బగఁ బెల్లుబ్బఁ దలఁచు • కొని లోలోనన్॥

ఉ॥ దానవపుత్రోడింయాను గొని • వచ్చినయట్టి పులోమకన్యరో
యాదరనీరుహాక్షు విడఁజాడి ధరం జరియించు చున్నయా
శ్రీసతిరో విలాసరతిఁ • జేరి మెలంగెడు దేవకన్యరో
యీసతి యెవ్వరో మెలఁగు • నిందు మనుష్యులజాడ లే దటన్॥

కం॥ ఆమనుష్యులథ మయినను, నమానిశేషంబు నూడఁ • జాలఁగ నాశ్చ
ర్యము దోఁచెడు నీసుందరి, కరిదు మెరుఁగఁగ నడుగఁ దప్పగాఁ గనదుకదా॥

తే॥ అని వితర్కించితుదకు ధైర్యము వహించి, భూసురాగ్రణి యాపూవుఁబోఁడిఁ జేరి
యడిగె నిట్టినిర్మానుష్య • మైనతావ, మెలఁగెదవు నీ వెరం గెల్లఁ దెలుపుమిపుడు

కం॥ అనిమిషకాంతవొ నాగాం, గనవో మరి సిద్ధసాధ్య • గాంధర్వనితం
బినులలోకర్తవో కాకీ, వనదేవతవో నిజంబు • వచియింపు మనెన్॥ ౧౬

యజ్ఞనారాయణునకు విప్రకన్య యాచటి వృత్తాంతము దెలుపుట.

ఉ॥ అవికచాబ్జలోచన జ • యంతవసంత లతాంతకుంత సం
భావితరూపయౌవన వి • భాసుర భూసురరాట్కుమార ల
క్ష్మీవనశాస్యమైకని యా • దంభురహాంకురహూనారాగళీ
లావిభ్రాత్మ యై యొసఁగ • లస్యవమాధురి చిందుచుందుగన్॥ ౧౭

ఉ॥ ఓకహాకాముకోళ! భ్రూత • పోత్ర మహామకక్షేత్ర మిద్ది ల
క్ష్మీకమునందు నీలగిరి • శేఖరమందుఁ బురందరాశ్మ మా
ప్రాకలనంబుఁ గైకొని ప్రి • యంబున నిచ్చట సంవసించు న
స్తోక సపర్యలన్ గొనుచు • సంపరితోషిత మానసంబునన్ ॥ ౧౮

కం॥ సురసిద్ధసాధ్యవిద్యా, ధర గంధర్వాప్సరోవి • తానమ్ము నిరం
తరము మహార్హ సపర్యల, నరుదుగ సేవించుచుండు • వారి నిచ్చోటన్ ॥ ౧౯

ఉ॥ వారిపరిచర్య సేయుచుఁ బ్రి • యంబున నిచ్చట సప్త సంఖ్య మం
దిరములవార మీయవని • దేవవరేణ్యుల ముందు సేము గా
కరయుఁగ నుర్వి నన్యమను • జావలి గల్గ నటం జెరుంగ మా
వారివిభుఁ డేను తత్ప్రియుఁ • మై తగుభృత్యుల మంచు నెందుచున్ ॥ ౨౦

కం॥ సేవించుచు నుందుము మా, శ్రీవిభు నాతండు మాకు • సేవలకుఁ బ్రసా
దావిష్టుఁ డగుచు మాతో, శేవేళన్ బలుకు చుండు • హితమింపారన్ ॥ ౨౧

తే॥ ఇచటిభూసురకన్యక • నేను మాచ, రిత్రమిట్టిది మాయేడు • గృహములండ
కాక పరులెందులేరనుఁ • బోక మంద్రు, మాపురుషులిందు నిముఁగన్న • మున్నెఁగొంద్రు॥

తే॥ ఎవఁడవో నీవు నీకథ • యొల్లఁ దెలిపి, వేగ నిచ్చోటు వీడి నీ • వేగు మనిన
యజ్ఞనారాయణుండు స్వీ • యవిధ మెరుఁగఁ, దెలిపె నావిప్రకన్యకు • నెలమిమీర॥

ఉ॥ కాళియు దూరనట్టు బలు • కారడవిన్ నరగంధమింతయున్
లేక భయంబునన్ మదిఁజ • లించుచుఁ జిక్కుదినాలు వచ్చి పె
ల్లాఁకట కుక్కిటన్ సుకృత • మబ్బ తహథార్తున కన్నమిడ్డ నా
శ్రీదశాక్షి యింపొదవ • శీకమునా దినము మింపకన్నదున్ ॥ ౨౪

మ॥ అని వేఁడన్ దరహాయతాక్షి కరుణా • యత్తాత్మ యై రమ్ము ర
మ్మని దివ్యాన్నము భక్ష్యభోజ్యబహుళే • పోహ్యపూపములన్ రత్నభా
జనమందుంచి యొసంగఁ దాఁదిబహుళ • శ్చర్యంబునన్ విప్రవం
దనుఁ డాక్రోంజికరాఁడుఁ బోఁడిఁగని యా • త్మాహంబుతో నిట్లనెన్ ॥ ౨౫

యజ్ఞనారాయణుఁడు విప్రకన్య విజ్ఞానిఁ జూపఁబూనుట.

చ॥ అటవి నివాసభూమి నుప • దార్థములెంతు వలక్ష్యములన్ వరి

స్ఫుట మగునట్టి నాగరిక • ముద్ర విభాగ్యము మాకు నిట్టిచో
నటమట లేక భోజనప • దార్థములెల్ల నపూర్వదృష్టముల్
ఘటకుచ యింత యొయ్యెదున • నా దన కెఱుంగఁ గోరె చెప్పుమా॥ ౨౭

చ॥ అన విని యానరోరుహాద • శాక్షి దరస్మిత ముల్లసిల్ల ని
ట్లను నిట నీలశైలవిభు • నద్యుతి నిచ్చలు వచ్చి కేల న
య్యనిమిష సంచయంబులు మ • హార్హ సపర్యలఁ గొల్చి యానిశ
దనము లొసంగి పోదురు స • దా యదిమేము భుజింతు మిచ్చటన్॥ ౨౮

తే॥ భక్తవత్సలుఁడగుటను • తృప్తుఁడు నీలశైలపతి మాయొడలదయా•నహితుఁడగుచు
ననిమిషనివేదితాన్నము• లనఘ మాకొ, సంగు మాతోడఁబలుకుఁ బ్రహ్మ•సంగమునను॥

సీ॥ అనుచుఁ జెప్పిన విని విప్ర • తనయుఁ డట్టి, దేని నాయొడ దయ చేసి • దేవదేవుఁ
డతులకృప నన్నుఁ జూచి మా•టాడునట్లు, చేయుమందాఁక నేనుతో•చేయుమమ్మ॥

మ॥ అతిలోకం బగునట్టివింత యిది స • త్యం బంచు వాలించి శ్రీ
పతి దర్శించి తదీయభవ్యకృపతో • బాతుఁవిండఁ గాఁ జేని యా
కితచూడామణి యన్నమేమిటికి జీ • వం బేల నాపై దయా
మతిఁ బాటించి రమేశదర్శనము స • మ్యక్ప్రీతిఁ జేయింపుమా॥ ౩౦

కం॥ అని వేఁడెడు విప్రసుతుఁ, గని కనికర మొదవ విప్ర • కన్యక దా ని
ట్లను నీకోరికఁ దీర్చెద, మును నా కోరికయు నీవు మొనఁగి దీర్పవలెన్॥ ౩౧

విప్రకన్య తనను వివాహమాడుమని యజ్ఞనారాయణునిఁ గోరుట.

కం॥ నా దనక నాదుకోర్కి ద, యాదృష్టిన్ దీర్చెదేని • హరి నాశ్రిత ర
క్షాదీక్షు నీకుఁ జూపెద నీదుమనోరథము తీర్చ • నీయమున నవన్॥ ౩౨

తే॥ అట్లు గావింతు నీకోర్కి • యదుకుమనిన, భూమిసురకన్య యువనత•ముఖియగుచును
పొంగి తనసిగ్గు రెప్పలఁ • దొంగలింప, నింపుమీరఁగఁ గనుఁగొని • యిట్లుపలికె॥

చ॥ కృతకమనోజరూప యప • కీర్తిభూసురవంశజాత స
ద్వ్రతనవముద్యమానవవ • యౌవనఁ గావున నాభిజాత్య సం
గతి వనితాప సైననుఁ • గాతుకయోగ్యత నాదరించి యా
ప్పితము ఫలింపఁజేయు మిది • విశ్రుతధర్మపథంబు గావునన్॥ ౩౪

తే॥ కన్నె నద్వరునర్థించి • యున్నదాన, నీవు నవివాహితుండవు • గావున దయ
చేసి నావాంఛితము సిద్ధి • సేయుమవల, నిందిరేశుదర్శనము నే • యించువాన॥
॥ అని యడిగిన. ౩౬

తే॥ విప్రుఁడను నేను నిధిధరా • విబుధకులజ, కన్నెయాచిన్నది వటుండ• నెన్న నేను
నరయ ననురూపసంబంధ • మగుట పరిణ,యంబుధర్మమయగు సందియంబులేదు॥

కం॥ అని తలఁచి కన్నెఁ గనుఁగొని, వనితా నీకోర్కె తగున • వశ్యముఁ దీర్తున్
మునునాకు నచ్యుతుని ద, ర్శనమున్ జేయింపు మవల • సతిగాఁ గొందున్॥

తే॥ హరిపదంబులుసాక్షి రయే • నన్నతవాఁడఁ, జెలియరో నిన్ను నేఁ బెండ్లి • చేసికొందు
విష్ణుసందర్శనోత్కంఠ• వెల్లివిరియ, నుండె మునునాకుహరిఁజూపు•ముత్పలాక్షి॥

చ॥ అనుటయు సంతసంబు హృద • యంబు రయంబున నిండి పైకిఁ గ్ర
మ్మినొ యన నేత్రకోణముల • మేకొని సమ్మద బాష్పపూర మె
య్యెనఁ జనుదేరఁగా నవన • తానన యై హృదయేశ! నీవు చె
ప్పినటుల విందు నమ్మితిని • వే రొకచందము సేయకిందునన్॥ ౪౦

విప్రకన్య యజ్ఞనారాయణునకు విష్ణుదర్శనము చేయించుట.

కం॥ శ్రీహరిదర్శనమున కు, త్సాహం బలరారఁ బోవు • దము రమ్మనుచున్
బాహామునఁ గరముఁ గైకొని, యా హరిణాంకముఖి వేగ • నతనిఁగొని చనెన్॥

వ॥ ఇట్లు చని నీలశైల శిఖరాగ్రంబున నాగ్రదిందుకాంతశిలావేదికాతలంబున జలధిదుపలకలిత ప్రతిమారూపంబునఁ బురుషప్రమాణసందర్శనీయమూర్తివిశేషం బలర శంఖచక్రగదాపద్మవిరాజిత చతుర్బాహుండును రత్నకంకణకేయూరకిరీటాంగదగ్రైవేయహార శ్రీవత్సవనమాలికాద్యనేక భూషణాలంకృతుండును జారుకాంచన కౌశేయయుగళ పరిధానుండును, నప్రాకృతదివ్యతేజోవిరాజమానుండును నై విలసిల్లు పురుషోత్తమదేవుని సన్నిధానంబున కరిగి యాదవిప్రద్వయంబు లత్యంత భక్తిపూర్వకంబుగా సాష్టాంగనమస్కారంబు లాచరించి యిట్లని సంస్తుతించిరి. ౪౧

పురుషోత్తమ స్తోత్రము.

చ॥ జయజయ భక్తరక్షణ వి • చక్షణ పద్మదళాయతేక్షణా
జయజయ పద్మనాభ పద • సంశ్రయ రక్షణలాభశోభితా

జయజయశంఖచక్రధర • సంస్తుతశంబరారాదినిర్జరా
జయజయనీలశైలకృత • సంశ్రయ సంప్రసన్నదయోదయా॥ ౪౩

మ॥ జలదాంభోధర నీలదేహా నతత • త్రాణంచితోత్సాహా భ
క్తజనాపత్పరిహార సర్వజగదు • ద్ధారా మహోదార సా
రజనేత్రామిత్ర సరోజనేత్ర దితిపు • త్రవ్రాతజైత్రా హరా
బ్జజ సంస్తోత్రచరిత్ర భూరికరుణా • పారీణ నారాయణా॥ ౪౪

పద్మనాభవృత్తపంచకము.

1 శ్రీమానినీచిత్తచోరా శుభాకార • శ్రీయుక్పరీదాన ప్రసిద్ధప్రచారా
దామోదరా భక్తమందార దుర్వార • దైత్యప్రకాండోరుగర్వాపహారా
శ్యామాంబుదతుల్య చంచచ్ఛరీరాల • సత్కౌస్తుభాలంకృతోరః ప్రకారా
మామీద గారుణ్య మేపార నేరంబు • మన్నింపు మోశ్రీధరా సద్విహారా॥

2 లోకంబులం దీవు నీకుక్షిలో నెల్ల • లోకంబులన్ సంవసింపన్ గదా లో
కైకస్తుతం బైనయవ్వాసుదేవాఖ్య • యామ్నాయ మార్గంబులన్ బ్రాకటం బై
నీ గొప్ప శంభుండు నీరేజగర్భుండు • నీయంద వర్తింతు రీవిశ్వ మెల్లన్
లోకన్ సృజింపంగ బాలింప ద్రుంపంగ • సూరిస్తుతా నీవ కర్తుండ వెందున్॥

3 మాయాఖ్య యాశక్తి నీయంద వర్తించు • మార్తాండునందున్ ప్రభాయుక్తి నా నీ
చేయున్ సమస్తంబు నీ వయ్యధిష్ఠాన • చిన్మూర్తివై యుండి నీ వెల్గు చేతన్
నీయిచ్ఛచున్ లొంగి సర్వేశ్వరత్వంబు • నీకందుచే గల్గె నీవిశ్వమందున్
నీయజ్ఞ లేకుండ నింతేని యల్లాడ • నే మమ్ము రక్షింపుమీ విశ్వనాథా ౪౫

4 శ్రీకృష్ణ గోవింద సర్వేశ్వరేశా హృషీకేశ నాకేశసంరక్షణేశా
స్తోకానుకంపావిధేయా విధేయార్తి • శోకాపనోదప్రవీణా గుణాఢ్యా
వైకుంఠవాసా లసత్స్వర్ణవాసా భవచ్ఛేదనోల్లాససమ్యన్వితాశా
నీకున్ నమోవాకముల్ నేతు మెల్లప్డు • నేరంబులన్ సైచి మమ్మేలు మీశా॥

5 నీలాచలావాస లక్ష్మీమనోల్లాస • నిర్వ్యాజకారుణ్యలీలావిలాసా
నాళీకగర్భాదివంద్యా సమస్తైక • నాథా సనాథీకృతామ్నాయమార్గా
బాలేందుకోటీరమిత్రా పవిత్రాంఘ్రి • పద్మాశ్రితానీకభక్తిప్రితార్థా
బాలన్ గృపన్ మాకు దోషంబులన్ ద్రుల్చి • సద్భద్రమిమ్మా జగన్నాథదేవా॥

మందాక్రాంతవృత్తము.

నీలాద్రీశా • నిఖిలవరదా • నిత్యసత్యావబోధా
ద్వేలాకారా • శిరిసుతహరా • దీనరక్షావిచారా
నీలాంభోము • జ్ఞభక్తభక్తసూ • న్మేమశేషాహితల్పా
చాలన్ గోర్కుల్ • సఫలములు గా • సల్పి మమ్మేలు మాకా॥ ౫౦

శ్రీహరి వధూవరులకు వరదుఁ డగుట

మ॥ అని యీలీల వధూవరుల్ పరమభ • క్త్యావిష్టులై పల్కరున్
వినుతుల్ శ్రేయఁ గడుఁ ప్రసన్నుఁ డగుచున్ • విష్ణుండు మీకోర్కులన్
జను దీర్పారఁగ నేఁడుఁ డిత్తు నని హా • స్తస్పర్శనం బాచరిం
చిన సప్రాకృతదివ్యరూపధరులై • చేతోముదం బొప్పఁగన్ ౫౧

ఆ॥ వధువు గోరె నితఁడు • పాణిగ్రహణము సేయవలె ననుచు; నట్లె • యగునని హరి
వరుఁడు గోరె భక్త • వత్సల నినుఁ గంటి, నఖిలమతార్థసిద్ధు • లందఁ గంటి॥ ౫౨

శా॥ నాకున్ గొంచినతండ్రి గల్గనిల నిం • ద్రద్యుమ్ను నాముండు ధా
త్రీకాంతుం డతఁ డెల్లవేళల భవ • త్సేవానురక్తాత్ముఁ డై
నీకారుణ్యముఁ గోరి యుండు నవనిన్ • నీలాద్రి నీవున్కి యా
స్తోకప్రీతి నెఱింగి నిన్నుఁ గనులన్ • జూడంగఁ గాంక్షించెడున్॥ ౫౩

చ॥ అతని నిరోగ మూడి జగ • దాశ్రియ నిస్పృదుకంగ గోరి యీ
క్షితి సకలంబు గ్రిమ్మరితిఁ • జేరి భవత్సముఖంబు నేఁడు గాం
చితి నిఁక నాపయిన్ గరుణ • చిత్తమునం గలదేని భక్తవ
త్సలత గలదేని దర్శన మొ • సంగుము వానికి లోకనాయకా॥ ౫౪

కం॥ ననుఁ బుత్రినిర్విశేషము, గను కొంచె నతండు తండ్రి • గాఁడే నాకున్
జనకునికోరికఁ దీర్పని, తనయునిజన్మంబు వ్యర్థ • తమ మగుఁ గాదే॥ ౫౫

కం॥ ఎన్నితపంబులు చేసియు, నిన్నుఁ గనం జాల రయ్య • నిమిషులు మున్నే
పున్నెములు చేసితినో నిన్నుఁ, గన్నుల కఱ వెల్లఁ దీరఁ • గంటిన్ మంటిన్॥

కం॥ నీకరుణకుఁ బాత్రుఁడనై, యీకొలఁదిని దండ్రిమేలు • నెంచక యున్నన్
శోకము దిట్టెరె భవదా, లోకనభాగ్యము వితతఁ గ • లుగఁ జేయఁ గదే॥ ౫౬

ఆ॥ వరద భవదనుజ్ఞ • వడసి వాతంధ్రి ని, చ్చటకుఁ దెచ్చి నీప్రసాదమునకు
భాజనంబు చేసి • పదపడి యీకన్య, నాడినట్లఁ గొండ్లియాడువాఁడ॥ ౫౮

కం॥ కరుణించి దేవ నాకీ, వర మొసఁగు మటంచు వేఁడ • వాత్సల్యమునన్
హరి యట్ల కాక యని యా, శరదిందునిభాస్య నపుడు • సమ్మతిపరచెన్॥ ౫౯

యజ్ఞనారాయణుఁడు తండ్రినగరికి నచ్చుట.

కం॥ హరిచే సుందరిచే భూ, సురుఁ డిట్టు లనుజ్ఞ వడసి • పోఁక వెడలి స
త్వరగమనంబున జనకుని, పురి కరిగెన్ మది ముదంబు • పొంగి పొరలఁగన్॥

కం॥ చని రాచనగరు సేరం, గని యచ్చటివారు తొలఁగఁ • గా నడ్డము లే
కను లోని కేగి భూమీ, శునిఁ జేర నతండు వినయ•చోదితుఁ డగుచున్॥ ౬౧

కం॥ ఎదు రేగుదెంచి కొని చని, ముద మలరఁగ నుచితపీఠ•మున నిల్పి క్రియా
విదుఁడై మహార్హపూజా, విధులు నడిపి యెదుటనిలిచి • వినతుం డగుచున్॥

చ॥ అతులదయామతిన్ మము గృతార్థులఁ జేయఁగ నెంచి యేగుదెం
చితి రిటు మీర లెన్న సుర•సిద్ధనభశ్చరులందు నొక్కరో
శతధృతివిష్ణురుద్రసుర • సంయములం దొకరో మహామహో
న్నతులు భవద్విధం బెరుఁగ • నేఁ డెదఁ దెల్పి పవిత్రుఁ జేయరే॥ ౬౩

చ॥ అనవుడు రాజవిభ్రమము • నంతయుఁ గన్గొని యబ్బురంబుపై
కొన నిది యేమి భూరమణ • కుంజర వింతలు పల్కెదేను నీ
తనయుఁడఁ గానె నీమదలఁ • దెల్చి ధరిత్రిఁ జరింపఁ బోయి వ
చ్చిన నొరునట్లు నన్ను నతి•చిత్రముగాఁ గని ముచ్చటించెదే॥ ౬౪

తే॥ ఇట్లగుట కెంతయును బరి•కించి చూర, నబ్రమంగఁ గాలభూ•నాథ నీకు
తుండనగు యజ్ఞనారాయ•ణుండఁ గానె, వింతవానిగ నను జూడ•విధమిదేమి॥

మ॥ అన నప్రాకృతదివ్యతేజమున భవ్యంబైనరూపంబు గై
కొని విచ్చేసిననన్ను నేకరణి నాకుం బుత్రుఁ డంచున్ దలం
చిన నెన్నంగల నిట్టిరూప మది యే•పుణ్యంబునన్ నీకుఁ గ
ల్గినదో తెల్పుము పుణ్యతీర్థమహిమా•త్కృష్టత్వ మెల్లం దగన్॥ ౬౬

యజ్ఞనారాయణుఁడు తండ్రికి నీలాచలము తెఱఁగెరింగించుట.

సీ॥ అనియడిగినఁ దండ్రిఁ • గని యిట్టు లనె దేవ, నీయాజ్ఞఁ గొని తీర్థ•విధయమెల్ల

ద్రిష్టరుచుండి ఘో • రక్షసనిర్జనా,రణ్య మెంక్కటి నదు • దర్శిమ్ముచెంతఁ
గని చొచ్చి చనఁ జరి • జనులెల్ల భీతులై, వెనుచిక్క ధైర్యంబు • విడువకేన
యటఁ జని కంటి ర • మ్యాశ్రమం బొక్కటి, యచట నేఁడింద్రబ్రా • హ్మణులుగలరు
గీ॥ వారికన్యకొక్క • వరరూపవతిఁ గాంచి, యామెచేత వింటి • వారి పరాత్ముఁ
డందు నీలశైల • మను కొండపై నుండి, తత్పపర్యలను ము • దమునఁ గొన్కె॥ ౧౭
కం॥ వారిం గని భాషించుచుఁ, గోరిక లిడు ననుచు నమ్ము • గుద దయచేన
న్నారాయణు దర్శించి యా, దారకృపాదృష్టివలన • ధన్యుఁడ నైతిన్॥ ౧౮
చ॥ సరసిజనాభుఁ డప్పుడు ప్ర • సన్నతతోడ వరంబు వేఁడు మీ
వరదుఁడ నైతి నన్న నత • వత్సల మజ్జనకుండు మాకవే
శ్వరుఁడు త్వదీయదర్శన వి • చారముతో నినుఁ గొల్చుచుండు న
న్నరపతికోర్కి తీర్పఁదగు • నాపయి సత్కృప గల్గె నేనియున్॥ ౧౯
కం॥ అని వేఁడితి నన్నారా, యణుఁడు సమంచత్కృపా ప • రాయణుఁ డై తో
కొని రమ్మనియెఁ దదాజ్ఞం, గొని యిచటికి వచ్చినాఁడ • గుణలయనాథా॥ ౨౦
వ॥ అది పురుషోత్తమ క్షేత్రం బనియును భగవంతుం డచ్చట నీలశైలశిఖరం బున నిత్యసన్నిహితుం డై సురసిద్ధసాధ్యాది సపర్యలం బరితోషంబు నొందు చుండు ననియు వింటి. చిరకాలంబుననుండి నీ వెద్ది చూడం గోరి యుండుదో యది నేఁటికి సఫలం బయ్యె నింక జాగు సేయక నాతోడ నచటికి విచ్చేయ నవధరింపవలయు నను టయు ధరణీనాథుండు పరమసంతోషకందళితాంతరంగుం డై యి ట్లనియె. ౨౧
కం॥ జనకుని కోరికఁ దీర్చెడు, తనయుండె సుపుత్రుఁ డనఁగ • ధరఁ జె న్నొందున్
దనయుఁ డని నిన్నుఁ బెంచిన, ఘనసుకృతమువలన విప్రుఁ • గంటిన్ మంటిన్॥

ఇంద్రద్యుమ్నుఁడు నీలాచలమునకు బైలు వెడలుట.

వ॥ అని యభినందించి మిత్రామాత్యపురోహిత బంధుబృందంబుం బిలిపించి యయ్యైలానిలింపభర్త తమరోదంతం బంతయు నెరింగించి పురుషోత్తమసందర్శనం బున కిప్పుడ కదలిపోవలయునని చెప్పి నిజప్రయాణంబు పురంబునం జాటం బంచి తా నును బ్రియాశోచితవేషంబు ధరించి బ్రాహ్మణాశీర్వాద పురస్సరంబుగా బయలు వెడల నప్పుడు. ౨౩
కం॥ తద్రోదయాజనసకలమున, సాంద్రతతతరంగరంగ • సంగతమై ని
ష్టంద్రిత మహాంగము వల, సంద్రముగతి నగర మెల్ల • సంభ్రమ మొందెన్॥

కం॥ శారదమహాహారి బంతయు, సారసుతమిత్రపరిజ • నయుతంబుగ న
క్షీరవమణి దర్శనోత్సవ, పారీణత నెగడెంచెఁ బార్థివుతోడన్ ॥ ౩౫

కం॥ ఉరురత్నపుంజరుచి పిం, జరితం బగురథము నెక్కి • జనపతి వసుధా
మరపరివేష్టితుఁడై ఘూ, పురందరుం డనఁగ వెడలెఁ • బుత్రునితోడన్ ॥ ౩౬

కం॥ కరదంబు లనఁగఁ బొదలెడు, నరదంబులు ద్విరదములు తు • రంగంబులు వీ
ర రసారభటులు భటులును, గర మలరెడు సైన్య మెల్లఁ గదలెన్ వెంబడిన్ ॥

వ॥ ఇట్లు నానావిధసైన్య పరివేష్టితుండును మిత్రామాత్యపురోహితపౌర జనానుగమ్యమానుండును, నపరిమితధరణీసురపరివారితుండును నై; వివిధవినియోగంబులవారలు నయ్యైవిధంబుల నుపచారంబుల ననుగమింప మహోత్కృష్టమేళక శకటాది సాధనంబుల సకలపదార్థంబులుఁ గొని వణిక్కులు సనుదేర నర్తకగాయక వైణిక వాంశిక వైతాళికాదిజనంబు లుచితగతి గలసి రా రజకాంబష్ఠబారవాహకతంతువాయ కులాలస్వర్ణకారలోహకారరథకారప్రముఖు లసంఖ్యాకులు వెంబడింప వెడలి విడిదలు నిరూపించుచు సకలవిశేషంబులతోడి మహానగరంబు నడుమపోలిక నడుచునప్పుడు

సూర్యాస్తమయవర్ణనము.

చ॥ అపరదిగంగనామణికి • నైంద్రిప్రియంబునఁ గానుక నంపు ని
ద్దపుఁ జిగిఁ గుల్కుమానికపుఁ • దల్కునిగారపుఁ బళ్లెరంబనన్
దపనుఁడు పూర్వభూధరము; • నన్ వడి వెల్వడి పశ్చిమాశకై
యపు డరుదెంచె యస్తశిఖ • రాగ్రమునందు వసించె నొప్పగన్ ॥ ౩౮

మ॥ వరుణాశాజలరాశిగర్భమున దృ • ప్యల్లీల వర్తించు ము
ష్కర రాత్రించరవారమర్దనజిష్ణు • తాసక్తుఁడై యప్పురం
దరుఁ డంపించుశతఘ్నినిర్గళితమౌ • ద్యద్వహ్నిగర్భాయసో
ద్ధురగోళంబన భానుమండలమటన్ • దోఁచెన్ బ్రతీచీదిశన్ ॥ ౪౦

కం॥ తరియవ నగ్నూరి చదలను, బరపుశోలిమిఁ బ్రోద్దుపేరఁ • బరఁగునిపపగుం
డెరవడఁగఁ గ్రాచి పద నిడఁ, జరమాంబుధినీళ్లపనఁటి • సరగున ముంచెన్ ॥

కం॥ ఇనుఁ డరుగుదెంచె నని చ, య్యన నీళ్లలరేఁడు తనస • భాంగణమునఁ గెం
పెనయూదిశాదిం బరచిన, యనువున సాంధ్యారుణాంశు • లలమెఁ బ్రతీచిన్ ॥

కం॥ చదలను పని సొలఁగినపారి, పదపడి యపరాద్రిగుహ ని • విసియింప మదిన్
దొదరుడిగి వెడలుదట్టఁపు, మదదంతావళికదంబ • మన నిరు లలమెన్ ॥ ౭౩

చ॥ ఇది చమదెందు రా జనుచు • నెంచి జగం బనుమంటపంబునన్
జదలను నల్లపట్టున నె • సం గురుతారపు మేలుకట్టుఁ గ
ట్టి దలముగాఁగ ముత్తెముల • కీఁగునట్టి సరాలు సుట్టి నో
ప్పిదమునఁ దోఁచె నయ్యెడలఁ • బెల్లుగఁ జొక్కపుఁ జుక్కలొక్కటన్ ॥ ౭౪

సీ॥ రాజు గర్భీకరించిన • ప్రాగ్దిశాంగ, నామణిముఖంబునందుఁ గ • న్పట్టు నెలరు
చాయవిధమునఁ బ్రాచిఁ గ్రై • సేయఁ జొచ్చె, నల్లనల్లన మొల్లమై • నెల్లఁదనము

ఉ॥ ఇందుని సొడమీఁద తప • ణించెడు రాత్రిమ్రుగరాలకూర్పు ని
స్తంద్రముగా నెసంగినప • సం దగు కుందనపున్ వెడంద చా
యం దరిసరించు కుంభము వి • ధంబునఁ బ్రాగ్గిరి నగ్గలించుచున్
జంద్రుఁడు దోఁచె నెల్లెడలఁ • జల్లనివెన్నెల చెన్నెసంగఁగన్ ॥ ౭౫

కం॥ చదల నెడి కామధేనువు • పొదుగనఁ దగు చంద్రబింబ • మున దరిఁ గొల్లం
దదనునఁ బిదికిన క్షీరము, చదురున జగ మెడుపనఁటి • జంద్రిక నిండెన్ ॥

వ॥ అట్టియెడఁ బటకుటీరంబు లెత్తించి యొక్క రమణీయ ప్రదేశంబున
క్షితీశుండు సపరివారంబుగ విశ్రమించినంత. ౭౬

ప్రభాతవర్ణనము.

కం॥ దిక్కుల సేరిటిబలగం, బక్కజముగ నడపి వెనుక • నరుదెంచెను న
న్నొక్కట నపుపాహినీపతి, చొక్కంబునఁ బ్రాచి వేగుఁజుక్క జనించెన్ ॥ ౭౭

కం॥ రాత్రిత్రితయావస్థితి, సూత్రమునకు నస్మదీయ • సూక్తి విధానం
బాత్రయినని తెలిపెడునన, ధాత్రిన్ ప్రేసెన్ బదాయు • ధములు త్రిభంగిన్ ॥

కం॥ ఇనుఁడు ననుదెంచుచుత్తిన, మునుకున్ ప్రాక్శైలశిఖర • మున నింద్రుం డె
త్తిన వెలిపట్టుగొడుగుం, బన గాఁ దూరుపునఁ దెలివి • యధికం బయ్యెన్ ॥

ఉ॥ తూరుపుఁగొండచాటు విడి • దూకొని యాతపలాప్తభానుసం
చారముతోడ నొక్కకటి • పై కరు దేరఁగ లెక్కపెట్టు నో
జారహిఁ దమ్మికేపుల ము • ఖాగ్గతి విచ్చుచు నొక్కటొక్క టే
తేర సహస్రపత్రచిత • తిన్ దలనూపె వికాస మయ్యెడన్ ॥ ౮౦

చ॥ చదలమనిప్పు మ్రానునఁ బో • సంగిరతారకత్రుప్పు నారవుం
దొదవుమరందసారమున • సో ప్పగునిర్లసులే సెటేఁగ ల
భ్యుదయము మీరఁ గూర్చిన వి • ధూజ్వలసన్మధుకోశ మాకతి
త్రిదివనపీఠ మై యపర • దిక్కునఁ దోఁచెను వెల్లవారుచున్ ॥ ౯౪

కం॥ తారలపేరిటిలూతలు, దారాంశుగుణంబు లల్లె • దమ మంటినపైఁ
గూరిచిన పాలెగూఁడనఁ, దీరెన్ శశిబింబ మపర • దిశ జిగి దొరఁగన్ ॥ ౯౫

శా॥ వ్యోమ క్షేత్ర • మునందుఁ గాలకృషికుం • డొప్పారఁగాఁ దివ్వి స
వ్యామర్త్యంబుగ వారది త్రిప్పినసుప • క్వాంచత్ప్రలాంఛనవ్రజం
బై మీరెన్ వెలువెల్కతో నుడుగణం • బాచెంతఁ బంక్తింపఁ దృ
ష్ట్యాము న్యాగ్రసుధావలిప్తఘటి మై • యుర్వీశ దోఁచెన్ దగన్ ॥ ౯౬

ఉ॥ వేదలతాప్రతానకథ • విష్ణుసమంచితమూలకంద ము
త్పాదనకర్త చేత నవి • భావితజాగరణాప్తికిన్ గ్రియా
పాదనసాక్షి వెల్లలకు • వాశ్రయ మంబుజకోటికిన్ బ్రిబో
ధోదయకారణాయితము • యామునుఁడు సూర్యుఁడు దోఁచెఁ బూర్వనన్ ॥ ౯౭

వ॥ అప్పు డింద్రద్యుమ్నక్షమాకాంతుండు శిబిరంబు విడిచి బయలువెడలి కతి
పయప్రయాణంబులఁ బురోహితదిష్టమార్గంబునఁ బూర్వసముద్రతీరంబున నడచి యా
చ్ఛటిఘోరారణ్యంబు సొచ్చి యందలి క్రూరసత్వప్రచారంబున కులుకుచు దుర్గమం
బగుమార్గంబున నరిగి యరిగి సుందరాశ్రమంబు దరియునప్పుడు.

ఇంద్రద్యుమ్నునకు నీలశైలవాసులతోడి యుద్ధము.

సీ॥ అనేకకలకల • మాలించి యచ్చటి సప్తగృహమ్ముల • జనులుఁ గదిసి
బాణతూణీధను • ష్పాణులై యేతెంచి, వివిధాస్త్రశస్త్రముల్ • వెల్లిగొలుప
సంకటమార్గప్ర • చారంబునను బాణ, హతులచే రాజుపై • న్యమలు చిందు
వందు గాఁ బడఁ బొచ్చి • గందలివీరయోధ, ధుబును మహోగ్రులై • తొడగినపుడు

తేగీ॥ ధాయుధంబులు బరపిన • నవి సరోజ, నాభుకరుణాప్రవాహంబు • నను దటియు
సేవకులకును నుపహతి • సేయ లేకపో మ్మగుచు నుండు టది యుక్తి • తమ్మెనర్చె॥

మ॥ హరిసంసేవకపాణిసంచితధను • ర్వ్యాముక్తనానాస్త్రని
ర్ఘరపాతంబుల నొచ్చి నల్లడ గజా • శ్వస్యందవాదుల్ పదం

వర శైకూలఁగఁ గొట్చి రోధవరులన్ • భగ్నాంగులై వ్రాలఁ గొ
ట్చిరి తద్ఘోరనిపాత మోర్వక నిశం • బేగ్ సేఁబులన్ బెల్లుగన్ ॥ ౯౯

కం॥ పడుకరులు బ్రుంగ్గిహారులును, జెడిముడి పడుభటులు గెడసి • చెడియొడిరథములో
నడఁకెడి రోధులు నై తల, వెడిపారఁగఁ జొచ్చె రాజు • సేన వెరపునన్ ॥

యజ్ఞనారాయణుఁడు పురుషోత్తమునకు దండి త్తెరం గెరింగించుట.

సీ॥ అప్పుడు యజ్ఞనా • రాయణుం డొకభంగి, దప్పించుకొని పెడ • దారి నరిగి
నీలశైలా గ్రస • న్నిహితు నచ్యుతు జేరి, సాష్టాంగ మొరగి యం • జలిఘటించి
జయజగన్నాథ ప్రె • సన్నుడ వగుమని, వినుతించి దేవ నీ • యనుమతి గొని
మజ్జనకుని జగ • న్నాన్య నింద్రద్యుమ్ను దెచ్చితి నిచటికి • తీర్థవాసు

తే.గీ॥ లైనమా సేవకులు కూర్రు • లగుచు గేల వింట్లు సమ్ముల గొని ధరా • విభుని సేనఁ
జంచి చెండాడుచున్నారు • శ్రీశ వార, లిట్లు సేయంగ నీవు పే • క్షింపదగునె

కం॥ అని విన్నవింప నీరలుజనుల నెఱుఁగ కునికి వన్య • సత్త్వము లని నీ
జనకుని సేనావిధ్వంసనమునకుం బూని రెరుక • చాలనికతనన్ ॥ ౧౦౨

శ్రీవారి నీలశైలవాసుల మందలించుట.

కం॥ అని పలికి యొక్క సేవకుఁ, గనుఁగొని నీ వేగి వారి • గడువడి నిటకున్
గొని తెమ్మని పంచిన వారి, యనుమతి నతఁ డేగి తెచ్చె • నందరి నటకున్ ॥ ౧౦౩

ఉ॥ వచ్చినవారి గన్గొని సె • వా నిది సెల్లునె నన్ను గొల్వగా
వచ్చినవాడు సేవకుల • పైజని కూర్రత వారి నొంపఁగాఁ
జొచ్చితిరే వివూఢులగు • చున్ మిము దండన జేతునంచుఁ గో
పోచ్చలితోష్ఠుఁడై యటు ప • యోరుహనాభుఁడు మందలించినన్ ॥ ౧౦౪

కం॥ వెరపున వడఁకుచు వారలు, కరములు ముకుళించి తప్పు • గావు మనుచు న
న్నారు లానతు లగుచును శ్రీ, వారి సైఁచితి రాజుఁ దెం డ • టంచు మఱి పలికెన్ ॥

శ్రీవారి యింద్రద్యుమ్నునిఁ దోడ్తెమ్మనుట.

సీ॥ వారేగి యచట భూ • వరుఁ గాంచి రాజేంద్ర హరి, కరుణించె ని • మ్మటకుఁ దోడు
కొనిరం డటంచు మ • మ్మంపు నంచె రమ్మన, నారాజు గడుసంది • యంబు నొంది
యిదియొక్క కపటమూ • హించి మమ్మందఱ, న్బంధింపఁదలఁచియి • మ్మాడ్కిఁ బిలువ
బుట్టారె యని రాక • యున్న వారి వార్త, యింద్రకేశన కెరిఁగించి కరికి

తే.గీ॥ హరియు యజ్ఞనారాయణుం డంపె నీవు, రాజ యిట్టి మ్మని యతఁడు శ్రీరమణు యజ్ఞ
నరిగి తనతండ్రి వీక్షించి యానవ వాసు, దేవుఁ డంపెను మిమ్ము దోడ్తెమ్మటంచు॥

కం॥ హరియాజ్ఞఁ ద్రోచి పుచ్చెఁగ, నరనాయక తగునె యజ్ఞనార్దనుఁ జూడన్
జిరముగఁ గోరియు నిటు నే, తురె సన్నిధి కేగుదెంచి దుర్మతి వగుచున్॥

చ॥ ఎఱుఁగ రిఁక న్యమానవుల నెన్నఁడు నిచ్చటి వారు మిమ్ము భూ
కరమ్యకోటిగాఁ దలఁచి గాసి యొనర్చిరి నేను వారికో
దరున కెఱుంగఁ జేసితి నతండును వారల మందలించె నే
యరమర లేక వచ్చి పరమాత్ముని శ్రీహరిఁ జూడు మోర్పడన్॥ ౧౦౮

కం॥ అని తెల్పవఁ దనవిభ్రమ, మునకు న్నొచ్చ్చిపోని రాజమూర్ధన్యుండున్
దనయునితోడం జని యా, జనార్దనుం జూచి జన్మసాఫల్యముగన్॥ ౧౦౯

ఇంద్రద్యుమ్నుఁడు శ్రీహరిని సందర్శించుట.

కం॥ శతకోటిభానుబింబ, ద్యుతి నతులితదుర్నిరీక్ష్య దుర్వారమహో
న్నత తేజః పుంజ సమం, చితరూపముతోడ నున్న శ్రీహరి యెదుటన్॥ ౧౧౦

కం॥ నిలిచి కనుంగొనఁ బాలక, బలమరి కూలఁబడి లేచి ప్రాంజలి యై యు
జ్జ్వలజాతనాభు నతిపు, ష్కలవాన్విభవంబు మెరయ సన్నుతిఁ జేసెన్॥ ౧౧౧

కవిరాజవిరాజితం.

జయజయ దేవ జనార్దన నిర్జరసన్నుత చక్రగదాసిధరా
జయజయ నీలపయోధరసన్నిభ చారుశరీరవిభారుచిరా
జయజయ శ్రీధర భూతకృపాగుణసాగర పోషితశంబకరా
జయజయ పద్మభవాండ నిరంతర సంభరితోదర శార్ఙ్గధరా॥ ౧౧౨

శిఖరిణి.

జగంబుల్ గావింపన్ సమవన మొనర్పన్ విలయముం
దగన్ జేయన్ నీవే తలఁప విధివిష్ణ్వీశతలచేఁ
బొగడ్తం బొందంగం బరమపర నీ వొక్కఁడవె యా
జగన్నాథాఖ్యాప్తిన్ సమకొనెదు లోకైకవిభుతా॥ ౧౧౩

మత్తకోకిల.

లోకజాలము లెల్ల గర్భములోఁ దాల్చి తదంతరా
లోకనీయత నిల్పి వేదములున్ నుతింపఁగ లేని యు

స్తోత్రదివ్యమహాత్వ మెంప్పఁగఁ • దోఁచె దీవు సమస్తలో
కైకనాయక వాసుదేవ దయామతిన్ మమ్ముఁ బ్రోవవే॥ ౧౧౪

తరళం.

పరమపూరుష భక్తలోకవిధేయ • సద్విభవాలసదక్ష సం
స్మరనిశాచరలోకశిక్షణ • సర్వనిర్జరరక్షణా
నిరుపమాన దయాపయోనిధి • నిత్యనిర్మలరూప నీ
చరణముల్ భజియించుభాగ్య మొసంగి మమ్ములఁ బ్రోవవే॥

చంద్రశ్రీవృత్తం.

జలేరుహాక్షా నీమహిమఁ గన • శక్యంబె లోకం
బులన్ నీకుం దుల్యం బధికుఁడును • బోలంగ లేఁడ
త్యలంఘ్యం బౌనీయాజ్ఞ జగమున • నత్యంతతేజో
బలైశ్వర్యత్వంబుల్ నీగుణము లగుఁ • బాలింపు మీశా॥ ౧౧౬

మహాస్రగ్ధర.

పరమేశా సర్వలోకేశ్వర నిగమములన్ • బార మొందంగ యుష్మ
త్పరమైశ్వర్యప్రభావప్రవచనములకున్ • బ్రాభము ల్గావు కన్నార్
చెఱువన్ మాయంగ లోకస్థితివిరతు లగున్ • దీనరక్షా నితాంతా
దర మొప్పారంగ మమ్మున్ • దలఁచి పరమభద్రంబు లి మ్మీశ్వరేశా॥ ౧౧౭

ఓష్ఠ్యకందము

భూపామాపాథపభా, పాపాభ్రవ్యాప్తి ఫాప్రభామద్భూమా
ప్రాపాపవ్యఫాభా, వాపాభోమపరిభావ వైభవభవ్యా॥ ౧౧౮

నిరోష్ఠ్యము.

నిను జగదేకనాయకుని • నిత్యు నిరంజను నిర్గుణున్ గుణా
ఢ్యు నిఖిలలోకరక్షకు నదోషు దయారసనీరధిన్ జనా
ర్దను నిఖిలార్థసాధననిదాను సదా హృది నాశ్రయించి కీ
ర్తిత సకలేష్టసిద్ధులను • జేరుఁ గదా శరణార్థి కల్లెడన్॥ ౧౧౯

గోమూత్రికాబంధము.

వరదాయక కరుణాశ్రయ, శరణనఁగను గావ సేవసలుపఁగ గలదే
నిరతాయత కరుణామయ, పరతనమును దేవదేవ • నిలుపఁగ వలయున్॥ ౧౨౦

చక్రబంధము.

శా॥ రక్షశ్శిక్షణజన్య భవ్యకరుణా ప్రాధమ్యలోకస్తుతా
పక్షోపస్థిత కర్బురత్నకనక శాఖికల్ప కోటీరకా
దక్షా వేంకటనాథ భద్రకరపాదా ధర్మసంయంత్రితా
తాక్ష్యోధ్యారచితావనా ముదసమేతా భూరిభాగ్యశ్రితా॥ ౧_౨౧

కందగీత గర్భితచంపకమాల.

హరి, పరమేశ్వరా, వరదయా, ధ్య రమాధిప వాసుదేవ, పా
ర్షర, సమయా, మహాసుగుణ, సంశ్రియ సంతతసూరిపోషణా
దర, సురసేవితా, రవిసుధాకరలోచన రత్నహార కం
ధరమహితా, కృతీ, విబుధనాయకవందిత విశ్వపాలనా॥ ౧_౨౨

చ॥ అని వినుతించి ఫాలతటి నంజలిబంధము మోపి దేవ నా
జననము ధన్య మయ్యె నలపారసగర్భ ముఖామరౌఘముల్
గనఁగొన లేనినిన్నుఁ గనఁ గల్గెఁ గృతార్థుడ నైతి భాగ్య మే
మనఁ గల సర్వనిర్జరులకంటె మహోన్నతిఁ గంటి నీశ్వరా॥ ౧_౨౩

అని సాష్టాంగం బాచరించి లేచి నిలువంబడిన యింద్రద్యుమ్న మహీపాలుం గని శ్రీనివాసుండు సుధారసపోషణంబు లగు మేఘగంభీర భాషణంబుల ని ట్లనియె. ౧_౨౪

జగన్నాథుఁ డింద్రద్యుమ్నునకు వర మిత్తు ననుట.

మ॥ తలఁపన్ భక్తజనేప్సితార్థఫలసంధానవ్రతుండన్ ననున్
గలఁగన్ జూడఁగ రాదు భక్తికలనన్ జూడంగ సిద్ధించినన్
ఫలియింపన్ వలెఁ గోర్కు లెల్ల ధరణీపాలోత్తమా నీమదిన్
గల యర్థంబు లొసంగుదున్ వెరవకే కాంక్షింపు మిష్టంబులన్॥ ౧_౨౫

మ॥ అనినన్ హర్షరసోద్గమంబునను దేహం బంతయున్ బుల్కరిం
పను దీర్ఘప్రమదాశ్రుపూరములు ప్రబ్బ న్నేత్రకోణంబులన్
ఘనగాద్గద్యము పల్కులం దొడర శ్రీకాంతున్ విలోకించి భ
క్తి నమస్కారము లాచరించి యిటు పల్కెన్ మానవేంద్రుం డొగిన్॥

ఇంద్రద్యుమ్నుడు శ్రీహరిని వరమర్థించుట.

మ॥ తగ బ్రహ్మేంద్రముఖామరావళికి దుర్దర్శుండ వై నట్టిని

న్నఁ గనం గ్గె భవత్పదాంబుజము లెం • తో ప్రీతి సేవింప గ
ల్గెఁ గదా యింతటికన్నఁ గోరికలుహా • లిం గల్గునే నీవు న
న్నా గరిష్టంబగు ప్రేమఁ గోరు మనఁగ • న్గోరం దగున్ ॥గోరికల్ ౧౨౭

ఉ॥ ఈదృశరూపయుక్తి నిట • నెప్పుడు సన్నిహితుండ వౌచు దా
మోదర యుండుమీవు పర•మోత్సవ మొప్ప నిరంతరంబు నీ
పాదసరోజయుగ్మ మన•పాయత సేవ యొనర్చుచుందు నా
పై దయ గల్గి నేని నత•వత్సల యీవర మిమ్ము కోరితిన్ ॥ ౧౨౮

ఉ॥ ఎండల నెండి వానలను • నెంతయుఁ గ్లిన్నత నొంది యట్లు నీ
వుండఁగ నేల నయ్య పురు•షోత్తమ యాజ్ఞ యొసంగు మిందు నే
దండిగ గోపురాలయవి•తానముఁ గట్టి మహోత్సవంబులన్
కొండుగఁ జేతు భూప్రజలు • మిమ్ము భజించి కృతార్థతన్ గనన్॥ ౧౨౯

శ్రీహరి యింద్రద్యుమ్నునకు వర మిచ్చుట.

తరల.

అనుచుఁ గోరిన రాజుఁ గాంచి ద • యామతిన్ బురుషోత్తముం
డనియె నింక సమీపసంగత • మయ్యెడుం గలికాల మి
ట్లనఘ యిందు వసింపరా దిట • నాలయాదు లవేలయై
నను ద్వదీప్సితసిద్ధి సేయుట • నాయ మట్టులు గావునన్॥ ౧౩౦

చ॥ జలనిధిగర్భమందు నొక • చందనవృక్షముఁ గల్గు దాని నీ
వెలయఁగ తెచ్చి మత్ప్రతిమ • లందు రచించి ప్రతిష్ఠ సేయు మేఁ
దొలఁగక యందు నిల్చి దయ • తో భవదర్చనలం గ్రహింతు న
క్క లియుగమందు లోకులకు • గాంక్షితలాభ మనుగ్రహించుచున్॥ ౧౩౧

మ॥ వసుధీశా కలివేళఁ దాల్చెదను నే • బౌద్ధావతారంబు భ
క్తసమాజంబును బ్రోవ నప్పుడు తదా • కారాంశనిందావహిం
చి సదా వర్ణవిభేద మొందక యుమ • త్సేవాప్తి చేతన్ మను
ష్యసమూహంబున కిచ్చుచుండెదను మో • క్షం బల్పకాలంబునన్॥ ౧౩౨

సీ॥ అటులి వరికించి యిచట మంహా నగరము, సేయుమయ్యాది పురిసాఁబ్రం•సిద్ధినొందు
నీలశైలంబు నేఁటినుం•డియును విరుగ,తిన్న యానందుఁ గోవెలల్•తీర్చుమీరు

తే॥ భక్తి బలరామకృష్ణను • భద్రలనెడు, మూడు ప్రతిమలుగావించి • ముదముతోడ
నందున ప్రతిష్ఠ చేయింపు • మజుని చేత, నేను బౌద్ధస్వరూపినై • నిలుతునందు॥

కం॥ సవరుగ మున్నాటరునవి, యవసరముల నారగింతు • నహరహమును భూ
ధవ యిదియె ప్రసాదస్థల, మవుఁగావుత నాకుదృష్టి • నదింపంగన్॥ ౧౩౪

తే॥ జాతిభేదంబులెన్నక • జనులు మహాప్ర,సాదమిందు గ్రహించి ప్ర • శాంతదురితు
లగుదు, రైవల్యమంధద•రదిగ్రహింప, కెవరునిందింత్రు వారురౌ•రవముఁగాంత్రు

వ॥ అని నిర్దేశించిన నింద్రద్యుమ్నుండు మహాప్రసాదంబని యంగీకరించె,
అప్పుడు యజ్ఞనారాయణుండు దేవా నన్ను భవత్సన్నిధానంబునకుఁ దోడుకొనిచనవే
యని ప్రార్థించిన స్వామి యిట్లనియె. ౧౩౫

స్వామి యజ్ఞనారాయణునికి వరంబిచ్చుట.

సీ॥ ఇదినీకుఁ దగ వగు • నే నాదుసన్నిధి, నీయిందుమురి పరి•యింతు ననుచుఁ
బలికితి వారితి • నలుపక యున్నచో, నన్వతదోషంబు ల • భ్యమగు నీకుఁ
బుణ్యలోకము లేదు • స్థానిక నెరపి యీ, యాళినీలదికురఁ బెం • డ్లాడి సుతులఁ
గని గృహస్థాశ్రమ • కలన నిర్వర్తించి, యటమీఁద మత్పరా•యణుఁడవగుచు

తే॥ నాదులోకమందు • నాతోడులగు నిత్య, సూరివరులయందుఁ • జేరువాఁడ
విపుడు నన్నుఁజూచి • యిటు మత్కృపాలబ్ధిఁ,గనిన నీకునోసగుఁ • గల్గదెపుడు॥

కం॥ అని యానతిచ్చినను హరిఁ, గనియాతఁ డనియె నేను • త్వాగురవంత్యం
డను వీరు క్రియారహితులు, పను వీరల పొత్తు సేయ • విడువఁదెవిప్రుల్॥ ౧౩౬

స్వామియనుజ్ఞచే సప్తగృహముల వారికి విప్రసంస్కారములు చేయుట.

కం॥ అని విన్నవింప నాంగ, యతఁడాతనిఁ గాంచి నిక్క • మగునిది యని యం
దొనరిన యేడుగృహంబుల, జనులను బిలిపించి యా ప్ర • సంగము తెలిపెన్॥

ఉ॥ వీరికి విప్రసంస్క్రియలు • వేగమ సేయుము వీరు మత్పద
ర్వ్యారచనాదరం బలర • నౌత్కలవిప్రు లనంగ నెగ్గెడన్
జేరు వహింతు రీ నాకపుడు • వీరలె పూజలు సేయుచుంద్రు మ
త్సార కృపానుషక్తి దురి • తంబు లడంగి కృతార్థులయ్యెదర్. ౧౩౮

వ॥ అని నిర్దేశించి తన సమక్షంబున యజ్ఞనారాయణునిచే వారికి విధిదృష్ట
ప్రాయశ్చిత్తాది విధానంబులు నడపించి యుపనీతులం బునీతులం గావించి

బ్రాహ్మణ్యంబిప్పించి వారిచేఁ దత్కన్యకను యజ్ఞనారాయణునకుఁ గన్యాదానంబు చేయించి వివాహమహోత్సవంబు గావించి యింతటినుండి నీకు మాత్ర మీరూపంబుతో గోచరింతు ముందు నితరులకు దార్వర్చారూపంబున దర్శనం బొసంగు చుండెద నని యాదేశించి యాదేవదేవుం డంతర్థానంబు నొందె తదనంతరంబున. ౧౪౨

ఇంద్రద్యుమ్నుఁడు పురీనిర్మాణము సేయించుట.

కం॥ ఆయింద్రద్యుమ్నమహా, నాయకుఁ డప్పుడవి పరిజ • నంబుల చేతన్
చేయించెను నిష్కంటక, తాయత్తము పంచయోజ • నాయామముగన్ ॥ ౧౪౩

కం॥ ఆరమణీయస్థలమున, భూరమణుఁడు గట్టఁ బంచెఁ • బ్రోలొక్కటి నా
నారుచిరసౌధయూథగ, హారాపసరచ్ఛటుప్ప • ధాములఁ బేర్మిన్ ॥ ౧౪౪

కం॥ అందు హరికిఁ బ్రాసాదము, మందరగోపుర విశాల • మండపములు సం
క్రందననిభుఁ డానృపతి య, నిందిత సౌందర్యములుగ • నిర్మించె వెసన్ ॥

కం॥ రాజభవనంబు దివిజ, రాజభవన సన్నిభముగ • రచియించె మహా
తేజుఁ డతఁడు నానాజన, రాజికి ననురూప మందిరములు ఘటించెన్ ॥ ౧౪౬

ఉ॥ అంబరచుంబితుంగ శిఖ • రాగ్రమహామణికుంభయుక్తి సౌ
ధంబులు మేరుభూధరవి • ధంబుహసింప విచిత్రకేతనా
లంబితరత్నకాంతిపట • లంబు దినంబున కొక్కవింత చా
యం బురణింప సాలమున • యంబు గరంబు మనోహరంబుగన్ ॥ ౧౪౭

చ॥ ఎనిమిది దిక్కులన్ బురుజు • లేర్పడి దిక్పతిసంశ్రయంబుల
ట్లనుపమదీప్తిఁ జూప వల • యాచల సన్నిభమైన కోటపెం
పెనయ నగడ్త వారినిధి • యేపున జూప నలోకవైభవా
భినవముగాఁ బురంబు తన • రించె మహీవలయంబు నాఁ గడున్ ॥ ౧౪౮

ఉ॥ ఆపణవీధులందు సుప • దార్థము లన్నియుఁ గొల్లఁగాఁ గనన్
జూపరు లద్దిరా యనఁగ • సొంపు వహింప నవీనరత్నమా
లాపటుదీధితుల్ దివిత • లంబుగ నిండి యలంకరింపఁగా
నాపురిరాజమార్గ ముది • తాద్భుతచిత్తులఁ జేయు నెల్లరన్ ॥ ౧౪౯

కం॥ అప్పు డింద్రద్యుమ్నధరా, ధిపుఁడు రమానాయకోప • దిష్టస్థితి భ
క్తిపరీతుఁ డగుచు జలరా, శ్యుపకంఠగమిష్ణుఁడై మ • హోద్యోగమునన్ ॥

## ఇంద్రద్యుమ్నుఁడు సముద్రమునందల వృక్షముఁ ఛేదించుట

మ॥ చని కాంచెన్ జలరాశిలోపల సముంచత్తుంగ భంగావళీ
పునరభ్యర్ణనిహన్యమానము మహోద్రాఘిష్ఠశాఖాసహ
స్రనితాంతావృతసర్వ దిగ్వలయముం • జంచచ్ఛదోద్భాసి వా
యునిరస్తాంబుధరప్రతానము విశా • లోర్వీరుహోత్తంసమున్ ॥ ౧౫౧

మ॥ కని యావృక్షము భూరితేజమునకున్ • క్ష్మాభర్త యాశ్చర్య మొం
ది నిరూపించి తదీయజాతి యిదిగా • నిర్ణీతి సేయంగ లే
కనుమానించి జనార్దనోక్త మిదియే • యై యుండు నంచున్ దలం ౧౫౨
చి నిశాతోగ్ర పరశ్వథ ప్రహతులం • ఛేదింపఁగా నెంచుచున్ ॥

చ॥ కడు మృదులంబుగాఁ దనరు • స్కంధమునన్ బరశుప్రహార మ
య్యెడ నొనరింపఁగా రుధిర • మేపునఁ జింది మహాప్రవాహమై
జడనిధినీర మంతయును • జయ్యన శోణితరూప మొందఁ జే
యుడు నృపుఁ డేమిచోద్య మని • యూహపడంగ వినాకు నొందగన్ ॥

## ఇంద్రద్యుమ్నునకు విప్రయుగంబు కనుపించుట.

మ॥ కడుదూరంబునఁ దోఁచి రిద్దరు జరా • క్రాంతాకృతుల్ విప్రు ల
య్యెడ భూనాథుఁడు చూచు చుండఁగనె వా • రేతెంచి రచ్చోటికిన్
వెడఁగున్ బోలిక నున్నయన్నరపతిన్ • వీక్షించి నీ వేల యి
క్కడ నున్నాఁడ వి దేమి యూతరు విటుల్ • ఖండించెదో చెప్పుమా ॥

చ॥ అని యడుగంగ భూపతియు • హో మహులార! హరిప్రతీక పూ
జనమున కిందు విగ్రహము • సల్పఁగ మాధవు నాజ్ఞఁ జేసి యి
వ్వననిధి నున్నవృక్షమును • వారక ఘోరపరశ్వథాహతిన్
దుమదుము నంటి రక్త మిటుఁ • దోఁచె ని దేమివిచిత్రమో యనన్ ॥ ౧౫౫

చ॥ ఇరువురియందు నొక్కఁడు స • మిద్ధమహానిధి పల్కె నిట్లు భూ
వర ధరణీజమున్ నరక • వచ్చునె నీ కటు లమ్ము దాని నీ
పరశువు చేత నీద్విజుఁడు • బల్విడిఁ ద్రుంచెడు నంతదాఁక నీ
శరనిధితీరవృక్షముల • చాయ వసించెద మందుఁ బల్కినన్ ॥ ౧౫౬

ఉ॥ వెల్లె యటంచు నయ్యవని • భర్త పరశ్వథ మిచ్చె వాని క
ల్లలనఁ జెట్టునీడలకు • నై చని చూచుచు నుండ వృద్ధుఁడున్

ద్రొల్లఁగ నైచె గ్రొద్దలి ధ • రించి తృణాగ్రములోన భూమిరు
ట్లుల్లజయుక్ మహాద్భుతవి • ధం బని రాజు ప్రశంస సేయఁగన్ ॥ ౧౪౭

తరలము॥ అది గమంగొని మీరు దివ్యుల • టంచు నెంచెద మీ తెరం
గుదితపత్కృప వానతిందు మ • హోన్నతాత్మకులార యాం
దుఁ దగ వేడఁగ నెవ్వరైనను • జోద్యమొందఁగ నేల నీ
మదిఁ దలంచినగోర్కి సేసరు • మాడ్కిఁ జేయుట చాలదే ॥ ౧౪౮

సీ॥ ఈప్రమాను పురికిఁ బ • ట్టంచుక దనుమంచు, నీవృద్ధవిప్రుడే • యేగుదెంచి
నీవు గోరినమాడ్కి • నెరవుగా ప్రతిమలు, గావించు మాటిన • క్కజము గాఁగ
శ్వేతాంగు బలభద్రుఁ • బీతగాత్రిసుభద్ర, నీలదేహుని కృష్ణు • నిగఁ దలంచి
కృతి బ్రహ్మచేతఁ బ్ర • తిష్ఠ చేయింపుము, బౌద్ధావతారుఁ డౌ • పద్మనేత్రుఁ
డందు వసియించి నీసపర్యలుగ్రహించుఁ, బుడమి గలవారి కెల్లను • భోగమోక్ష
దాయకుం డగు నీకు ని • శ్శ్రేయసంబు, నిచ్చునని చెప్పి విప్రుడ • దృశ్యుడయ్యె॥

రాజు వృద్ధవిప్రుని బ్రతిమలు సేయ నియమించుట.

తే॥ అతడు పరమేశ్వరుం డగు • నారయటంచు, దలచి భక్తి నమస్కరించి వం • దన
ము చేసి
వృద్ధ విప్రుని బ్రార్థించి • యుద్ధరిత్రి, సాధువాతని గొనితెచ్చె • నగరమునకు॥

తే॥ పట్టణంబున కరుదెంచి • బలగములను బంచి యాప్రమాను పురికి దె • ప్పించి వృద్ధ
విప్రువర్యుంచి దీని నీ • విద్యకలిమి, మెరయఁ బ్రతిమలు గావింపు • మీయనంగ॥

తే॥ అతఁ డిట్లను దారువు • లాలయమునఁ, జేర్చి తలుపులు మూసి యా • చ్చెంత నరుల
మెలఁగ కుండంగ నియమింప • వలయు నందు, నుండి ప్రతిమలు గావింతు • నొప్పు
మీర ॥ ౧౫౦

కం॥ పని పూర్తి సేయువరకును, ననుఁ బిలువఁగ రాదెవరును • నరవర యావల్
జనుదెంచి విగ్రహములు త, గ నివేదించెదను మీకుఁ • గారవ మొప్పన్ ॥

వ. పని పూర్తి యగులోపల దొందరపడి కవాటంబులు తెరచినను, దత్పరిసరంబున మనుజులు మెలంగినను, మీపూనిక వ్యర్థ మగునని చెప్పిన నంగీకరించి రాజు తదుక్త విధానం బెల్ల ననుసంధించిన నావృద్ధ విప్రుం డాలయాంతర్గతుం డై పని చేయుచుం

డె వెలుపలివారికి దారుకాతిసాది శబ్దంబులు కర్ణగోచరంబు లగుచుండె నిట్లుపాదక దివస పర్యంతంబునుం జరుగ నరనాథుండు కాలవిలంబం బోర్వలేని చిత్తవృత్తి వలని ప్రమాదంబునకు లోనై యొక్క నాడు.

రాజు కోవెలతలుపులు దీయుట.

కం॥ పలుదినము లయ్యె విప్రుఁడు తలుపులుబంధించి లోన • దానుండెడు న
జ్జలజాక్షు ప్రతిమ లెన్నఁడు, సలుపునో యే నెపుడు పూజ • సవశోలుపుదునో ॥

కం॥ పరికింపఁగ "ధరస్త్రశ్య, త్వరితాగతి" యనుటవినమె • తానెన్నటికీ
ధరణీసురుఁడు వెలువడెడినో, వారిప్రతిమలు మాచు టెప్పు • డలవడియెడునో ॥

కం॥ కానిమ్ము చూతు లోపల, దానేమి యొనర్చెడునో కో • ధరణీసురుడటం
చానరపతి ద్వారముదరి, గా సేగి వినంగ నించు • కయు సడి లేమిన్ ॥

కం॥ నిమ్మళ నీ రెత్తినగతి,నిమ్మళముగ నుండె లోన • నిజముగ ద్విజుఁ డిం
డెమ్మెయి నుండెనో లేదో, ప మ్మయ్యె మదిప్పితంబు • వంచన చేసెన్ ॥ ౧౬౮

ఆ॥ ముసలిబాపఁ డేడ • నసదృశస్థితి దారు, ఫులను జెక్కు ప్రతిమ • సలుపు టేడ
కూడు నీళ్లు లేక • నోడక నిన్నాళ్లు, నుసురుతోడఁ గూడి • యుండు టేడ ॥

తే॥ అని వితర్కించి యే మైనఁ • గాని యటంచుఁ,బరిజనులఁ బంచి తలుపులు • దెరువఁజేసి
చూడముది బ్రాహ్మణుఁడుగాన • రాఁడయ్యెంగ,హీనములుమూడుప్రతిమలు • య్యెంటనుండె ॥

ఆ॥ అతివికారరూప • యుతము లై హస్త పా, దావళిమ్మువిక • టాంగము లయి
యున్నవిగ్రహముల • నన్నరపతి చూచి,కడు విషణ్ణుఁ డగుచుఁ • గలవరించె ॥

వికృతవిగ్రహములఁ జూచి రాజు పరితపించుట.

చ॥ అకట యిదేటివిగ్రహము • లచ్యుతుఁ జేయుదు నంచుఁ బూని వం
చకుఁ డగువృద్ధవిప్రుఁ డిటు • సల్పె మహీసురుఁ డేడ శిల్పశ
క్త్యకలన మేడ నం చెరుఁగ • కద్దిర యీగతి మోసపోతి నే
నిఁక హరిమూర్తు లెట్లు విరచింతుఁ బ్రతిష్ఠ యొనర్తు నిర్వ్యడన్ ॥ ౧౭౦

వ॥ "శ్రేయాంసి బహువిఘ్నాని" యను నార్యోక్తి వినమే అస్మత్కారిష్యమాణహరిప్రతిష్ఠావిధానంబున కిట్లు విఘ్నంబు సమకూరె నేమిసేయుదు నని పరితపనంబు సలుపు చున్నంత,

రాజున కాకాశవాణి హరియుద్దేశము దెలుపుట.

చ॥ నరవర చింత నొందకు జనార్దనుఁ డానతి యిట్టి దారమా
వరుని దలంపు గా దనరఁగ వచ్చెను యీదృశరూపధారి యై
ధర వసియింప నెంచె మురదానవభేది విలంబ మేల నీ
వెరవు దలంప కిట్టులనె వే విలుపం దగు నాలయంబునన్ ॥ ౧౭౮

తే॥ అని నభోవాణి పలుకఁగా నాలకించి, హరిదలంపున కన్యథా యగు నెయ్యనుచు
నారడిలి తత్ప్రతిష్ఠకై నీరజాత, గర్భుఁ గొనితేర సత్యలోకమున కరిగె॥

రాజు విగ్రహప్రతిష్ఠ చేయింప బ్రహ్మకొరకు సత్యలోకమున కరుగుట.

వ॥ అట్లరిగి సనకసనందన సనత్సుజాత సనత్కుమార, కశ్యపాత్రి వసిష్ఠ విశ్వామిత్ర జమదగ్ని భరద్వాజాంగిరః పులహపులస్త్య విశ్రవః కణ్వగాలవరైభ్య వరతంతు వాల్మీకి భృగు పరాశర చ్యవనభార్గవాగస్త్య సుతపోవాలఖిల్య వైఖానస మంకిమంకణమాండవ్య దళాదపిప్పలాద శుకశౌనకాద్యనేక మునిగణ పరివేష్ట్యమానుండును, ఋగ్యజుస్సామాథర్వణ వేదంబులును శిక్షాకల్ప నిరుక్త జ్యోతిష ఛందో వ్యాకరణములును, షట్ఛాస్త్రంబులును, పాణినీయ జైమినీయ వైయాసిక కాపిల కాణాదాక్షపాదదర్శనంబులును, నీశకేనకఠప్రశ్నముండక మాండూక్య తైత్తిరీయైతరేయ ఛాందోగ్యబృహదారణ్య హంసపరమహంస కైవల్య శ్వేతాశ్వతరగారుడారుణిక బ్రహ్మనారాయణ మహానారాయణాదిక సహస్రాష్టోత్తర శతోపనిషత్తులును, మనుగౌతమ శంఖలిఖిత పరాశర బృహస్పత్యత్రిబుధ హారీతశాతాతపకణ్వ కాత్యాయన దక్షసంవర్త వసిష్ఠవ్యాసౌశనయాజ్ఞవల్క్య నారదాదిస్మృతులును, బ్రాహ్మపాద్మకూర్మ వరాహవాయు బ్రహ్మవైవర్త భవిష్యోత్తర భాగవత మార్కండేయాగ్నేయ మాత్స్య స్కాంద వైష్ణవ నారదీయ లైంగ వామన గారుడ బ్రహ్మాండంబు లను మహాపురాణంబులు పదునెనిమిదియు, నారసింహసాంబ నందాదిత్య కాళికాద్యుప పురాణంబులును మొదలగు చతుర్దశ విద్యలును, నాకృతులు దాల్చి పార్శ్వంబుల ననువర్తింప నష్టాంగయుక్తంబు లగు మంత్రాలయ హఠాది యోగవిద్యలు దివ్యమూర్తులచే నోలగింప గంగా సరస్వతీ కాళిందీ నర్మదా కృష్ణా గోదావరీ కావేరీ త్యాది మహానదులతో సముద్రుం డొక్కప్రక్క సేవింప భృగుమరీచికశ్యప దక్షపులహ పులస్త్యాది ప్రజాప్రతులు భవిష్య సర్గోపసర్గ వృత్తాంతంబులు నివేదింప, నింద్రాదిలోకపాలు రవసరంబు లెఱింగి కాపన

ధారుణి నై చరింప, నానానిలింపసంతానంబు లాడిగంబు లాచరింప, గంధర్వాప్సర
స్సమూహంబులు నృత్యగీతంబు లాచరింప, సర్వతోముఖచాతుర్యంబున నవధరించుచు
వామాంకంబున వాణీసయై శారదాదేవి ప్రణవవీణం బలికించు సంగీతనాదంబు లా
లించుచు, బరమానంద కందళితాంతరంగుం డై నిండుకొలు వున్న వేల్పుపెద్దం గాంచి
సాష్టాంగ నమస్కారంబు లాచరించి, యవసరంబు వేచి క్షణకాలంబు తాళి యనంత
రంబు మోడ్పుకేలు ఫాలంబునం గీలించి యాద్దేవదేవుని నుద్దేసించి యిట్లనిరి. ౧౭౬

సీ॥ నీవ విధాతవు • నిఖిలనిర్నేతవు, దానేపృశార్థసం • ధాత నీవ
లోకంబులు సృజించి • లోకపాలుర నిర్ణ, యించి తత్పంవిధా • నేచ్ఛ వేద
ములు ప్రసాదించితి • వలఘుమహాత్మకా, లివి నీకుఁ దుల్యుండు • లేఁడు విశ్వ
మందు సురజ్యేష్ఠుఁ • డను పేరు దాల్చెద, పజుఁడవు నీవ వి • శ్వాతిశాయి
గీ॥ నీవ నీయాజ్ఞ లేనిద • తృణము గదల, నేర దేమని నిన్ను వ • ర్ణింప నేర్తు
శారదాదేవి నీసతి • సకలలోక, జనకుఁడవు నీవు దాత వి • శ్వప్రణేత॥ ౧౭౭

ఆ॥ అని నుతించి దేవ • యావధారు నీలశై, లేశుఁ డైన యింద • లేశు నాజ్ఞ
దారువిగ్రహములఁ • దగ వినిర్మించిరి, సంప్రతిష్ఠ నీవు • సలుపవలయు॥ ౧౭౮

రాజునకు బ్రహ్మ హరిప్రతిష్ఠ జరగిన దని చెప్పుట.

కం॥ హరియాన తెచ్చె నీగతి, పరమేష్ఠి ధరిత్రి కీవు • పరతెంచి జగ
ద్గురుఁ డగుమాధవునర్చా, స్వరూపముల సంప్రతిష్ఠ • సలుపుము దేవా॥ ౧౭౯

మ॥ అని ప్రార్థింప దరస్మితాస్యుఁ డయి యం • ద్యబ్జాతగర్భుండు న
జ్జనవాథుం గని నాదులోకమున నిం • ష్కాల మై తోఁచు నీ
యునికిన్ భూస్థలి లక్ష లబ్దములు గా • నొప్పారుఁ గాలంబు పో
యెను నీరాకకు వేచి యుండెదరె లం • క్షీశుఁ బ్రతిష్ఠింపఁగన్॥ ౧౮౦

తే॥ పెక్కువే లేండ్లక్రిందనే • పృథివి సంప్ర, తిష్ఠితునిఁ జేసి రా దేవ • దేవు నెల్ల
నరులు సేవించుచును జగ • న్నాథుఁ డనుచు, భక్తిఁ గీర్తించుచున్నారు •
పార్థివేంద్ర॥ ౧౮౧

కం॥ కలియుగమున బౌద్ధాకృతి, కలితుం డై విష్ణుఁడా జ • గన్నాథునిలో
నిలిచి నిజాశ్రిత కోటికి, సులభంబుగ ముక్తి నిచ్చు • చున్నాఁడు సుమా॥

తే. అట్లు గావున నీ వింక • నరుగుమయ్య, యాజగన్నాథు సేవించి • యభిమతములు
బడసి కైవల్య మొందుము • జనమతీశ, యేను నీతోడ నటకు రా • నేల యింక॥

వ. అని చెప్పిన నిద్రద్యుమ్నుం డధోముఖుండును విషణ్ణచిత్తుండును నై చేయునది లేక తోడనె వసుధాతలంబున కరుదెంచి.

రాజు భూలోకమునకు వచ్చి జగన్నాథుని దర్శించుట.

చ. కనుఁగొనె వర్ణభేదములు • గైకొన కెల్లరు వాసుదేవునిన్
జను వమరం భజించుచుఁ బ్రసాదము గైకొనుచున్ నితాంత పూ
జనలఁ బ్రసన్నుఁ జేయుచు నజస్రము నూరులు మూఁడు నర్వదై
రొనరు నివేదనంబులు సముజ్జ్వలభక్తి నొసర్చుచుండఁగన్॥ ౧౭౪

తే. దేవదేవ జగన్నాథ • దీనరక్ష, నీలశైలేశ కరుణాల • వాల మమ్ముఁ
బ్రోవు మనుచును జను లెల్లఁ • బూజ సేయ, నాత్మసంచితమూర్తుల • నందు
గనియె॥ ౧౭౫

సీ. సంపూర్ణచంద్రికా • చ్ఛాయఁ బ్రకాశించు, బలరాముఁ డొకప్రక్క • పరిఢవిల్లఁ
దప్తకాంచనకాంతి • దర్శనీయాకృతి, నడుమ సుభద్రవి • న్నాణ మొప్ప
సజలవలాహక • శ్యామాంగుఁడై జగ, న్నాయకుం డొకచక్కి • నలువు మీర
కాను చేయించిన • దారువిగ్రహములే, సంప్రతిష్ఠితములై • సకలజనుల

గీ. చేతఁ బూజింపఁ బడుట వీక్షించి యతఁడు, దనకు నట్టిభాగ్యంబు లే • కునికిఁ జేసి
యాజగన్నాథుని నెదుర సాష్టాంగ మొరఁగి, యతివిషణ్ణమనస్కుఁడై • స్తుతి
యొనర్చె॥ ౧౭౬

దండకము.

శ్రీనాథనాథా జగన్నాథ సన్నాథ లక్ష్మీసనాథా సదాధార సద్భక్తమందార మాణిక్యకేయూరహారాదిభూషాభిరామాకృతీ శ్రీపతీ కేశవా మాధవా పుండరీకాక్ష భక్తానుకంపామహాదీక్ష సచ్చిన్మహానంద సద్విగ్రహా శాశ్వతానుగ్రహా శంఖచక్రాబ్జశార్ఙ్గాదిహస్తాగ్రశస్తా నిరస్తాశ్రితాపద్ఘనధ్వాంత నిత్యప్రకాంతా సహస్రార్కసంకాశ భవ్యప్రకాశా రమేశా సురద్వేషినాశా ముకుందా మహానందకందా లసన్నీలాంబుదశ్యామశరీర భవ్యప్రకారా తటిద్వల్లికాచారుసౌవర్ణచేలా సముద్రక్షణోద్వేల కారుణ్యశీలా హృషీకేశ పాపప్రణాశా నృసింహా విపన్నావనాత్యంతరంహా విధూతాంహ నీబొజ్జలో బూడిపండ్లం బలెన్ నల్వ గ్రుడ్డుం బునంటుల్ దగన్ వేనకే

అంతయు నిన్నిట్టివాఁ డంచుఁ గొండాడ నీవైదముల్ పూని లెక్కింప నీయునికి యీ
చంద మంచాడఁ జాలఁబల్కలే జాల వేనెన్న నెవ్వాఁడ నోరేఁడ నశ్లోకములం గణ
నపాఁడ నీపాక్కటం దమ్మిలోఁ బుట్టి వాఁ డెల్లవేల్పుల్ సనం జూడఁగాఁ జాలరో
మాయకాఁడా తొలిన్ మేటి పాఁబల్కలం మాటి మున్నీటిలోఁ దూఁటి
తాటోటురాకాసి నశ్లోకులయ్యం దటాయింపఁగా నోపి బల్పైపనై యేపునన్ వాని
చేర్చాపి తొల్మిన్కులన్ బమ్మ కీవే కదన్ బల్మిఁ దోర్వేల్పులన్ వేల్పులం బాలసం
దర్భంబుఁ ద్రచ్చంగఁ గవ్వంపు బల్గొండకున్ మోపు లేకట్టై నీటన్ మునుంగన్
గదన్ నాఁటి తాఁబేటి వై మాటవే బంగరుంగండ్ల బల్కొండ్లకు రేఁ డుక్కునన్ గ్రక్కు
నన్ నేల యెల్లన్ ఐడెం జుట్టి తాఁ జాకలోఁ బెట్టి మున్నీటిలోఁ దాఁగ వాఁడాఁగ
నై పంది వై క్రందుకన్ వాని మార్పించి యేపారఁగాఁ గోడవై మీరునమ్మన్న
దారం బలెన్ పేబులన్ గుర్చి పై కెత్తవే, దిట్టఁడై పట్టితో నీసు రాపెట్టి యా
చుట్టువాల్గాల్పు లేఁదేంను లేఁదుంటె నీ నిందుఁ జూపింపరా యంచు బల్గంబునన్
న్రేయు నంతన్ దటానన్ బెటాలంబు నీయెల్లయున్ దల్లడిల్లన్ వెనన్ బ్రద్దలై
కంబమురూపైత లూఁగన్ బోగల్ సుంటలున్ జంటలై మింట నంటన్ మిటారిం
చుమిన్ వేఁడివాఁపుల్ మిడుంగుల్ గన్ గ్రుమ్మరింపంగఁ బెన్ బొబ్బలన్ నిబ్బరం
బేది బల్మొమ్మగుద్దుం గనుల్ పల్లటిల్లన్ బడన్ రోసమే రూపు గన్నట్లుగా వాని
సిన్ సింగఁపున్ రూపుతో వచ్చి బల్మిన్నక్కలో హెచ్చఁగాఁ గ్రచ్చరన్ బూని రా
కాసిమన్నీని వేగోరులం జీరవే మేన వేఁగన్నులం దాల్చు నపాపదుమానిట్టి పోరం
జెరం బెట్టి దిట్టంబునన్ ముజ్జగంబుల్ భీదాయించి తానేలుమన్నట్టి తోల్వేల్పు రేనిన్
గనన్ బొట్టికుఱ్ఱండ వై పట్టగోఁచిన్ మెడన్ జన్నిదంబున్ బెడంగొప్ప గొడ్గుం
బడెం బూని లేవడ్డు వేసంబునన్ జాని మూడంజ లీ నేల యిమ్మంచొగిన్ వేఁడి మూ
డంజలన్ ముజ్జగంబుల్ దగంగొల్చి యాచ్యాగఫున్ సోఁకుమన్నీ నదుంగంటఁగన్
దొర్కకవే మొక్కలంపున్ ధరామండలాఖండలశ్కార్తవీర్యార్జునస్ఫూర్జదూర్జస్వ
లోద్వేలబాహాసహస్రాటవీచ్ఛేద నోద్యత్కుఠార స్ఫురద్ఘోరధారాదురాలోక నమ్మ
కృరిచారాతివిచ్ఛిన్నరాజన్యమూర్ధన్యకంఠప్రణాళస్రవస్పంచదస్రప్రవాహప్రక్లిప్త ప్రా
చాపాదితాంచన్నివాపాంజ విన్యాసపంక్లృప్తతృప్తిస్ఫురత్పితౌఘసాహిత్యకృతస్వర్గ మా
ర్గీయ సోపానభూకృత్రిమూర్ధప్రకాండ ప్రతిన్యాసకృత్ప్రశౌర్యప్రభావాండ మా
హాజ్ఞగర్భాండభాండుండ వై జామదగ్న్యభవ్వవాయోధిపోముండ వై మున్నురాముండ

కై యుండవే తండ్రిసత్యంబు పాలింప భూపుత్రిసౌమిత్రియుక్ వెంటరా గొంటు రాజాని రామన్నృపుండైన యా దండకారణ్యవీథిన్ ద్విపస్థాద్యసంచారివై చేరి వేడ న్మునీంద్రాదిరాచారులన్ గావఁగా నెంచి చండన్నిశాతాస్త్రధారాప్రవర్షంబులీలం బరగించి మాద్యత్త్రిశీర్షాదిరాత్రించరవ్రాతమున్ గూల్చి యాభ్రాతృవిద్వేషి యా వాలి నస్తా మితుం జేసి శాగ్రత్కృపాసక్తి సుగ్రీవు సద్గ్రీవుఁ గావించి కిష్కింధ యేలించి మున్నీటిపై రాలు దేలించి శాఖామృగానీకినిం దెచ్చి యా లంకపై దండు వెట్టించి పౌలస్త్య సభ్రాతృపుత్రాదిసామాత్యబంధు ప్రకాండంబు గాఁ ద్రుంచి యా కైకసీభూ కనీయున్ దయాయుక్తి లంకాధిపుం జేసి యుర్వీతనూజాతతోఁ బ్రీతి సేవించి సాకేతనాథుండవై సర్వలోకాభిరాముండవై నీ నవామంబు సంసారవారాశి సంతారకం బై విరాజిల్లఁగాఁ జేయునే యాదవేంద్రాన్వయం బందు వద్దేవకీగర్భవారాశిం బూర్ణచంద్రుండవై సాంద్రనందాత్మజా దేహచ్ఛలిన్ దోఁచి సంకర్షణాఖ్యున్ వినీలాంబురుట్ చారుశరీరరోచిష్ణులన్ గృష్ణనామంబునన్ దాల్చి కంసాది దుష్టాసురశ్రేణి మర్దింపవే దుర్గమత్యంబర క్ష్మాతలోల్లాసితన్ మించవే నీస్వభావం బనిర్దేశ్య మోదేవ నిత్యంబునున్ నిర్గుణంబున్ నిరాలంబనంబున్ నిర్వికారంబు నిష్కళ్మషంబున్ నిరూపాఖ్యంబు నిర్ద్వంద్వమున్ నిర్విశేషంబు శుద్ధంబు బుద్ధం బనాద్యంత మత్యంతకానందకందం బనిర్వాచ్య మేకం బనాలోక్య మస్పృశ్య మప్రాకృతం బద్వితీయంబు నౌ వెల్గు నీవే త్రయీమూర్ధ్న మార్గంబునన్ బ్రాగ్వమానీస్వరూపంబు దీపంబునుం బోలె వాఙ్మానసాతీతచక్రపీఠాంతరాలక్ష్యలక్ష్యంబు గాఁగన్ మహాయోగులీక్షింతు రో దేవదేవా కృపాదృష్టి నీక్షించి రక్షింపవే మ్రొక్కెదన్ నా మొ రాలింపవే సర్వలోకైకనాథా జగన్నాథదేవా నమస్తే నమస్తే నమః

చ॥ అని వినుతించి దేవ యొకఁటా నను మోసము సేయ నెంచుటల్
చను నె భవదుక్తమార్గమున • సాగ సగర్భునిఁ దెర నేగఁగా
నను విడనాడి వేర గుణ•నంబుల చేతఁ బ్రతిష్ఠఁ జేరఁగన్
జను నె ముకుంద నిన్ను మది • నమ్మిన యందునకున్ ఫలం బిదా? ౧౮౯

సీ॥ అకట యింద్రద్యుమ్నుఁ • డాలయాదులు గట్టి, దేవుని యందుఁ బ్రతిష్ఠ సేయఁ
గాలఁ దయ్యె నటంచు • జను లాడు నపనింద, భరియింపఁ జాల నో•పరమపురుష

పాసఁగ నన్నము వెట్టం భుజియింపఁ జాలని, వానికైవడి రిత్తవాఁడ నైతి
జన్మ మింకేల యోజగదీశ నీపాద, సన్నిధి దేహ విసర్జనంబు

గీ॥ సలుపుదునటంచు భూరివిషణ్ణచిత్తుఁ, డగుచు గళ మొత్తరింపఁగానలఘుపరశు
వెత్తి వేసికొనంగ నుంకించి యున్న, యమ్మహారాజు సాహసం బవధరించి॥

చ॥ వనరుహలోచనుండు బలవంతము సెల్లగ మానుమాను మో
జనవర యేటికీ తెగని సాహస మారఁగు మైశ్వర్యభావి యా
పనియటులాగునే తెగనిపట్టిది యేటికి యొవ్వరెట్లు చే
సిన భవదీయకర్తృతకుఁ జెందునె భంగము దెన్నిభంగులన్॥ ౧౯౧

తే॥ కర్తవును గారయితవు నిక్కముగ నీవె, మత్ప్రతిష్ఠకు నీపేరు మారఁగలదె
ధర్మకర్తవు నీవె సత్యముగ మాకు, సంశయం బేల నిందుకు జనవరేణ్య॥

వ॥ నృపాలా నీ కిందు సందియంబు వదల దేని నీపేర వేరుగ మండపాలయంబులు నిర్మింపుము, ప్రతివత్సరంబు నాషాఢశుద్ధపూర్ణిమ వచ్చుటకు విచ్చేసి బ్రహ్మోత్సవం బచ్చట నవధరించి యందుఁ బదిదినంబులు నివసించెద మప్పుడు మమ్ము సేవించినవారిని సంవత్సరంబు నిజతెగక సేవించినఫలం బగు నిది సత్య మని యాశ్వాసించి యందునకుఁ బూర్ణంబుగఁ బరితుష్టచిత్తుండు గా కున్క యెరింగి మరల నిట్లనియె.

తే॥ భూతలాధీశ కలి నవధూత వగుచు, నీవుజన్మింపఁ గల వప్డు నిశ్చయముగ
మత్కళాదారురూప విగ్రహ మమర, నిలస్థలాంతరమునన న్నునిలుపఁ గలవు॥

వ॥ అందు మత్కళావేశంబు గావించి జగన్నాథాఖ్య వహించి భక్తజనానుగ్రహంబు సలుపఁ గలవాఁడఁ గడచినపనికిఁ జింత సేయకుమని నిర్దేశించిన నింద్రద్యుమ్నుఁడు కొండొకదెరి యమ్మురారిచరణారవిందంబులకు సాష్టాంగ మాచరించి తదుక్తమార్గంబున నూతనమండపాలయంబులు గట్టించె నందు భగవంతుం డనువత్సరంబును బదిదినంబులు నివసించు చుండు నని చెప్పుటయు. ౧౯౫

ఆశ్వాసము.

శా॥ ద్రాగుత్సారిత భక్తసంచయ విపత్ప్రస్తావనిస్తావక
ద్వ్యగ్రింద్రాంచితలక్ష్యచిన్మయిపరవ్యోమాంతరాస్తోకతే
జోగణ్యాకృతి సారసారసభవస్తోత్రార్హచారిత్ర శ్రీ
హ్రీగర్భ్యాన్వితవారు సూర్యపుర విఖ్యాతజిష్ణుధిష్ణ్యశ్రియా॥ ౧౯౬

కం॥ భీషణతరవిక్రమ ఖర, దూషణముర్వారగర్వ • దూనదనుజ
ప్లోషణబాణధురీణ వి, భీషణరాజ్యప్రదాన • విద్యాధిపా॥

మాలిని॥ సకల సుగుణజాలా • సాధుసంత్రాణశీలా
ముకురనిభకపోలా • మోక్షసామ్రాజ్యమూలా
వికటదనుజకాలా • విస్ఫురత్కీర్తిమాలా
సుకృతచయవిశాలా • సూరిలోకానుకూలా॥ ౧౯౨

గద్య.

ఇది శ్రీమద్వ్యాసకవి కృపాకటాక్ష పరివర్ధిత సహజసారస్వత
సమ్పాదిత ప్రబంధకవిపంచాననబిరుదాభిరామ విశ్వామి
త్ర బ్రహ్మర్షి సంప్రదాయజని నందగిరిపంక్తిపావ
నసహజ సౌహార్దమహోదయ సాంబ
శివవేంకటప్పయాఖ్యకవి లలామ
వినిర్మితంబగు శివవేంకటే
య గ్రంథమాలయాం
ద్వితీయపుష్ప
జగన్నాథీయ
మహాప్రబంధ
సంపద్వితీ
యాశ్వా
సము

# జగన్నాథీయము.

## తృతీయాశ్వాసము.

—:0:—

కం॥ శ్రీమత్పార్థపురోత్తమ, ధామా రవికోటిధామ • దళితనిశాట
స్తోమా సమధికసద్గుణ, సీమాసంపూర్ణకామ • సీతారామా॥ ౧

వ॥ సూతుండు శౌనకాదుల కిట్లని చెప్పె నప్పగిది నారాయణశర్మ శ్రీజగన్నాథస్వామిచేఁ బ్రదత్తవరుం డైన యనంతరంబునఁ గొంతకాలంబునకు. ౨

కనకాకరపురవర్ణనము.

కం॥ అరిగెం గృతత్రేతాద్యా, పరములు కలియుగము సొచ్చె • బల మరి ధర్మా
చరణము లోపించుటచే, నరులకు నజ్ఞానతమము • నగ్ బోధ మరల్॥ 3

తే॥ దురితభూయిష్ఠమైనయుత్తరిన బోధ, లిద్ధశ్యాదయుల నరుల సముద్ధరింపఁ
బరమకరుణాస్వభావుఁ డోంకారిధృతావ, తారుఁ డగుటకు ననువగునంతరి ఘటిల్లె॥

వ॥ అట్టిసమయంబున.

సీ॥ కల దోకపట్టణం బవని • కాంతకుఁ బాపటబొట్టు నాఁగ ను
జ్జ్వలతరసంపదాకరము • బంధురధర్మచరిష్ణుమానవా
కలితము పూర్వవారియుప • కంఠమునన్ గనకాలవాల మన్
నల వగుపేరు సార్థక మెయి • నర్వఁగ నయ్యెలకాపురం బనన్॥ ౪

ఉ॥ వేధ జడస్వభావమును • వ్యర్థతయున్ బయికొన్న సర్గసం
పాదన యోరకారలుగఁ • పల్మరు సేయువిధాతచెయ్వులం
గా దని వేదశాస్త్రముల • కల్మి సమంచితకార్యదక్షతా
సాదరచిత్తులైనచతు • రాస్యులు బాడబు లుందు రచ్చటన్॥ ౫

ఉ॥ ధాత లిఖించినట్టిలిఖి • తంబులు చెల్లును వానితోడ నే
భూతలమందు బుద్ధిపరి • పూర్ణత వచ్చటిరాజకార్య వి
జ్ఞాత లమాత్యశేఖరులు • క్ష్మాసురు లోపిక వ్రాయువ్రాఁత లో
కితమయాఖకారము నహింపక మించు జను ల్గణింపఁగన్॥ ౬

మ॥ అపరాదోర్ధతటిల్లతావిలసితభూ • యస్సర్వతోవ్యాప్తిఁ జే
విపులాలోకనభీకరంబుగఁ దగన్ • వెల్గొందుకూరాగ్రహా
స్త్రపరిద్యోతితమండలాగ్రగతి కెం • చక్ దారిఁ జూపంగఁ దా
విపులామాత్య సమగ్రబుద్ధి కలనా • నిస్తంద్రచాతుర్యముల్ ॥ ౯

చ॥ కడువడిఁ గా మిడుంగురులు • గ్రమ్మి కనల్ మిరుమిట్లు గొంచఁ బైఁ
బడి నెడ లేనికూరకర • వాలహతిన్ గికురింప వచ్చెఁ గా
కడకెడు నీతిసారమున • నడ్డము లేని ప్రయోగవైఖరిన్
మడిమలు ద్రొక్కి వచ్చెదు న • మాత్యుని ప్రజ్ఞకు డాఁగ వచ్చునే॥ ౧౦

చ॥ అదిమి సమస్తవైరివసు • ధాధిపులన్ గడ కొత్తి రాజసం
పద లాగిఁ గ్రొల్లువారు గరి • మన్ ఘనరాజ్యవిభూతి నిల్పఁ గాఁ
జదు రగురాజు బాహుబల • సైన్యబలంబులు గావు కారణం
బుదయాదమాత్యమంత్రిబల • యుక్తిబలంబులు గాక యెయ్యెడన్ ॥ ౧౧

చ॥ అవనివిభుల్ సగౌరవస • మంచదమాత్యపదంబులందు ని
ల్పవిపులధీచమత్కృతులు • ప్రస్తుతి కెక్కి తదీయరాజ్యవై
భవము నుదాత్తభంగిఁ బరి • పాలనఁ జేసి జగన్నుతప్రభా
వవిపులకీర్తులన్ గనిన • భవ్యులు గారె నియోగిభూసురుల్ ॥ ౧౨

లింగరాజు చరిత్రము.

ఉ॥ అట్టినియోగివంశకమ • లాకరభాస్కరులై సుకీర్తిఁ జేఁ
బట్టి హరీతమౌనివరు • పావనగోత్రభవుల్ వసింతు ర
ప్పట్టణమందు వారల న • భంగురధీవిభవోజ్జ్వలుం డనన్
గట్టిగ భూమిభృత్సభల • ఖ్యాతి వహించెను లింగరా జనన్ ॥ ౧౩

కం॥ ఆలింగామాత్యవరుఁడు, భూలోకబృహస్పతి యనఁ • బొగడికఁ గని భూ
పాలాగ్రసరుఁడు మధ్వమ,తాలంకారుండు మెచ్చ • నలరెం జాలన్ ॥ ౧౪

ఉ॥ లింగనికీర్తిసంపద స • లింగనిషిద్ధునివామదేవమా
లింగని [illegible]కాంబరుమా • లింగని నీలకళాంకితున్ దిరా
లింగని ప్రాంతసంచరద • లింగని తెల్లనికమ్మఁబన్నగా
లింగని చందనద్రుమపటా • లింగని పల్మరు నీసడించెడున్ ॥ ౧౫

తే॥ అతనియిల్లాలు సద్గుణో•న్నతికి మేలు, పాటి యనఁ జాలు సావిత్రిలో•చనాదియోలు
పున్నెములఁ బ్రోలు గనికరం•బునకుఁ జాలు, నలరుఁబోయాలు తలఁబంతి•యనఁగఁ జాలు

కం॥ పౌలోమియు నింద్రుఁడుఁ గమ, లాలయయును హరియు శైల•జావలిభృద్వ్యం
గాలంకారయు శివుఁడును, బోలఁగ దంపతులు దగిరి•పూర్వప్రీతిన్ ॥ ౧౭

ఉ॥ పూవును దావిపోలెఁ గడుఁ • బొందిక నైకనువారు మెచ్చ న
ప్పావనశీలు రెండు నెడఁ•బాయనికూరిమి మన్న నుండి రొం
డేవిధమందునన్ గొఱఁత • యించుక లేక మెలంగుచుండఁగా
దేవ జనించె నంత సుత•హీనత చే నటమీఁద వారికిన్ ॥ ౧౮

ఉ॥ కోమలలీలఁ బల్కు నెల•కోయిల గ్రిమ్మరఁ జాలనట్టి కొ
మ్మామిడితోఁట చారుసుమ•మాసముదంచిత పూర్ణచంద్రిమ
శ్రీ మెఱయింప లేనినిశ • చెన్నగు గ్రొన్న పికంపుముద్దులన్
జేరిమడిసూపు పుత్రకుఁడు • దిమ్మర లేనిగృహంబు నొక్కటే॥ ౧౯

ఉ॥ జిలుగు మెఱుంగువెన్నెలలు • చిల్కుచుఁ గుల్కు నలంతినవ్వు ప
న్నోలకలఁ బర్వఁ గ్రమ్మకొన•ముంగురు లేక కలంకపోకఁ గా
జిలిబిలిముద్దుపల్కుసుధఁ • జిల్కుసుతానన పార్వణేందు మం
డలమును జూడ కబ్బ గన•నాగ్రహి జన్మఫలాప్తి యెయ్యెడన్ ॥ ౨౦

సీ॥ తినరుమాధుర్య మెం•తయుఁగల్గి మెచ్చఁగాం, చియుఁ బండుపండని•చెఱకుబెరుకు
సకలదిక్కులు నిండు•సౌరభం బిడుపూవు, దగఁ గాయ గాయని•మొగలిపొగులు
సంతతామోదని•స్యందమయ్యును బీజ, మహిమఁ గాంచనివిరి•మల్లెయెల్ల
మహితసజ్జనసహా•మిత మయ్యు సత్ఫలో, త్సవము నొందఁగ లేని•లవలితవలి
గీ॥ సతతవాహావి షైశ్వర్య•సహితమగుచుఁ, దనరుకాపుర మొవరియుఁ•దనయుముద్దు
మోముఁగన లేనిగృహమే మెతి•గీముగోము, తలఁచిచూడంగ నెందు వ్య•ర్థములు గావె॥

లింగరాజు సంతానప్రాప్తికై చింతించుట.

తే॥ అట్లు గావున సంసార • మనెడువృక్ష, మునకు ఫలరూప మైనట్టి•పుత్రజనన
సిద్ధి లేమికి మిక్కిలి • చింత నొంది, యెలమి దొరఁగఁగ నద్దంప•తులు గడంగి॥

చ॥ వ్రతములు పెక్కు చేసిరి స•పర్యలు భూసురకోటికిన్ సమం
చితగతి నాచరించిరి వి•శేషవిధంబుల తీర్థసేవ లా

ద్యుతి కొనరించి కీడితచరిత్రులఁ బెద్దల నాశ్రయించి రీ
స్థితగతి దానధర్మములు పెక్కు లొనర్చిరి పూని దంపతుల్ ॥ ౨౩

కం॥ వన మెల్ల బత్తిరియు నెం, దిన గలరా యెల్ల దేవుఁ డుంగ వారలు నో
చిన నోము లేమి చెప్పుదుఁ, దనరారఁగ మావిత్రాను ధావితమతులై ॥

తే॥ వినిగి వేసారి యిట్టు లవ్విప్రదంపతులు చిరం బహుకాలముఁ ద్రోచి యెట్టు
లేని నాత్రితవితతిరంతింపఁ గర్మ, నిజము పురుషోత్తముఁ డె యని నిశ్చయించి॥

కం॥ కలియుగమందు మానవవి తానును నెల్ల నుపగ్రదుష్కృతా
కలన మడంచి తత్ప్కలకాంక్షిత సిద్ధులొసంగ బ్రోవఁగాఁ
దలఁచి ధృతావతారుఁ డయి ధారుణి నీలగిరీంద్ర శృంగమం
దలమి వసించె సర్వజగదీశ్వరుఁ డా పురుషోత్తముం డొగిన్ ॥ ౨౬

వసంతతిలక

అర్చావతార కలితుం డగు వాసుదేవున్
జర్చించి కొల్చిన నరుల్ సకలార్థసిద్ధుల్
వర్చోయశోవిభవముల్ ప్రబలన్ సుసుతుల్
నర్చానువృత్తి లకు ముక్ జరయింతు రుర్విన్ ॥ ౨౭

చ॥ అనుచుఁ బురాణసూక్తములు నందు వినంబడ నాలకించి త
మ్మునసిన దుష్కృతంబు లెడలించి యభీష్టత సిద్ధి సేయఁగా
ననుపమనీలశైలశిఖరాగ్రనివిష్టుఁడు వాసుదేవుఁడే
ఘనుఁ డగు వేల్పటంచు మది గాఢతరం బగు నిశ్చయంబునన్ ॥ ౨౮

జగన్నాథుని రాజదంపతులు గొలుచుట.

వసంతతిలక.

ఆవిప్రదంపతులు శ్రీహరి నీలశైలా, గ్రావాసుఁ జక్రధరు నత్యనురక్తి మీరన్
సేవింపఁగాఁ దివిరి చెచ్చెర వేగి రాల, శ్రీవల్లభాఢ్యపురికిన్ జిరభక్తితోడన్

మ॥ పురికా దంపతు లేగి నీలమధరంబుం జూచి తత్క్షేత్ర ని
ర్భరకళ్యాణ ఫలంబు నాఁ దనరు నింద్రద్యుమ్న కాసార వా
పరిషిక్తాంగకులై సమస్త దురిత ప్రధ్వంసకుం డైన శ్రీ
హరి దర్శించి కృతార్థచిత్తు లయి రత్యంతప్రమోదంబునన్ ॥ 30

తరలము॥ హలధరుం డొకచక్కటిఁ బూర్ణశశాంకబింబము కైవడిన్
వెలయునీలనలాహకద్యుతి వెల్గు కృష్ణుఁ డొకొక్కడున్
మెలఁగఁ గారు మెరుంగుపోలిక మించుమధ్యసుభద్ర తా
నలరఁ గన్గొని దృక్ప్రియుక్తి కృతార్థతన్ గన ద్రొయ్యకున్॥ 3౧

బంగారము.

ఓ జగన్నాథ భుజంగశయనుఁడవై, సొంపుఁగనుదైవమొక్కటఁ గలిగి జలశాయనుం డఖిలజగములను గలిగింప, సంరక్షకుండ వయి సతతము నీవు పాలించుకర్త వయి పరమకృపాళుఁ డనుచుఁ, బ్రస్తుతి నొందుచుం బరమేశ యెపుడు మాబోఁటిదీనతతి మనంబ్రోచుచున్నావు, మానమస్కృతులుగొనుము మన్నించి దేవ॥

ఉత్సాహ

అనుచు నిన్ను వేడుచుంటి మఖిలలోకరక్షకా
వినుము నీలశైలవాస విన్నపంబు మాకు నీ
కనికరంబుకంటె నిక్క గలదె యెందు నీదు ప
ద్వనజయుగము శరణ మనుచు వచ్చినార మీశ్వరా॥ 33

వెండి

మాపాలికి నీసత్కృప మారివర్షింగ కదనె పరాత్పరుఁడవునీవెగదా జగములు
నీవలననె విలసిల్లును నీలోపల వెలుపలను, నిండి యుండుదుగదా నిక్కముగను
వాసుదేవాఖ్య నీకొప్పెను వాసవాద్యమరవినుత, యీ జగన్నాథాఖ్య యిట్లనీకు
నెల్లజగంబులు నేలుట హేతువుగాఁగలిగెఁ జామీ యెన్నంగఁదరమె యాకేశ నిన్ను
గీ॥ శ్రుతిశిరోవీథులందు నీవే ప్పెరుంగ, రాదు బ్రహ్మాదులకు నీ తెరంగు లేదు
నీకు సములును నధికు లెన్నినను లేరు, నీవ పరమేశ్వరుండవు దేవదేవ॥ 3౪

పంచచామరము

చరాచరాఖిల ప్రపంచసర్గరక్షణక్రియా
పరాయణాత్మ శక్తియుక్త భవ్యకీర్తిసంశ్రయా
నిరీశ నిర్వికార నిత్య నిర్వికల్పవైభవా
పరాత్పరా పరబ్రహ్మాత్మ భక్తపాలనోత్సవా॥ 3౫

క॥ అని పెక్కుగతుల వారలు, వినుతించి నిజేష్టసిద్ధి నెస నగుటకు న

యుత్సవము జగన్నాథునిఁ జెం, తన చేయుచుఁ దపము సేయఁ • దలఁచి నియతుఁడై॥

సీ॥ అచట నింద్రద్యుమ్న • మనియెడు సరసుతీ,రమున బోధిద్రుమా • గ్రమున నిల్చి
తత్తీర్థమున కృత • స్నానుఁడై యిరుప్రొద్దు, నా జగన్నాథు న • త్యంతభక్తి
నారాధనము చేసి - యా దేవుని ప్రసాద, మర్థి భుజించి య • న్యంబు మరచి
తన్నామమంత్రంబు • తద్దయు నిష్ఠతో జపియించుచును మని • శ్చయమనస్కు
ఆ॥ లగుచు రేల్పవల్లు • వాతపశీతాది, బాధ లెల్ల మరచి • పరమనియతి
మెరయఁ జూచువార • లరుదిది యన గాఢ, తపము సలిపి రద్భు • తముగ వారు॥

వ॥ ఇవ్విధంబున నవ్విప్రదంపతులు తపోనియతిం బ్రవర్తించుచున్న
సమయంబున. ౩౯

శరదృతువర్ణనము.

కం॥ ఒనరిన ఘనోపరోధము, చనఁ బంక మడంగి దిశలు • సరసములుగ రా
జనుపమకాంతి వెలుఁగంగఁ, జనుదెంచె శరదృతు వటఁ బ్ర • సన్నంబగుచున్

చ॥ అరయఁగ నెంత జీవనదు • లందు ఘనుల్ ప్రొగడొందుచున్న బం
ధురపను సంప్రచారముల • తో నటు రాజు వెలుఁగఁ జొచ్చినన్
బోరిపోరి నిల్చి వెల్లనయి • బోవరె తా రవలంబహీనతన్
జారసిన వారిచందములు • పోలపలంచిన నిట్టివే కదా॥

కం॥ ఘనులయిన నేమి మరణే, పనదాతలై యున్న నేమి • బహుమాన్యతగా
ష్మిన వారిచెలిమిఁ బంకం, బెనసెను భువిరాజు దాని • నెడలించె నడిన్॥ ౪౦

తే॥ తమవిభుండు దక్షిణాసక్తిం • దవిలియుండ, రక్తియుగుచుండఁ దమశత్రు • రాజు సద్వ
నూజ్జ్వలతనుత్తరస్థితి • ననికిఁ గుందు, కరణి హైన్యంబు ఘటియించె • గమలములకు॥

చ॥ వితతసితాభ్రఖండపరి • వేష్టిత మై గగనాంగణంబు శో
భిత మగుచున్ ధరిత్రియును • విస్ఫుటకాశసుపుష్పకాశ భా
సిత మగుచున్ నభోనుకృతి • దెల్పెఁ దొరెన్ గువలప్రకాండ సం
గతతటినీప్రతానము వి • కస్వరలీలఁ దనర్చెఁ దద్గతిన్॥ ౪౩

చ॥ ఉదయము నొంది పుష్కర ప • దోద్గతిఁ గైకొని చారుతారకా
పదమునఁ గుంభసంభవుఁడు • భాసిలె దద్విమలాంబుసంగతిన్

బొదలి సపంక దిగ్గజల • పూరము గ్రక్కఁ గతకానువకిప్పై
నొదవిన కైవడిన్ విరిగి • యొప్పె వినిర్మలతాసమున్నతిన్ ౪౪

తే॥ ఘటభవాయోగ మొదవఁ బంకంబడంగి, మహితమైలోఁ జెజలము నైర్మల్యభంగి
సాధుసంగతిఁ బంకప్రసక్తి తొలఁగి, విమల మగునంతరంగము • విధముగలిగి॥

రాజునకు జగన్నాథుండు వరంబొసంగుట.

చ॥ పొలుపగునచ్ఛదీధితులు • పొంగ నభోంగణమందు నిండుఁ జిం
పలరఁగఁ బొంగి నింగి నొర • యంగఁ దరంగము లుల్లసిల్లు న
క్కలశపయోధిఁ గూర్కుడలి • కంజగళాత్ముఁడు పాపసిజ్జపై
వెలయఁగ నావులించి కను • విచ్చి సముద్ధతుఁ డయ్యె నొయ్యనన్ ౪౫

చ॥ మెలకువ నొంది నిష్ఠకలి • మిక్ జనమీఁద మనంబు నిల్పి లో
నలయక నేకచిత్తత న • హర్నిశముల్ దపమాచరించు న
య్యలఘుల విప్రదంపతుల • నాత్మఁ దలంచి తదీయ వాంఛితా
కలనము సిద్ధిసేయఁ గృపఁ • గైకొని యా కమలావిభుం డొగిన్ ౪౬

చ॥ తలఁ పఖిలంబు భక్తిభరి • తంబుగ శ్రీహరిపాదపద్మ సం
కలితము చేసి భూసుర శి • ఖామణి యాత్మమనోరథంబు స
త్ఫలదము సేయవే యనుచుఁ • బ్రార్థన సేయుచుఁ గూర్కు నొందఁగాఁ
గల నొకనాఁడు గన్పడి జ • గత్పతి యిట్లను సుప్రసన్నుఁ డై॥ ౪౭

ఉ॥ మెచ్చితి నీదుభక్తికి స • మీహితవాంఛితసిద్ధి నీకు నే
నిచ్చితి నింక నీకు జని • యించుఁ దనూజుఁ డొకండు మత్ప్రసా
దోచ్చయపాత్రుఁ డాపరగు • నోర్వ్యలుచే భవదీయవంశమం
దొచ్చెము లేనికీర్తి విభ • వోన్నతిఁ గల్గు మదీయ సత్కృపన్ ౪౮

తే॥ అనుచు వరమిచ్చి యా దేవుఁ డంతమరిఁగి, పోవ మేల్కాంచి కలఁ తె నాథమానురుండు (?)
కన్న కలచంద మెల్లఁ దాఁ గాంక్ష మగుఁగ, వనసతికిఁ దెల్పి సంప్రమోదంబులోఁ డ॥ (?)

వ॥ ఇవ్విధంబున లబ్ధవరం డై యవ్విప్రముఖుం డంత వేగ మేల్కాని కాల్యకృ
త్యంబులు నిర్వర్తించి శ్రీజగన్నాథునిఁ బూజించి తత్ప్రసాదంబు స్వీకరించి ప్రమోద
మానమానసంబున నిజగృహంబున కరుదెంచె నంతరంబ. ౫౦

## వరపుత్రోదయము.

కం॥ కతిపయదినముల కాతని, సతికిని నెలదప్పె నడలు • జడనుబడిరొ ను
న్నతిఁ గాంచె నోకిలింతలు, పితరుచులన్ జెక్కు లలరెఁ • జిట్టుములొదవెన్ ॥

మ॥ గిరులన్ గ్రొమ్మోయి లత్తమిల్లె బయులన్ • గేశ్రీ ఘ్నబ్బుచున్ నల్లఁబా
చరుదైతోఁచె నవేందుమండలము•పై నాపక్వచంచన్మధూ
కరుడు ల్గ్రిమ్మెఁ దరంగభంగికలసో•కన్ డాఁగె వేర్పాటు ల
త్తరుణీరత్న మపూర్వడాన్పదరమో•త్కర్షంబు దా నొందుటన్ ॥ ౫౩

మ॥ పలుకంబారెను జెక్కుదోయి నడలన్ • బాటిల్లె మాంద్యంబుఁ గ్రొ
న్నలు పొప్పారెను జూచుకంబు లనుమోందన్ గాను నానాటవ
ర్ధిగె నాస్యంబున సుప్పతిల్లఁ దొడఁగెన్ • మృద్గంధమున్ జెయ్యలం
దలతల్ దోఁచెను గర్భభారభరయై • యబ్జాక్షి రాజిల్లఁగన్ ॥ ౫౪

మ॥ సురలన్ బిల్వఁగఁ జూచు హవ్యములకున్ • సోమంబుఁ ద్రావింపఁ గాఁ
బరితోషంబు వహించుఁ జక్రిధరునిన్ • భావించి చంచత్తపో
భరమున్ బూనఁ దలంచుఁ గోవెల రచింపన్ శ్రీజగన్నాథు ని
ల్వ రహిం గాంచు నెలంత గర్భగతడింభప్రాభవాయత్తయై ॥ ౫౫

కం॥ తిమ్మన గురుసంబంధం, బెనయఁగఁ బ్రిపడష్టరీషణ్గృహములఁ బొపుల్
జెనఁగొన దోషరహిత మగు, చును సుఫలప్రమైనయొక్క • శుభలగ్నమునన్ ॥

శా॥ కర్మస్థానమునందుఁ జంద్రబుధశుక్రద్వాదశాత్ముల్ లస
చ్ఛర్మాపాదకులై వసింప శిఖి చం•చద్ధర్మసంయుక్తుఁడై
నిర్మోహద్ధవిబోధకారణము సం•ధింపంగ నానావిహా
కర్మందిప్రవరుల్ నుతింపఁ బరమో•త్కర్షాఢ్యకాలంబునన్ ॥ ౫౬

కం॥ అలింగరాజునకు సుగు, ణాలంకారుండు గలిగె • నాత్మజుఁడు ముదు
ద్వేలాబ్ధి మునిఁగి పితవి, ప్రాళికి నభిమతధనంబు • లర్థి నొసంగెన్ ॥ ౫౭

కం॥ పురుడు డీశినపుర కయ్యం, బురుదాసనుఁ డనుచు జనులు • నొగడఁగ వికచాం
బురుహాలోకను కరుణం, బురుడేగఁగ జాతకర్మ•ములు గావించెన్ ॥ ౫౮

కం॥ ధీరాగ్రసరుఁడు శ్రీమ, న్నారాయణుకరుణఁ దనకు • నందనుఁడు గుణో
దారుండు కలిగె ననుచును, నారాయణుఁడనుచు నపుడు • నామ మొనర్చెన్ ॥

రాజపుత్రుం డగు నారాయణుండు తపంబొనర్చుట.

కం॥ అడరెడుపూర్వదశంబునఁ, బడమటిదెసఁ దోఁచి క్రమతఁ బ్రబలతఁ గను న
య్యుడుపతికళ తెఱంగున, బుడుతఁడు నానాటవృద్ధిఁ బొంది వెలింగెన్ ॥ ౬౧

తే॥ అక్షరాభ్యాస మొనరించి యయ్యవారి, కడఁ జదువఁ బంప నత్యల్పకాలమునఁ దె
యధికరించి సమస్తవిద్యలఁ గుశాగ్ర, బుద్ధి కరుదంచి పండితుల్పొగడునట్లు॥

తే॥ లలితపదయుక్తి నవరసాలంక్రియాని, గుంభమాధుర్య భంగీ విజృంభితముగ
నవసుధాధారలనఁగ విన్నాణమెసఁగఁ, గవితరచియింప నేర్చెఁ జోక్కముగ నతఁడు

శా॥ ఆనారాయణపండితుం డటు సముద్యద్వ్యవసాయాఢ్యుఁడై
చానన్ బాణిగ్రహించి ధర్మకలనాసంసక్తి స్మార్తక్రియల్
దానొప్పార రచించి పుత్రికుల నుత్పాదించి వేదోక్తక
ర్మానుష్ఠానధురీణతన్ నడపె గార్హస్థ్యంబు పూజ్యంబుగన్ ॥ ౬౪

ఆ॥వె॥ సప్తపాకయజ్ఞసంచయంబును హవి, ర్యజ్ఞసప్తకంబు నధిగమించి
సప్తసోమయజ్ఞసంప్రవర్తకుఁ డయి, సోమయాజి యనెడు నామ మూనె॥

కం॥ ధృతి నాహితాగ్ని యగుచును, హుతవహు నాజ్యమునఁ బ్రీతి నొందించి ధృత
వ్రతుఁడై శ్రౌతక్రియలన్, మతిమంతులు మెచ్చఁ జేసె మాన్యుం డగుచున్॥

కం॥ వానప్రస్థాశ్రమమును, బూని నియతచిత్తుఁ డగుచుఁ బురుషోత్తమునిన్
మానసమున నిలిపి పటుత, పోనుష్ఠానంబు సలిపె నతినిష్ఠమెయిన్॥

ఉ॥ బోధవిభూతిఁ గల్గి తనపూర్వభవంబునఁ బ్రీతుఁడై జగ
న్నాథుఁడు స్వప్రతిష్ఠను నొనర్పఁగ నిచ్చినయవ్వరంబు ని
ర్బాధముగా వ్యాదజ్ఞమునఁ బైకొన నీప్సితసిద్ధి సేయఁగా
నేధితనిష్ఠ నాతఁ డొనరించెఁ దపంబు సమంచితస్థితిన్ ॥ ౬౮

శా॥ స్వచ్ఛం బైనమనోరవిందమున విశ్వవ్యాపకుం సర్వదో
షచ్ఛేదవ్రతుఁ బుండరీకనయనున్ సద్భక్తితో నిల్పి తా
నుచ్చానప్రభ నిష్ఠతోడఁ దప ముద్యోగించి భావించె న
ప్రచ్ఛాదత్వప్రతిభాప్రభావము మునివ్రాతంబు మేల్మే లనన్ ॥ ౬౯

మ॥ పటుశైత్యోగ్రనిదాఘకాలమునఁ, దాఁబంచాగ్నిమధ్యస్థుఁడై

చటులాంభోధరధారసంసిహిత వ • ర్షాకాల మందున్ హిమో
త్కటమాన చ్ఛవిశీతకాలమందు జలమ • ధ్యస్థాయి యై నిష్ఠతో
జటిలోత్కరం బరుదంద నాతఁడు తప • స్స్వాయుక్తి వర్తింపఁగన్ ॥ ౨౦

గ్రీష్మకాలవర్ణనము.

మ॥ తతతృష్ణామృగతృష్ణికా సలిలసం • ధావన్మృగవ్రాత ము
ద్గత దావానల దహ్యమాన బహుశాం • తారంబు తీవ్రాత ప
క్షతి సంప్లోషితమృగ్యమాణతృణకం • స్వప్రాయభూమండలం
బతితాపావృతపాంథసంకులము గ్రీ • ష్మానేహ మేతెంచుడున్ ॥ ౨౧

మ॥ అవనీమండల జాయమాన సలిల • వ్యాపారమెల్లన్ మహో
గ్రవివస్వద్విసరన్మయూఖపటలీ • గ్రస్తంబు గాఁగన్ దదీ
యవిలోపం బడఁగింప నెందు నధిక • వ్యాప్తిన్ బ్రసారించె న
చ్ఛవిలోలన్మృగతృష్ణికా సలిల వి • స్తారం బపారంబుగన్ ॥ ౨౨

చ॥ అతికుసుమారకేసర చ • యంబు ప్రియంబొనరింపఁ బుష్పాడుల్
జతనపుఁ గమ్మతావుల నెసంగఁగ దిర్సెనపూలు తీవ్రసం
గతవితతాతపక్షతికిఁ • గందకఁ గ్రొన్నవకంబు గాంచుటల్
మతిదలఁపించెఁ గోమలుబు • మాన్మధతాపభరంబు నోర్చుటల్ ॥ ౨౩

తే॥ కరకుబీరెండఁ గ్రొన్నవంక మఱుచివురు, దలల నైరించి యాత్మాగ్రతప్రతతికి
చలువ నీడ లొసంగు వృక్షములు జనుల, కిట్టిదిపరోపకారమం చెఱుఁగఁజెలిపె ॥

ఉ॥ తామరసాప్తతీవ్రకరతాపమునన్ బరిపాక మొంది గ్రొ
మ్మామిడిపండ్లు సన్మధురిమాస్ఫుటసౌరభసంప్రచార ము
ద్దామముగా దిగంతములఁ • దార్కొలిపెన్ గనిసత్తరు ల్గదా
యామెత లిచ్చునంచును మ • హాశుకవిప్రకరంబు సేరఁగన్ ॥ ౨౫

సీ॥ చల్లనితెలినీట • జలకంబులాడి క్రొం, జిలుగుపూవన్నెచేల్వలు ధరించి
చలువపన్నీటితోఁ • గలపి గంద మలంది, పరువంపువిరిమల్లెసరులుచుట్టి
కలితలామజ్జకతాళవృంతాహృతుల్, నెఱవడి తేగాలి • పొలయు చుండఁ
తీయమామిడిపండ్ల • తేనె చక్కెరతోడ, నభిమతాహారంబు • లారగించి

సీ॥ పంటవెన్నెల బయళులఁ బవ్వళించి, మలయపవనాంకురంబులు మలయుచుండి
పోయిపోయిగ సౌఖ్యంబు లనుభవించి, రతిది భోగులు గ్రీష్మాన సరములందు॥

చ॥ దల మగువాకు తాంపములఁ దార్కొని చల్లనిసేపచెట్ల నీ
డల వనపుష్పసౌరభవిడంబితనూతన గంధవాహకం
దళములు పైపయిన్ బొరయ దట్టపుకూర్కులు పోయిపోయిగా
నలుపుదు రెండవేళలను నాంగలసీమలఁ గర్షకావళుల్॥ ౨౨

ఉ॥ ఏపునఁ గాయునర్కకరకెండఁ బ్రయాణ మొనర్చి చాలసం
తాపము నొంది మేనలయ దారికెలంకుల నంబుపూర్ణతన్
దీపిత కాసారంబుఁ గని నిర్మలతత్సవిలాప్లుతాంగు లై
రూపయడంగఁ బాంథవితతుల్ సుఖియింతురు గ్రీష్మవేళలన్॥ ౨౩

తే॥ తనవిభావసునామ మంత్రిని సార్థ, కమ్ము గావించె నయ్యుష్ణకరుఁడు వేఁడి
యాతపజ్వాల లడరించి యబ్జజాండ, భాండ మంతయుఁ గడుఁ బొక్కి
పడఁగఁ జేసి॥ ౨౪

చ॥ సలిలవిగాహనంబు లతిసౌఖ్యము లయ్యె వినూత్నపల్లవా
కలితమహామహీరుహనికాయసమంచదనాతపస్థలీ
సులభసుషుప్తికంబు లగుచున్ బరిణామమనోహరంబు లై
యలరె దినంబు లెల్ల మలయానిలసంగతి నచ్చ సౌఖ్యముల్॥ ౩౦

స్ర॥ వంశక్షోభము హాని యగా సుతరులన్ వారిన్ సమీపించిరన్
సంకీర్ణస్వసముద్భవస్థితి వినాశం బొందువా రవ్వథన్
వంసముల్ దలఁపించె ప్లోపవాతిజజ్వాలల్ దమున్ బ్రాంతభూ
పాంతుదురితకరంబుతో దుత దహింపన్ బూన నవ్వేసఁగిన్॥ ౩౧

కం॥ అతపమున వాతపహతి, చేతఁ గృశీభావ మొంది చెన్నారిననదీ
వ్రాతము తపముగ శరీరము, హేతువు నిక్కం బటంచు నెరిగించెదగన్॥

మ॥ అతులం బై వనిదాఘ మిక్కరణిసమ్యక్త్వం ప్రవర్థిష్ణుతా
న్వితతాపాతిశయంబుతో నడరఁ గా బృంహిష్ఠచండాంశుసం
తతిఁ బర్వించు మింట భానుఁ డిరవొందన్ వల్గడన్ వహ్నితీ
వ్రతరార్చుల్ని గుణింపఁ జేసెఁ దపనున్ బంచాగ్నిమధ్యస్థుఁ డై॥ ౩౨

నారాయణమునికి హరి ప్రత్యక్షంబవుట.

మ॥ అతినిష్ఠాపరిచర్య దద్భుతతపశ్శ్యాత్తైక్ష్ణ్యసంతాపసం
గతి నాబద్ధనిరూఢలక్ష్యపదవిం దానన్నిరోధాభిక
ర్పితభానంబున నద్గతుం దగుచు లక్ష్మీవల్లభుం డప్పు డా
ప్రతిచూడామణి భక్తిఁ జిక్కి యెదుటన్ బ్రత్యక్షమయ్యెన్ వెసన్॥

కం॥ తనలక్ష్యదృష్టిఁ గ్రక్కునఁ, గను మెఱుఁగి మెఱుంగుపగిది నగ్రేదుటన్ దోఁ
చినధ్యాయమానమూర్తిన్, ఘనజాతుం జూచి హర్షసంభరితతనుఁ డై॥ ౭౫

కం॥ లలితతను క్షేత్రజనిత, పులకనికర సస్యవిహిత పోషణకృతో
ద్గళదంబుస్రోతోగతి, విలోకనములు ప్రమదసలిలపూతములు గాఁగన్॥

తే॥ అధికసంభ్రమ మొలయ సాష్టాంగ మెరగి, పరిమళబాష్పాంబులహరిఁ దనర్చు దయుగము
కడిగి వలగొని గళము గద్గదిక దగుల, వలికమునఁ గేలుమోడ్చి యిట్లభినుతించె॥

పంచచామరం.

నమోనమోస్తు సర్వలోకనాయకాయ తే నమో
నమస్సమస్తభక్తరక్షణప్రశాంతిశోభినే
నమోనమస్సుపర్వరాజవందితాంఘ్రయే నమో
నమశ్శివాయవిష్ణవే జనార్దనాయ తే నమః॥ ౭౭

మత్తేభకందగర్భితసీసం.

వి, లసమానాబ్ధిభవిష్ణుశేషఫణితల్పప్రాంతని త్యోజ్జ్వలా, ముకుంద
ని, వసదాత్మజ్ఞవినిర్మలాత్మకుహరాబ్రహ్మాండభాండాధిపా, మహాత్మ
పరి, హాసదంభోరుహనేత్ర లోచనసమస్తారాధ్యలోకేశ్వరా, నిరీశ
ప్రప, విసరద్దైత్యపరగ్రసిష్ణుభరదుర్గ్విద్యోతచక్రచ్ఛవీ, రమేశ

గీ॥ పరమపురుషగిరిధరసచ్చరణకమల, నమితవిబుధజాలసదవనా, రమేశ
దురితభయహరణపరమేశ్వరపరమకృప, హాసముద్రపండితవినుతా, సర్వజ్ఞ

తరళద్రుతవిలంబితగర్భిత సీసం.

సీ॥ స, లలితనీరదసన్నిభాంగబలద్వి దర్పితపద్యుగ హారిముకుంద
లి, చలితజానవవీరనందక, చక్రశార్ఙ్గగదాధరా నరసిజాక్ష

ము, దళితపంకజ•శోభితాక్షనదభ్రి•నత్కరుణాకరా•సర్వవినుత
స, విలసితోదర•సన్నివేశిత•విశ్వ•శాశ్వతవైభవా•చక్రహస్త
గీ॥ ద్రుతవిలంబిత దోషవి•దూరధీ, క, మితకృపావిషమేతన•మోహితా, త్మ
శ్రుతిశిరోగ్రనిరూపిత•సుప్రభా ప, కృతినతావనకృత్యము•కీర్తితార్థ॥

స్రగ్విణీభుజంగప్రయాతకందగర్భితసీసం.

సీ॥ జయ, హరీ•లోకరాట్సన్నుతా•లోపితాంహ శ్ప్రియా•సర్వలోకాధినాథ
హరిత, కరి•ప్రాకట, స్తోత్రి•శ్రమప్రభా వాన్వితా•దీనజనాభిగమ్య
ఘన, కర•శ్రీకచ, ప్రాజిగ•త్సేవ్యమా వాత్మ కా•సర్వవిద్యాస్వరూప
తత, రఘు•శ్రీకృపా, ధారస•ర్వేశ్వరే, శా విభూ•భూరితేజః ప్రసాద॥
గీ॥ కనకవసనవనజపదయు•గ్వినమదవన, ఘనవినీలవిపులసదం•గా, మహాత్మ
సనకవినుతవనరుహాభూ•వినుతచరణ, సకలలోకవిభుతాసర•సా, ముకుంద॥

కందగీతద్రుతవిలంబితగర్భిత చంపకమాల.

చ॥ సురుచిరవైభవా•, వనద•సుందరభవ్యశు•భప్రదాయి, తా
పరమదయాకరా•, మునివి•భావితమోదస•ముజ్జ్వలాత్మ, కా
హరిపరమేశ్వరా•, దనుజ•హారదావిను•తిప్రభావ, వా
ద్ధరరుచిరా, కృతీ మునిశ•రణ్యవిభుత్వసమున్నతాత్మ, కా॥ ౯౨

చక్రబంధము.

శా॥ రక్షశ్శిక్షభుజప్రకాండపరమా•ర్థిఘోరసంకల్పదా
పక్షోపస్థితగంధరత్నపటల•స్ఫాయత్కిరీటాంచితా
రక్షావేశఘనానుకంపపరమ•ప్రాభ్యుఖ్యవిఖ్యాతిదా
దాక్షాప్తారసభావనిర్భరప్రసా•దావాంఛితానల్పదా॥ ౯౩

పాదభ్రమకకందం.

ధీరామామారాధీ, ధారాభాధావిధావి•ధాభారాధా
సారానిశానిరాసా, నారాభానాబ్జభాబ్జనాభారానా॥ ౯౪

కం॥ అనియిట్లాతఁడు ఖనదీ, ఘనధీరతరంగరవవి•కస్వరఫణితిన్
వినుతింపజగన్నాథుం, డనితరకరుణాప్రసన్నుఁడై యిట్లనియెన్॥ ౯౫

కం॥ మెచ్చితి నీనిష్ఠకు నే, నిచ్చెద నీయభిమతార్థ • మెల్లను మదిలో
రొచ్చంబు లేక యడుగుము, చెచ్చెర నందియ మొకింత • చేర్పకు మనుడున్ ॥

ఉ॥ దేవ మహాప్రభావ భవ • దీయపదాంబుజదర్శనంబునన్
బావన మయ్యె నాజని భ • వప్రభవాపద లెల్లఁ బాసె నిం
కేవియు వేల పూర్వమున • నిచ్చితి వీవు వరంబుగా ధరన్
దావకసంప్రతిష్ఠ యుచి • తంబుగ నాపలనం ఘటింపఁగన్ ॥ ౯౮

ఉ॥ ఆవిధవంబునం దవని • పై జనియించి మదీయసంప్రతి
ష్ఠావిధి నీవు సల్పెదవు • సమ్మతి నీలగిరిం దద్రిమందు నే
నేవిధిసంచరింతు నటు • లే వసియింతు భవత్ప్రతిష్ఠితా
ర్చావిధమందు నంచు వర • మప్పుడొసంగితి వీవు శ్రీహరీ॥ ౯౯

కం॥ అటు గాన నవ్వరంబును, బటుతరకృప మెరయ నిపుడు • ఫలియింపఁగఁ జే
యుట గోరెద భువియం దిప్పటి నొప్పు భవత్ప్రతిష్ఠ • మాపుము దేవా॥

మ॥ అని యర్థించినఁ బ్రీతిరుల్లసితప • ద్మాభాక్షికోణంబులన్
ఘనకారుణ్యరసంబు పొంగ నఖిలై • కస్వామి నారాయణుం
డనె మేల్కొ దగు కోర్కె నేఁడు సఫలం • బౌనట్లు గావింతు స
జ్జనసంస్తుత్యభవద్యశం బవని నా • చంద్రార్కమై నిల్చుతన్ ॥ ౧౦౦

మ॥ విను ముక్తే నలనీలశైలమున మం • దిర్వి న్నిల్చుచో నన్ను న
ర్చనఁ గావించిరి వ్యాధతుల్యు లపరి • జ్ఞాతాన్యసద్భావు లో
జను లే నిప్పుడు నట్ల తావకభవి • ష్యత్సంప్రతిష్ఠాపరా
యణతన్ గైకొను చుంటి గ్రిమ్మర నిలన్ • వ్యాధాళిచే నర్చనల్ ॥ ౧౦౧

శా॥ ప్రాగ్దక్షోధియుపాంతభూమి గహన • ప్రాంతంబునన్ మత్కళా
భోగస్ఫూర్తి సమేధమాన మగుచున్ • బోధిద్రుమం బంబరా
భోగవ్యాప్తిశిరఃప్రకాండ మగుచున్ • బొల్పొందు నే నచ్చటన్
ద్రాగావిర్భవ మొంది వ్యాధజనతా • ర్చాదృష్టి నొందించెదన్ ॥ ౧౦౨

మ॥ అచటన్ బల్లియ సున్నపాడన దగున్ • వ్యాధాళి యచ్చోట నే
రచితావాస మగున్ నిరంతరము నర్చల్ మత్కళావిభ్రమ

పరిచరం బై తరుబోధివృక్షమున వారల్ సేయు చున్నారు నీ
పశుటల్ నన్నుఁ బ్రతిష్ఠ సేయుము త్వదీయాభీష్ట మీడేరఁ గన్ ॥ ౧౭౩

ఉ॥ నీలమహీధ్రశృంగమున నిల్చితి నే నభిలాష నీ జగ
త్పాలనవృత్తి కిప్పు డలభావమునన్ నిజసేవకావళీ
న్లీలదపారసత్కరుణ నిల్చెద నుర్వరసన్నపాటి పైఁ
గ్రాలెడుబోధివృక్షమును రంగట నీపయి నాదరంబునన్ ॥ ౧౭౪

చ॥ కల దట నంగలూరను నొకానొకపల్లియ యప్పురంబునన్
గలఁ డమరేశ్వరుండు శశిఖండశిఖండుఁడు తన్మహేశు కో
వెలదరిఁ గల్గనొక్క బిల్వవృక్షము దానిని దెచ్చి దారుమూ
ర్తులు రచియించి భక్తిరతితోడఁ బ్రతిష్ఠ యొనర్పు మచ్చటన్ ॥ ౧౭౫

మ॥ అననీలాద్రిశిరోపకంఠపురసీమాంచజ్జగన్నాథనా
మలసన్మూర్తి ప్రసన్నదంచితకళామాహాత్మ్యమెల్లన్ భవ
ద్విలసద్భక్తికరిష్యమాణతరుమూర్తి వాప్తిమం దావహిం
చి లలిన్ భక్తజనావనవ్రతకృపాస్ఫీతిన్ బ్రవర్తించెదన్ ॥ ౧౭౬

మ॥ పరిపాటిన్ గ్రహియించినాడఁ గలిలో బౌద్ధావతారంబు త
ద్వరధర్మంబు లిలన్ బ్రతిష్ఠితము లై భావింపఁ గర్మక్రియా
పరిణామంబుల కప్రసిద్ధికరముల్ పాటిల్లు నట్లౌట చే
నరుఁ డత్యంతసుభక్తి నన్గనినయంతన్ మోక్షసంప్రాప్తుఁ డౌ ॥ ౧౭౭

మ॥ పరిపాలింపుము బౌద్ధధర్మములు నే భాసిల్లు చున్నాఁడ న
ప్పురియందున్ బురుషోత్తమాహ్వయమునన్ మున్నీకు నే నిచ్చితిన్
వర మాచంద్రము నిర్వహింప నిచటన్ బౌద్ధాకృతి న్నిల్చి య
క్కరణిన్ భక్తజనానుపాలనజిఘృక్షాసక్తి వర్తించెదన్ ॥ ౧౭౮

ఉ॥ దానము స్నానమున్ సలిలతర్పణమున్ బని లేదు భూరిని
ష్ఠానియమాదికవ్రతవిచారము భారము గాన నెద్దియున్
బూనఁగ లేక మచ్చరణము ల్గడు భక్తిఁ గనుంగొనంగ న
మ్మానవుఁ డెల్లసత్క్రియలు మానక చేయుఫలంబు దాఁ గనున్ ॥ ౧౭౯

కం॥ సువిరక్తిని యత్యాశ్రమ, మవధూతత్వంబు నస్మదాఖ్యయుఁ గొని నీ

పు వెస జగన్నాథాకృతి నవరించి యిలన్ ప్రతిష్ఠ • సలుపుము భక్తిన్॥ ౧౧౦

కం॥ వ్యాధాళిపురీతుల్యము, బోధిద్రుమ మద్ది నీల•భూధరసదృశం
బేధితమస్మూర్తి జగ, న్నాథసమానంబు బుధజ•నస్తుత వినుమా॥ ౧౧౧

ఆ॥వె॥ అనుచు వర మొసంగి • యంతర్హితుం డైన, వాసుదేవుమధుర•వాక్యసుధను
వీనుదోయి యలర • వాని యానందాబ్ధి, నోల లాడి యాస్తు•వర్ణోదయుండు॥

తే॥ తపము సాలించి లేచి యం•త్యజుడు మార, నిర్వ్యధం బెల్ల బుధులకు • నెరుకపరచి
క్రమతవిఖ్యాత మగువి•ధానమునసృష్టిక, రంచెయాత్యాశ్రమము పండి•తేంద్రుఁడపుడు॥

తే॥ అతఁడు పురుషోత్తమానందుఁ • డనెడు పేరఁ, దాల్చి యుపధూతగ్రామత రు•తలనివాస
ముసఁగఁ గరతలభిక్ష గ్ర•హించికొనుచు, నెపుడు నిరపేక్షుఁడై సంచ•రించుచుండె॥

కం॥ ఇల నన్నపాడ దెప్పటఁ, గలదో వ్యాధాళి యెచటఁ • గాపుర మోయి
మ్ముల బోధద్రుమంబు నెచ్చటొ, యెరుల విసనాటి నెవరుఁ గొలుచు•చుండిరొ యనుచున్॥

చ॥ కలయఁగఁ బూర్వవార్ధి యుప•కంఠమున న్నెల్లఁ జరించి పెక్కు కా
న లరసికొంచు వచ్చి యత•నాథుఁడు కన్గొనె నెట్టకేలకున్
దళ మగుబోధివృక్షమును • దైవ మటంచు భజించు చున్న వ్యా
ధుల నతిముగ్ధమానసులఁ • దుష్టిన మేతుల నొక్క పల్లియన్॥ ౧౧౬

తే॥ భగవదుపదిష్ట మగుసన్న•పాడు బోధ, తరువు వ్యాధాళి యనునవి • తథ్యమువియె
యనుచు మదినిశ్చయించి యా•వ్యాధజనుల, నడిగెనిది యేమిపూజమీ•కనుచు నతఁడు॥

తే॥ గురుఁడ యీరావిచెట్టు మా•కొలువుసామి, యిందుఁ గలదల్లనయ్య మా•యిచ్చ పూజ
లెల్లఁ గైకొని మాకోర్కె•లిచ్చు చుండు, ననుచుఁ జెప్పిన విని యో•గీంద్రుఁ డపుడు॥

కం॥ భగవన్మహిమ మ్మద్భుత, మగు ననుచు నమస్కరించి • వారిఁ దలఁచి జయం
బగుఁ గాక యనుచు వ్యాధుల, నుఁ గనుంగొని వీరలెరుఁగ • నూతన మనుచున్॥

తే॥ ఎరుకులార! మీపున్నియ•మేమనఁదగు, నిందుఁ గలిగిన మీసామి• యిచటఁ దనకు
గుళ్లు గోపురములు గట్టి• కొలువు సేయు, మనుచు నమ్మఁబంచె నాకు స్వ• ప్నంబుఁ గరదు

చ॥ ఎఱుకులసాయమున్ గొని య • తీశుఁడు దేవలమున్ రచింపఁగాఁ
బరికరముల్ ఘటించికొని • భాసురశిల్పసమగ్రనైపుణిన్

పరిణతి మేలుమేలనఁగ • భవ్యవిమానముతోడఁ గోవెలన్
గర మలరారఁగా నచటఁ • గట్టె నతిత్వరితోద్యమంబునన్ ॥ ౧౨౧

కం॥ కోవెలయును బ్రాకారముఁ, గావించి మనోహరముగఁ • గమలావిభు న
ర్చావిధిఁ బ్రతిష్ఠ సలుపం, గావలచి తదుచితమూర్తి • ఘటనాభిరతిన్ ॥ ౧౨౨

కం॥ హరి తనకాజ్ఞాపించిన, సరణిన్ వెస నంగలూరు • చని యట నమరే
శ్వరు కోవెలసన్నిధి నొక, తరువున్ జిరకాలభవ ము • దారముఁ గనియెన్ ॥

చ॥ కని హరిఁ గన్నరీతి నధి • కం బగుసమ్మద మొందె యప్పురీ
జనులకు నీశ్వరాజ్ఞ యును • స్వాభిమతం బెరిగించి వారి దా
ననుమతిఁ గాంచి వృక్షము ర • యంబునఁ దాఁ గొనివచ్చి శిల్ప సా
ధన మిరవారఁ జేసె ద్వరి • తంబుగ మూర్తుల నంచితస్థితిన్ ॥ ౧౨౪

తే॥ పురి జగన్నాథమూర్తులఁ • గరణినుండె, నత్తెరంగున మూర్తిత్ర • యంబు సంఘ
టించి భూసురకోటి సే • వింప వానిఁ, బెనుపమర సన్నపాటికిఁ • గొనుచువచ్చె॥

కం॥ శ్రుతివిఖనసు సూత్రోదిత, తత వైష్ణవధర్మవిధి వి • ధానములఁ దదా
కృతుల కధివాసనాదిక, హితకృత్యము లెల్ల నిర్వ • హించెఁ గ్రమముగన్ ॥

వ॥ అప్పుడు. ౧౨౬

మ॥ వరనీలాద్రివిహారుఁ డైనహరి యీ • వ్యాఘాళియం దంచితా
దర మొప్పన్ బరిపూర్ణ సత్కళలతో • భక్తరక్షైకత
త్పరతన్ గాంచుఁ బ్రతిష్ఠయం చమ దివి ను • ద్వల్లీలఁ జాటించి హా
సరిగేన్ జాట రసాతలంబునకు హా • ర్యత్వంబు తీణాంశుఁడై॥

సూర్యాస్తమయ వర్ణనము.

కం॥ ధావత్తపన రథాశ్వ ఖు, రావేగ క్షితిసముద్ధ • తా భ్రాద్రి శిఖా
ప్లావిత గైరికధాతువి, భా విలసితసాంధ్యరాగ • మలరెన్ జదలన్ ॥ ౧౨౮

చ॥ అపరదిగద్రికూట బహు • శాంచదరణ్య చరద్విభావసూ
త్థ పవకృదర్చిరుద్గతి వి • ధాన నిరంతర దహ్యమాన వృ
క్షపటల జాయమాన పరి • సర్పితధూమసమానమై తమం
బుపగత మయ్యె జ్యోతికల • యోజఁ దగెన్ బటుసాంధ్యదీధితుల్ ॥ ౧౩౦

చ॥ జగమను శుక్తి లోన నతి • సాంద్రతమం బనుస్వాతివృష్టి పెం
పుగఁ గురియంగ నప్పతిల • ముత్తియపుంగవము లై నభోంగణం
బు గరము సొంపు నింప నుడు • పుంజము వెల్లుగ నుల్లసిల్లె భా
వి గరుడవాహనోత్సవ భ • విష్ణు సపుష్ప వితాన మో యనన్॥

కం॥ చలువలరేఁ డనుకొమరుని, నలవునఁ జాల్చి యున్న • యత్తొలి దెస యన్
వెలఁదుక మోమునఁ దోఁచిన, వెలదుంబాయి యనఁ దూర్పు • వెల్లం బడియెన్॥

చ॥ వెలయఁగ శేఁగు బోక నగు • వెన్నుని మేల్మి రుమాల్లఁ గన్గొనన్
కలయఁగఁ జొక్క లన్న తెర • గంటిగుము ల్మసగాఁగ వచ్చు వే
ల్పులదొర కొత్తువెల్గాడుఁగు • పొల్పు వెలార్చుచు నబ్ధిగంబుగా
చలువలరేఁడు తూరుపుడె • సన్ బసమీరఁగఁ దోఁచె నయ్యెడన్॥ ౧౩౩

మ॥ సిరు లొప్పన్ హరికిన్ గ్రిహప్రతతికిన్ • శ్రీరాధివాసక్రియా
పరిపాటిన్ ఘటియింప శీతకరసా • వర్ణాణరాజ్ఞైచికి
స్ఫురదాపీనక దుహ్యమానసుపయః • పూరంబు నాఁగన్ నిరం
తరవేధోండకటాహపూర్ణ మయి జ్యో • త్స్నాసంప్రవాహం బటన్॥ ౧౩౪

వ॥ అప్పు డప్పరమతపోధనుం డగుపరమహంస పరివ్రాజకాచార్య శ్రీమ
త్పురుషోత్తమానందావధూతస్వామిపరదివ్యవిప్రతిష్ఠ్యమాణవిగ్రహాంబులయందు శ్రీ జగ
న్నాథకళాన్యాసము గావింప సాక్షాదీశ్వరావేశం బద్ధించి తపోనిష్ఠాగరిష్ఠుం డై
యుండె నవంతరంబున ౧౩౫

చ॥ హలధరుఁడున్ సుభద్రియు జ • నార్దనదేవుఁడు శోభవిష్యదు
జ్జ్వల నిజసంప్రతిష్ఠ నన • వద్య నిజాంశల నర్చ్యవిగ్రహం
బుల వెలయింతు రందు జగ • ము ల్వినఁ జాటెడు నాఁ బడాయుధం
బులు గలయంగఁ గూసె గృహ • మూర్థము లెక్కి యుదారవంబులన్॥ ౧౩౬

కం॥ భావిజగన్నాథప్రతి, ష్ఠావిధిసందర్శనేచ్ఛ • సహసాగచ్ఛ
ద్దేవ సమూహపురోగము, భావంబున వేఁగుఁజుక్క • ప్రాచిన్ దోఁచెన్॥ ౧౩౭

శా॥ ప్రాతర్వేళమహీరుహపర్వనిచితార్ఘ్యస్పృష్టవారిప్లవ
వ్రాతోదారశరారపాతహతశర్వర్యఘోరమందేహాదే
హతిస్యన్ననవాసృనిర్ఝరకృతవ్యాప్తిప్రభమాపాదియై
ద్యోతం బయ్యెఁ బ్రభూతసాంధ్యరుచి ప్రత్యూషంబునన్ బ్రాగ్దిశన్ ॥

కం॥ అరయఁగఁ గలికాలంబున, నురు వగుసత్పురుషకోటియునికి కరంబున్
విరళపరిచార మగు నను, కరణిన్ విరళ మయి తారకంబులు సురిగెన్ ॥

చ॥ తరి యను నూర్ణనాభ మచితస్థితి నభ్రవిటంకపార్శ్వమం
దిరులను మక్షికాతతి గ్రహింపఁగ వెన్నెల యన్నతంతులన్
బరపినసాలెగూడన వివర్ణత నైందవమండలంబు వోగిన్
బరఁగెఁ బ్రతీచియందుఁ జొరఁ బారినయీఁగలఁ జోలె నంకమున్ ॥ ౧౪౦

చ॥ అరయ సహస్రభానుఁ డితఁ డందురు లెక్క యొనర్చి చూత మీ
కరముల నంచుఁ బ్రాగ్గిరిశిఖన్ రవి భానువు లుద్గమించు నై
ఖరి ముకుళచ్ఛదాంగుళినికాయ మొగిన్ గ్రమ యుక్తి విచ్చుచున్
బోరిపారి వేయిరేకులఁ బ్రఫుల్లతఁ జూపె సహస్రపత్రముల్ ॥ ౧౪౧

చ॥ తమిమధుపాని యంతట రొదల్ సెలఁగన్ జరియించుచో మద
భ్రమరమలిమ్లుచప్రతతిరాజటపంకజబంధమందిరం
తములఁ జెరన్ దగుల్పఁ గని సప్రథితాజ్ఞ విముక్తునై కవా
టమహితపత్రముల్ దెరుచుటన్ వెడలెన్ మధుపాళి క్రమ్మరన్ ॥ ౧౪౨

చ॥ తమి మదనాహవంబుల నితాంతపరిశ్రమఁ జిక్కి కాంతదే
హములు సముద్గతశ్రమజలార్ద్రితఁ గాంచఁగఁ జొక్కుదంపతుల్
గ్రమమున హాయి హాయి యన ఘర్మకణంబులు జోఁపి ప్రాతరా
గమ మెసఁగించె గంధవహకందళముల్ మృదువిభ్రమంబులన్ ॥ ౧౪౩

ఉ॥ దూడల విప్పి ధేనువుల దోహనముల్ రచియింప నంతలన్
గూడెదుర్ఘురాంకృతిధ్వనులు గోపవధూటులు చల్లఁ ద్రచ్చుచో
నాడెడుకవ్వపుంఘుమఘుమారవముల్ వెసఁ దల్లిఁ జేరఁ జే

ట్టాడెను లేఁగపిండురుచిఁ రార్చటుజుక్ దలనూపె నెల్లెడన్ ॥ ౧౪౪

మ॥ అవధూతాగ్రణి మీఁది వత్కరుణ లోకారాధ్యుఁ డౌవిష్ణుఁ డీ
యవనిన్ శేఁడు ప్రతిష్ఠఁ గైకొను వటంచాసక్తి నీక్షింపఁ బ్రా
గవనీభృచ్ఛిఖరాగ్ర మెక్కె వెసఁ బూర్వాశావధూఫాలభా
ఙ్నవసింధూరతిలకపత్రి మన మార్తాండుండు దోఁచెన్ దివిన్ ॥ ౧౪౫

చ॥ ధరణిఁ బ్రతిష్ఠ గైకొన గదాధరుఁ డయ్యతిరాజుపార్థనన్
హరగునఁ దోఁచఁ దత్పరిలసత్కరయుగ్మగశంఖచక్రవి
స్ఫురణఁ బ్రతీచిఁ జంద్రుఁడును బూర్వమహీధరశృంగసక్తి భా
స్కరుఁడును దోఁచి రొక్కటఁ బగంత్రితలోహిత కాంతిమంజిమన్ ॥ ౧౪౬

వ॥ ఇట్లు సూర్యోదయం బైన యనంతరంబున.

సీ॥ మంథాయమానసంన్మంధరక్ష్మాధర, నిర్మథ్యమానవార్నిధి తరంగ
సంఘట్టనోత్థఘుంఘుంఘుమారవపరి పోషవిశేషసముద్యతతుల
తూర్యత్రయారవాపూర్యమాణాంచిత, ద్యావాపృథివ్యంతరావకాశ
మగుచు ముహుర్ముహుర్వ్యాఘోకమానగం, భీరభేరీమహోదారభీక

గీ॥ రారవంబులు సెలఁగ వీథుల సముప, యాతబహువిధజనతానిరంతరప్ర
ఘాతకోలాహలధ్వనిస్ఫీతి మగుచు, శ్రీజగన్నాథసంప్రతిష్ఠాజయప్ర
దావసర మొప్పె వ్యాధాళియందు నపుడు ॥ ౧౪౭

మ॥ సుముహూర్తం బరుదేర నంత బహుళశ్రోణీసుపర్వోదితా
గమమంత్రధ్వను లాకసంబు నొరయంగన్ దూర్యనాదంబు ల
త్తమభేరీవిజయధ్వనుల్ జయజయధ్వానంబులున్ రోదసీ
సముదీర్ణం బొనరింప శ్రీహరిప్రతిష్ఠానిష్ఠితోత్సాహి యై ॥ ౧౪౮

మ॥ అవధూతాగ్రసరుండు చిత్తముచితైకాగ్రస్థితిన్ నిల్పి మా
ధవు సద్భక్తిలతాబద్ధు మహితధ్యానావధానస్థితిన్
స్వవశుం జేసి నిరూఢవైష్ణవకళాసంపూర్ణవిన్యాసయుం
త్రవరంబందుఁ బ్రతిష్ఠఁ జేసె విజయధ్వానంబు లేతేరఁగన్ ॥ ౧౫౦

సీ॥ సంప్రతిష్ఠితయంత్ర • సహితపీఠంబున, వేదవిద్యోక్తమంత్రముల్ • విన్న మెట్ట
దారుమూర్తుల నుచిత • స్థితిలో బల, భద్రసుభద్రావి • భాసమాన
శ్రీజగన్నాథవి • రాజితవిగ్రహ, త్రయము ప్రతిష్ఠించి • తదధికరణ
మందు వైష్ణవకళా • న్యాసంబు గావింప, నయ్యవధూత మ • హానుభావ
గీ॥ మున జనంబులు గనుఁగొన • బోధివృక్ష, మంత ప్రాదుర్భవించి ది • గంతములను వె
లుంగ వైష్ణవ మైన తే • జంబు విగ్ర, హంబులఁ బ్రవేశ మొనరించె • నద్భుతముగ॥

మ॥ హరితేజంబు ప్రవేశ మొందుటయు స • మ్యగ్ద్యోతమానంబులై
స్ఫురదాకారవిలాసభాసురములై • పొల్పొందె నమ్మూర్తు ల
ప్పురిలో నున్న యపూర్వ వైష్ణవమహో • న్మాదిజ్జగన్నాథసుం
దరమూర్తి త్రితయానుకారి విభవో • న్నత్యంబు నిత్యంబుగన్॥ ౧౫౨

వ॥ ఇట్లు సంప్రతిష్ఠితంబు లైన యవ్విగ్రహంబులు శ్రీజగన్నాథ కళాంశ ప్రవేశంబున నుపబృంహిత తేజోవిశేషంబునం బ్రకాశించుటయు నయ్యవధూతవల్లభుండు సముల్లసితభక్తికలితుండై ముకుళితకరకమలయుగళుం బులకఫలకంబునఁ గదియించి సాష్టాంగనమస్కారంబు నొనరించి యిట్లని వినుతించె. ౧౫౩

జగన్నాథస్తవము.

మ॥ శ్రుతిసీమంతపరిష్కృతా మహిత తే • జోభాజనాంఘ్రిద్వయా
శతపత్రాంచిత భక్తపూర్వక నమ • స్కారక్రియా ధూర్వహా
ప్రతిలోకప్రతిపాలన ప్రవణదీ • వ్యత్కృపా వైభవా
న్నతసర్వేక నియామకప్రథ జగ • న్నాథా ప్రసాదింపుమా॥ ౧౫౪

మ॥ అతులానంద సమేధమానమహనీ • యజ్ఞానవిద్యోతితా
కృతి సంభావిత లక్ష్యయోగిపరమ • శ్రేయః ప్రదానక్షమా
వితతశ్రీపరిణీత భూరిమహిమా • విఖ్యాత దుష్కల్మషాం
ధతమచ్ఛేదనఖేందుయుక్ప్రద జగ • న్నాథా ప్రసాదింపుమా॥ ౧౫౫

మ॥ అతిదుర్లంఘ్య భవత్ప్రశాసనమహా • త్మ్యావాప్తిచే నీదు మా
రుతముల్ వీచు జ్వలించు సూర్యుఁడును జం • ద్రుండున్ బ్రకాశింతు రీ
క్షితి సర్వంబు భరించు నీయఖిలముల్ • నీయుప్రచారప్రథా
నత వర్తించుట సత్యమౌఁ గద జగ • న్నాథా ప్రసాదింపుమా॥ ౧౫౬

మ॥ చతురాస్యుండు త్వదీయనాభిజలజా • ట్సంజాతుఁడై విశ్వమం
చితశక్తిన్ సృజియించు సత్త్వగుణ సం • స్థితిన్ సమంచత్కృపా
యుతిఁ బోషింపఁగ కర్త వీవగుచు వి • శ్వాధీశతన్ గాంచె దో
షతరత్రావిధసంచిత ప్రథ జగ • న్నాథా ప్రసాదింపుమా॥ ౧౫౭

మ॥ అతులం బవ్యయ మప్రతర్క్యము ప్రబో • ధానంద మాత్రంబు న
చ్యుత మక్షోభ్య మనంత మద్వయము సం • జ్యోతిస్స్వరూపంబు శా
శ్వత మాద్యంతవిహీన మై తనరు తే • జం బీవ యంచున్ సను
న్నతిఁ గీర్తింతుఁ త్రయీశిరస్సులు జగ • న్నాథా ప్రసాదింపుమా॥ ౧౫౮

దండకము.

శ్రీశారదేశా జగన్నాథ సంపూర్ణబోధా సముంచత్ప్రభావా మహాదేవదేవాదిదేవా సదానందగోవింద దామోదరా భక్తరక్షాదరా శ్రీధరా వాసుదేవా సముంచత్ప్రభావా భవానీశ సంస్తూయమానా గుణానూన భావింపఁగాఁ బాలలోనన్ ఘృతంబున్న చందాన నీవిశ్వమం దీవు నీయందు నస్మాదిపిండాన్ గ్రిమిత్రాత మట్లీజగంబులన్ వసించున్ ప్రపూనంబునన్ దావి కివిన్ జగద్ధేతు వౌ నాత్మనిచ్ఛక్తి నీయందె యుండున్ దనీయోరుమాయా ప్రభావంబునన్ రజ్జుసర్పభ్రమత్వానుకారిక్రియాభావరూప ప్రపంచోద్భవం బౌఁ ద్వదీయ ప్రవేశంబుచే సత్యమా నట్లు దోఁచున్ దదావిద్యకోపాధి యందంబు కుంభాంతరాబింబిత ప్రద్యుబింబాకృతిన్ గల్పితాభాస రూపంబునన్ జీవభావంబు ప్రాపించి మిథ్యాప్రపంచైక భోక్తృత్వ మధ్యాసరూపంబునన్ జూపుచున్ క్రీడ గావించుచున్నావు విద్యాప్రభావంబుచే జ్ఞానదృప్తిన్ దిరోధానమై ప్రస్ఫుటాహంక్రియావ్యాప్తి సంసారియై యావిమోక్షంబు వర్తించు జీవుండు విజ్ఞానదృష్టిన్ స్వరూపానుభూతిన్ దగన్ దాన నీ వౌట భావించి నిర్ధూతబంధుండుగా జీవభావంబుఁ బోఁ ద్రోచి నీ పై ప్రకాశించు నో దేవదేవా నినున్ గన్గొనన్ నిన్ను సేవింప విధపారిభవోపేతుఁ డం చెంచ బ్రహ్మాదులున్ జాలువారే జడుండన్ ధృతి న్నిన్ను వర్ణింప శక్తుండనే దేహభావంబునన్ దాసుఁడన్ జీవభావంబునన్ దావకాంశోద్భవుండన్ సదాత్మానుభావంబునన్ నీవ నేనౌదు నాయందు నిర్వ్యాజకారుణ్యయుక్తిన్ ద్వదీయప్రతిష్ఠాప్రభావంబు నాకున్ గటాక్షించి మత్కార్కితోదార సద్గారుమూర్తి త్రయిన్ దివ్యతేజఃప్రవేశంబు గావించి నాకున్

చిరఖ్యాతి వంధించితో దేవ యిమ్మూర్తులందిట్లు యెల్లప్పుడున్ నిల్చి భక్తానుకంపార
తిన్ లోకముల్ బ్రోవు మో భూరితేజస్వినాథా జగన్నాథ దేవా నమస్తే నమస్తే
నమః॥ ౧౫౯

చ॥ అని వినుతించి ఫాలమున • నంజలి బంధముఁ జేర్చి దేవ నీ
తనయుఁడ నాపయిన్ గరుణ • దాసజనావనదీక్షఁ బూని యిం
దవిరతంబు నిల్వుము మ • దంచితకీర్తి జగంబునందు నెం
పానరఁగఁ జేయు మాదినక • రోడుపతారకమై వెలుంగఁగన్॥ ౧౬౦

కం॥ పురి నీశుందంబగు నా, దరమున నివసించి తోగ • దాధర నాపైఁ
గరుణన్ వ్యాధాళిని న, క్కరణిన్ వసియింపు మీ జ • గన్నాథ విభూ॥

కం॥ పురుషోత్తమ యిటఁ దానిక, చరణాంబుజయుగముఁ గాంచి • సద్భక్తి రతిన్
నరుఁడు భజించిన నతనికిఁ, బరమశ్రేయంబు లొసఁగి • పాలింపు హరీ॥

తే॥ ఆజగన్నాథమందుండు • నట్టిమత్క్రియ, తార్చ్యవిగ్రహములనుండు • నంచువరమొ
సంగితివి నాకు నిత్యాది • సత్యముగనొ, నర్చి పాలింపు భక్తజ • నంబు నిచట॥

వ॥ అని విన్నవించి పునఃపునస్సాష్టాంగ నమస్కారంబు లొనర్చి యప్పుడు
వైఖానస సూత్రోక్తవిధానంబున భూసురసహాయంబునఁ బ్రతిష్ఠోత్సవంబులు యథావిధి
నిర్వర్తించె నంతరంబున. ౧౬౪

వర్షర్తు వర్ణనము.

ఉ॥ తోరపుఁ గ్రొమ్మొయిళ్లలమెఁ • దూరుపుగాడుపు లెచ్చె వింట నిం
డారి మెఱుంగుదీవియల • డాలలరారె నుదారభూరిభే
కారవముల్ నభం బొరసె • నంబుదగర్జితము ల్వెలంగె నే
పారెఁ బ్రావృడాగమము • నందు వలుంద బెడంగు మీరఁగన్॥ ౧౬౫

చ॥ వలనగుమంద్రగర్జితర • వంబుల పేరిమ్మృదంగ నిస్వనం
బులు మొరయంగ నిందధను • వుల్ పలురంగు మెఱుంగుతోరణం
బులుగ నవోదబిందువులు • ముత్తెపుసేసలుగా నభోంగణ
స్థలమునఁ గ్రొమ్మెఱుంగునటు • సల్పె సవిభ్రమతాండవం బొగిన్॥ ౧౬౬

ఉ॥ కారుమొయిళ్లు నల్గడల • గ్రమ్మి నభంబు ధరావధూకుచో
దారతఁ జూప నందు నుచి • తస్థితి మీరఁ దురంగలించుచుం

గాఢమెరుంగుఁబోఁడ్ములనఁ • గాఁ దనరారెఁ దటిల్లతాతతుల్
పూరితరత్నసూసకము • పోల్కిఁ దగెన్ బలితేంద్రచాపముల్ ॥ ౧౬౭

చ॥ శిరయుఁగఁ బండి నిండికొన • నేరెడు పండ్లు హారంగు మేదినీ
తరుణిపఱుందగుబ్బకవఁ • దాల్చినచొక్కు ఫురటింద్రనీలర
త్నరుచిరహారవల్లరు • లనం దనరారెఁ దదుద్గళద్రసాం
కురపరిషేక మొప్పగుఱ • కుల్ మృగనాభవిలేపనస్థితిన్ ॥ ౧౬౮

ఉ॥ పరిమళభార మెల్లెడలఁ • బైకొన నించితగాంధవద్ద్యుతుల్
పొరిఁబొరిఁ గ్రమ్మఁగా మొగలి • పూవులు చెన్నెసలారెఁ దద్విశ
త్స్వరభిళగంధముల్ గిఱుబు • చుక్ బనవాంకురముల్ చెలంగెని
బ్బర మగునట్టికొల్వలప • పాంథజనంబుల కామతింప్రమున్ ॥ ౧౬౯

చ॥ తరుణనిదాఘభాస్కర • తాపసుతప్తసరిత్సికాండజం
ధురజలపూరఘుర్ణిత • తు [illegible] వారిదయంత్రిసంగతిన్
బొరిఁబొరిఁ గ్రమ్మరన్ ద్రవతఁ • బూని స్రవించెడునాశికం బవన్
బరఁగెను వృష్టిసత్రము [illegible] ॥ ౧౭౦

మ॥ అవనీమండలనాయికామణిపయిన్ • ద్యోరత్నదాయకుం డంచితో
త్సవ మొప్పారఁ బసిండినీరదముకున్ • త్యాగోన్నివిక్షేపయం
త్రవిశేషంబునఁ జల్లుగంధజలధా • రాపూర మో యనం జె
చ వినోదం బొనరించె నెల్లెడల [illegible] ప్రవర్షం బటన్ ॥ ౧౭౧

మ॥ వెలిమబ్బారి దివంబు [illegible] భావింపంగ [illegible]
బలితంబౌ జడివాన పెల్లుగురియన్ • గాటంబుగాఁ దూర్పుగా
లి లలిన్ వీఁగ నేల చిత్తడి పడన్ • లీలన్ మృదంగధ్వనిన్
గలయంగా నురుముల్ చెలంగ నెసఁగెన్ • వర్షాదినంబుల్ గడున్ ॥ ౧౭౨

సీ॥ కార్కొన్న క్రొమ్మేఘములు • గప్పి [illegible] దిరుగంగ, [illegible] రహిఁ జెలంగ
జల్లువాన లడంగ • సన్నంపుఁ దుంపురు, లుడుగక యెప్పుడు • నొదవుచుండ
[illegible] • నీదగాడుపు [illegible] పసు ల్వంచ • ముడిఁగి నిలువ
తడికొట్టు గుడ్డలు • దడవఁగాఁ [illegible] గుడ్డ గావను వైచి • కట్టిపైప

గీ॥ నందడిం బడి సంసార్లు • జడిమయుడుగ, వేఁడినీళ్లను [illegible] • [illegible]
[illegible] గట్టి కూడు సాపడి వెడంద, దుప్పటీ [illegible] వెట్టుఁ • [illegible] పుడు

వ॥ ఇట్లు వర్షాగమంబు క్రమక్రమప్రవర్ధమానం బైన నదీనద తటాకకుల్యోపకు
ల్యాప్రకాండంబు కాండప్రకాండంబున నిండారి కనులపండువు సేయ బహువిధ
సస్యోపసస్య విన్యాసంబున భాసమానం బై వసుంధరానతి పచ్చపట్టు పుట్టంబు గట్టి
నట్టు విలసిల్లె నయ్యవసరంబున. ౧౪౮

అవధూతస్వామి కృష్ణానదికి స్నానమున కరుగుట.

క౦॥ యతితల్లజుండు శ్రీహరి, ప్రతిష్ఠ గావించి తత్ప్రవర్తనకై యం
చితవృత్తి సంగ్రహింపఁగ, మతిలోఁ దలపోసి తత్క్రమము ఘటియింపన్॥

క౦॥ శ్రుతిపారగు లగుక్షితిదైవతముఖ్యులు గొంద రధికభక్తిని దనతో
డుత రాఁగఁ గృష్ణవేణికి, నతఁడేగెన్ స్నానకాంక్ష నై యొకనాటన్॥

మత్తకోకిల.

ఏగి యయ్యవధూత విప్రుల నెల్ల సహ్యజవాతటిన్
బాగు మీరఁగ నిల్వఁ డంచును బల్కి నీట మునింగి తే
వేగ వచ్చెద నాదురాకకు వేచి యుండుఁ డటంచు న
ద్యోగి యన్నదిఁ జొచ్చెఁ దాఁ బురుషోత్తమున్ స్మరియించుచున్॥ ౧౪౯

తరల.

యతిశిఖామణి సహ్యజసలిలాంతరంబున మున్గి యా
యతికులాగమహత్త్వ మొప్పఁగ నాక్షణంబునఁ దేలె న
ద్భుతము మీరఁగ గోలకొండకుఁ బొంత హైదరబాదులో
క్షితివరుం డగుమ్లేచ్ఛభూపతిచెంత నిల్చె సభాస్థలిన్॥ ౧౫౦

అవధూతస్వామి నిజామద్దౌలా కొల్వులోని కరుగుట.

క౦॥ ఆకస్మికముగ నాకృతిఁ, గైకొని సభలోన నిల్వఁగాఁ గన్గొని యా
భూకాంతుఁ డద్భుతంబున, "యాశాహా" యనుచుఁ బలికె యతివరుఁడంతన్॥

సీ॥ పలికె నిట్లని "ఖుదాబందసునో కైఫతు, హంతో విరాగిసంన్యాసి జౌర
అవధూత పురుషోత్తమానంద నామముకే, అల్లాజగన్నాధ ధ్యానకియాకి
అర్చాప్రతిష్ఠా మేఁచాహ్చానిసే ఖుష్క, రేఖుంల్ ధ్యా తుమారేకొదంసె
ఫుర్మా భిరా జాత్ బందర్ కే జహాఁగీర్ బ, హాల్ ముసల్లంకరనా మెంక్ర

గీ॥ రనుచుఁ జెప్పియవల; హజరత్ తుమారదా, ఆతు ఖుషామతుసెమిలామహోకాఖు
దాహులుకుంసె యా బదంష్ణు బనానా యా, టంచు విన్నవించె నవని పతికి॥

కం॥ మునివల్లభు పలుకులు విని, జననాథుం డైనయానిజామద్దౌలా
మనమలర మెచ్చి నీకో, రిన గ్రామం బొసగెదను వివరింపు మనంగన్॥ ౧౮౧

తే॥ అగుచు సర్కారుముస్తఫానగరు విన్న, కోటపరగణాలో మజారూరు సన్న
పాడు వ్యాఘాళి శ్రీజగత్పతికి మనికి, గ్రామమిది మీరుజాఘీరుగా నొసంగ
వలె జగన్నాథునకు నుత్సవములకొరకు॥ ౧౮౨

స్రగ్ధర

ఆలీలన్ జెప్పఁగా నయ్యతిపతివచనం బర్థితోడన్ నిజామ
ద్దౌలా యాలించి హాంకే దవులతు ఖుషుహాల్తా జగన్నాథకే మా
లాలీకే ఖుష్పరమో పనుదు సెదుట సన్మానమం దౌదివాన్జీ
వాలోకించెన్ లిఖో చే యబిసనదనిత్తానాన తెచ్చెన్ బిరానన్॥ ౧౮౩

నిజామద్దౌలా స్వామివారికి జాఘీరిచ్చుట

తే॥ అప్పుడు దివాను స్వయముగా హస్తమునను, కలము కాగితమును గొని యెలమి మీరఁ
బాదుషా యాజ్ఞఁ బాటించి వ్రాసెనపుర, మాన వ్రాసినపత్రికా క్రమముగఁ జదివె॥

నిజామద్దౌలాసనదు.

వ॥ బ ఆమిలాను హాలు వ యిస్తకబోలు పరగణేవిన్నకోట సర్కార్ ముస్తఫాన్నగర్ మూబేహాయిదరాబాదు నిలిస్తమీవపదు మూంజె వఢాలి సన్నపాడుఅమికే పరగణే మజారూరు కామిలు ౧౬౦ జగన్నాధు అభిరాజాతు లకిందను ఖదమ్ నుంచి మొకర్రరు జారీ గనుక దరింవిలాను బదస్తు మామూలు హాసబ్ బమను బనాము మామిలై బహాలు మున్సల్లం చేయ నైనది. కాయదు కే ముంజే మజారూర్ మహార్నకే తసరఫున విడిచిపెట్టేది. అందువల్ల వచ్చిన మహామ్సూలు అనుభవిస్తూ బదా ఆయే తరక్కీ కింమరం రొయిక్ కాలు ఆబాదు యింతీసాలు హామషుగ ... లవుండేది
...ంబాలు తాఖీదు గాన తెలిసేది.
చం ౧ మహార్ జమాదిలవల్ నన్ ౧౧౭౮ హిజారా
బమను బమోజబు సవాల్ దస్కతీ తప్సీల్॥ ౧౮౪

కం॥ అని చదువఁ బాదుషామున, మునను జగన్నాథుఁ దలఁచి ప్రమొక్క స్వయముగా
సనదుపయి మొహారు వైచి స, వినయముగా నిచ్చె మానిలవిభునకు నంతన్॥

గీ॥ సనదు తనచేతఁ గొనుచు నంచ్చటను వెడలి, తనయశోవేగమున వచ్చంతత్క్షణంబు
కృష్ణవేణి జలముల మున్గినప్రదేశ, మునను వెస లేచి తత్తటంమునకు వచ్చె॥ ౧౭౩

అవధూతస్వామి కృష్ణలోనుంచి లేచి సనదు బ్రాహ్మణులకు చూపుట.

సీ॥ భూదేవతలఁ జూచి ◆ పాదుషాపరమాన దెచ్చితి మనదేవం దేవునకును
సన్నపాడు వడాలి ◆ జాఘీరుగా నిజా, మద్దవులా బహుంమతి యొసంగె
నిదిగో సన్నదు మన ◆ మేగుద మిఁక రండు, లెండన వార లాంలీల కద్భు
తము నొంది యొకమహాంర్తమునిండగాలేదు హైదరాబా దెక్కం డానిజాము
గీ॥ పాదుషాతోలు నెక్క దెంప్పగిది నేగి, తెచ్చితిరి పరమాన మాంకెచ్చెరు వగు
మీమహాత్వం బువర్ణింపం మేరఁగలదె, యనుచునవధూతఁబొగడిరంయ్యవనిసురులు॥

ఉత్సాహ.

యోగమహిమ మద్భుతం బంహో మహానుభావ నీ
యోగురు ప్రభావమార ◆ యెన్న నెంతవార మో
యోగివర్య శిష్యులన్ సంముద్ధరింపఁ గా మహో
భాగధాత్రి నవతరించుం వ్యాసమాని వీవయా॥ ౧౭౪
వ॥ అనుచు బ్రాహ్మణసమూహము ప్రశంసింప నయ్యతిచంద్రుండు మగుడి
వచ్చి, ౧౭౫

అవధూత వడాలిలో చేసినయేర్పాటు.

సీ॥ ఆజగన్నాథ దేంవాలయంబునఁ బ్రతి, దినమును స్వస్తి వాంచన మొనర్ప
సంగీతమును బాడి ◆ సతతము హరిభజ, నము నొనర్పఁగ బ్రాహ్మంణప్రవరుల
నియమించి వారికి ◆ నిత్యజీవనము గా, నౌకరీకొరకు నీంనాములుగను
సగబాలుగాప్రమ మొంసంగి తక్కనసగం బాజగన్నాథు నింత్యార్చనమును
గీ॥ బహుమాసవర్థంబ్రహ్మోత్సవాదులు, జరుపుటకును నియతి ◆ సల్పియట్లు
జరుగునట్లు నిలిపెఁ ◆ బురుషోత్తమానంద, యతివరేణ్యుఁ డీశ్వంరార్పణముగ॥

ఆ॥ వె॥ వారణాశినుండి ◆ వచ్చినకతమున, భూరిసుగుణధనులు ◆ వారణాశి
వా రనంగ విప్రంవరులు స్వామికి సేవ, సలుపఁజొచ్చి రచట ◆ శాశ్వతముగ॥

శా॥ శ్రీచంద్రార్కము గాఁగ నుల్లసిలు స్వామిస్వర్గం బిట్టు లార్జించి స
త్ప్రాచీనస్థితి సంతతోత్సవము లర్థిన్ సంప్రవర్తింపు న
ట్లాచందమ్మున తీరుపాటులను సమ్యగ్భంగిఁ గావించి నా
ర్యాచీనప్రముదంబు నొందెను కృతార్థంమన్యమాహాత్ముఁడై॥ ౧౯౩

శా॥ లోకానందధురీణుఁ డయ్యతి మహాపుణ్యాత్ముఁడై జగ
న్నాథస్వామికి భక్తులెల్లఁ బ్రముదోన్మగ్నాత్ములై చూడ ని
ర్బాధప్రక్రియ బ్రాహ్మణప్రతతితో బ్రహ్మోత్సవం బప్పుడా
శ్యాధారిన్ రచియించె భూజనులు ధన్యంమన్యులై కొల్వఁగన్॥ ౧౯౪

జగన్నాథస్వామివారి బ్రహ్మోత్సవము.

కం॥ ఆషాఢశుద్ధపూర్ణిమ, భాషాపతితుల్యుఁ డైన బ్రహ్మర్షి యను
ష్ఠేషితవిభవోత్సవపరి, పోషముగ రథోత్సవము విభున కొనరించెన్॥ ౧౯౫

సీ॥ బహువిధాలంకారభాసురం బైమించు, పుష్యరథంబున భూరికనక
భూషణాలంకృతవేషంబు లలరను, భద్రిజగన్నాథబలవిభులను
జెంచేర్పు సేయించి శిరోపులను వీవ, సూర్యచంద్రప్రభల్ సొంపు గులుక
శ్వేతాతపత్రంబు చెలువునూపఁగఁ బవల్, దివిజులు వెలుఁగ స్వస్తిరవ మొప్ప

గీ॥ భూరిభేరీధణంధణాత్కారనినద, మాకసము నిండఁ దూర్యత్రయములు మ్రోయ
సరసహరిభక్తులెల్ల భజనలొనర్ప, నపుడు రథయాత్ర గావించి రభినవముగ

తే॥ ఆజగన్నాథునిరథోత్సవావసరము, నందు జనములసందడి మందుమందు
సేవలుగ పల్లకుసుమముల్ చిత్రమవని, నొక్కటేనియుఁ బడదయ్యె నక్క
జముగ॥ ౧౯౬

కం॥ పలురీతుల నంగడులను, ఫలములు భక్ష్యములు గొనుచుఁ బ్రజలెల్ల మురా
రలిరు లయి మెలఁగిరే మని, తెలుపుదు నయ్యుత్సవంబు తెరఁగున్ మెరుఁ
గున్॥ ౧౯౭

మ॥ అలరంభోర్వశిమేనకాదులను గాందంచున్ పటాయించున
ట్టులబోత్రియాంధ్రవిలాసనృత్యములకున్ జెప్పఁగా శక్యమే
విలసన్నీలవలాహకాంచనలట ద్విద్యుల్లతావిభ్రమం
బుల లీలన్ దలపించెఁ బ్రేక్షకజనంబుల్ చాల మేలౌనకన్॥ ౧౯౮

చ॥ అలరుమెలంగు రంగుగలు • బాడెడు కోమలహస్త పల్లవం
బులు భరతాంచితాభినయ • ముల్ దగ చూపఁగ నవ్విపంచికా
కలరవమేళనంబుగను • గాత్రరవం బమృతత్రపావహమ్ముగా
బలుమరు వెల్లెడన్ బరపఁ • బణ్యసతీమణు లాడి రయ్యెడన్॥ ౨౦౦

చ॥ లలితవిలాసవిభ్రమము • లన్ నెలకొల్పుచు నబ్బురంపుఁగో
పులభరతాగమాభినయ • ముల్ రచియింపుచు నాట్యమాడు కో
వెలఁదులఁ జూడఁ బొల్పుగడలి • విస్ఫుటతుంగతరంగభంగికల్
వెలువడి నమ్మనమ్మరల • విన్నను విశ్వద టంచుఁ దెల్పెడున్॥ ౨౦౧

ఆ॥వె॥ అట్లు సకలమాన • వామోదదాయిగా, హారిరథోత్సవంబు • నతులవిభవ
మలర జరిపి యాపల • • నవభూతి ప్రసన్న, తర్పణం బొనర్చె • నేర్పుమీర॥

సీ॥ చారు గీరయును తేనె • నన్నబియ్యంపు మే, లోగిరంబును మంచి • రొబ్బు పప్పు
నప్పడంబులు పచ్చ • డంబులు బహువిధ, శాకపాకములు ప • చ్చళ్ళుఁ బిండి
వంటలుఁ బలుకల • వంటకంబులు చిటి, గారెలు బూరెలు • చారు లూరు
గాయలు హోళీలు • కమ్మని నేతులు, పరమాన్నములు బహు • భక్ష్యములును

గీ॥ నోదవు పులిహోర దద్ధ్యోద • నమ్ము, చక్కపొంగలి పలుచని • తక్రములను
గొల్లలుగఁ దెచ్చి వడ్డింప • నుల్లపిల్లి, భూసురవ్రాత మెల్ల బో • నేసె నపుడు॥

వ॥ అట్లు తన్నాంతంబున భూరిసంతర్పణం బాచరించి చక్రతీర్థంబు గావించి విధ్యుక్త విధానంబున బ్రహ్మోత్సవంబు నిర్వర్తించి యుష్పరమహంస పరివ్రాజకాచార్యం డగు శ్రీపురుషోత్తమానందస్వామి శ్రీజగన్నాథ ప్రతిష్ఠోత్సవాదు లాచరించి పూర్వ భవాభివాంఛితార్థ సాఫల్యంబుఁ గాంచి కృతార్థంమన్యమానుండై యుండె, ననంతరంబున. ౨౦౪

వడాలి అగ్రహారనిర్మాణము.

తే॥ నన్నపాటికి దక్షిణా • శను సమిద్ధ, బోధివృక్షంబుకడ జగ • న్నాథు శాల
యంబునకు నుత్తరమున బ్రా • హ్మణులకగ్ర, హారనిర్మాణ మొనరించె • యతివరుండు॥

తే॥ తనదుకీర్తి ధ్వజంబు వం • దనునద్యాము, కంచితధ్వజ మెత్తించి • మించుమంట
పమ్ము ప్రాకారమునురుచి • రమ్ముగ నొ, నర్చెఁ గావించె బహువాహ • నములువారికి॥

శా॥ దేవబ్రాహ్మణసంప్రతిష్ఠలను భ • క్తిం జేసి శ్రీవిష్ణుసం
సేవాసిద్ధికి నుల్లపిల్లి జని ని • త్యంబుగా ధన్యతా

శ్రీవెల్గొందఁ గృతార్థచిత్తుఁ డగుచున్ • సిద్ధాగ్రగణ్యుం డనన్
బ్రావిర్భూత యశోవిశేష మలరన్ • భాసిల్లె రామేంద్రుఁడున్ ॥ ౨౦౮

తే॥ అపుడు వ్యాఘ్రాళినివాస • మగుటకతన, సార్థకంబుగ వ్యాఘ్రాళి • యనెడు పేరొ
సంగెఁ బురికి దినాదుల • జరిగిజరిగి, యిప్పుడు "వడాలి" యను పేర నొప్పుచుండె॥

తే॥ ఆరువేలనియోగి బ్రా • హ్మణకుల ప్ర, భూతపురుషోత్తమాఖ్యాతు • భూత యాది
శాకరేందు వనశ్వర • భవ్యకీర్తి • కేతు వగుచు వడాలి వి • ఖ్యాతిఁ గాంచె॥

వ॥ అనిచెప్పి తత్ప్రభావం బిట్లని వక్కాణించె. ౨౧౦

వడాలి క్షేత్ర ప్రభావము.

మ॥ నరుఁ డెవ్వాఁడు వడాలివాసుని జగ • న్నాథున్ మహాభక్తిత
త్పరభావంబునఁ బర్వకాలమున సందర్శించి తత్పాదపం
కరుహాధ్యానధురీణుఁ డైన వారి స • త్కారుణ్య సంయుక్తి బం
ధుర దోషాంధతమః ప్రకాండములు ని • ర్ధూతంబు లౌఁ గ్రక్కునన్ ॥ ౨౧౧

కం॥ ఆషాఢశుద్ధపూర్ణిమ, శేషశయానుఁ డగువారి భ • జించిన నరు ని
శ్శేషాంహః పంకము పరి, శోషితమై పోవు సకల • శుభములు కలుగున్ ॥ ౨౧౨

తే॥ నరుఁడు దృఢభక్తిలో జగ • న్నాథునవ్వ, డాలిపురవాసు సేవించి • నీలశైల
నాథుఁ డైనట్టి శ్రీజగ • న్నాథు సేవఁ, జేసిన ఫలంబుఁ దాఁ గాంచు • సిద్ధమిదియు॥

కం॥ మధుమాధవమాసంబుల, మధుసూదన పాదయుగ స • మర్చన రతుఁ డై
ప్రథితమగు భక్తిఁ గొలిచిన, విధుతభవుఁ డగుచు మోక్ష • విభవముఁ గాంచున్ ॥

కం॥ శ్రావణభాద్రపదంబుల, శ్రీవిభు పాదాంబుజములు • సేవించిన సం
హోతిసర మడగి మోక్ష, శ్రీవిభవముఁ గాంచు నరుఁడు • సిద్ధముసుండీ॥ ౨౧౫

కం॥ శరదవసరమున శ్రీహరి, చరణములు ప్రసూనతతుల • సమధిక భక్తిన్
భరితుఁ డయి పూజ చేసినఁ, బరమశ్రేయః ఫలంబు • ప్రాపించు నరున్ ॥

కం॥ హేమంతావసరంబులఁ, జామంతివిరు ల్మకుందచరణాబ్జములన్
శ్రీ మీరయఁ బూజ చేసిన, సామానవుఁ డిహపరముల • నతిశుభముఁ గనున్ ॥

తే॥ మాఘశుద్ధైకాదశి • మధువిరోధి, యగుజగన్నాథు నర్చించి • నట్టిజనుఁడు
అశ్వమేధశతాధికం • బగుఫలంబుఁ, గాంచు శ్రీహరిలోకముఁ • గాంచుఁ దుదను॥

కం॥ రవికన్యాగతుఁ డై తగ, నవసరమున శ్రీవటాలియందు శుభదా
ధవు నెదుట హిరణ్యశ్రా, ద్ధవిధి నడుపఁ బితలు కధికతరఫలదమగున్॥

మ॥ రవికన్యాగతుఁ డైనచో ధరణిలోఁ శ్రీజగన్నాథు భ
క్తి విశేషంబునఁ బూజ చేసి పితృముక్తిన్ గోరి వ్యాధాళితీ
ర్థవిధిన్ శ్రాద్ధ మొనర్చె నేని యాపి ముక్తిక్షేత్రమందున్ గయన్
సవిశేషార్పితపిండదానఫల మా సత్యంబు వాకుచ్చెదన్॥ ౨౨౦

కం॥ తపమునఁ ధనురుపగతుఁ డౌ, నపుడు జగన్నాథుఁ బ్రీతిఁ రవసరముల న
చ్చపుభక్తిఁ గొలిచె నేనియు, వ్యపగతభవబంధుఁ డయి శివము వడయుగనున్॥

తే॥ బోధనైకాదశిని మహాబోధివృక్ష, మున జగన్నాథు నర్చించి భూరినిష్ఠ
జాగరం బొనరించినజనుఁ డుదలిత, సకలభవబంధుఁ డగుచు మోక్షంబుఁ గాంచు॥

కం॥ రాత్రైకాదశిని జగ, న్నాథునికిన్ బానకంబు నైవేద్య మిడన్
సాధితసకలేష్టార్థుం, డై ధన్యతఁ గాంచు జనుఁ డందంచితనియతిన్॥ ౨౨౩

కం॥ ప్రోష్ఠపదైకాదశి నతి, నిష్ఠాయుతుఁ డై ముకుందుని పదాబ్జములన్
దుష్టిఁగఁ దులసీపూజ యు, నుష్ఠించినజనుఁడు దాఁ గనున్ మోక్షరమన్॥

కం॥ మార్గశిరమాసమునను న, నర్గళ మగుభక్తి శ్రీజనార్దనునకుఁ బ్రా
తర్గంధార్చన సలిపి త్రి, వర్గఫలంబులను గాంచువాఁడు నరుఁ డొగిన్॥ ౨౨౫

కం॥ వ్యాధాళి కేని యధికవి, బోధం బొనరించి మోక్షము నొసంగినయా
బోధద్రుమంబుఁ గనుఁగొని, సాధితపరమార్థుఁ డగు నిజము జనుఁ డవనిన్॥

కం॥ ఆసన్నపాటికిని గడు, నాసన్నం బగువటాలియందు హరి నరుం
డాసన్నతుఁ డై కొలిచి ర, మాసన్నద్ధప్రబోధమహిమం గాంచున్॥ ౨౨౭

కం॥ ఎవఁ డాలి బిడ్డలను విడి, చి వటాలి వసించి యందు శ్రీహరి సేవిం
చి వటాలిరహితుఁ డైని, ల్చి వధూలింగననియుక్తిచే ముక్తిఁ గనున్॥

కం॥ అని యిట్లు నూతుఁ డస్తుని, జనులకు వ్యాధాళియందు జక్రధరుఁడు పెం
పొనర జగన్నాథాకృతిఁ, బునరధిగతుఁ డగుట తెల్లముగ వినిపించెన్॥

ఆశ్వాసాంతము.

శా॥ ఉష్ణాంశువ్యవహారదుగ్ధవార్ధితుహినాంశూరీకృతాకార గం
గోష్ణీషప్రబలద్ధనుర్ధరనబాహావాత్స్యక సోకత్రయీ

నిష్ఠాతోజ్జ్వలకీర్తివర్తితహిమానీరుక్కళామండలా
తృష్ణాదోషవిదూర సద్హృదయుఁడౌ శ్రీరామచంద్రప్రభూ॥ ౨౩౦

౪౦. పాల్కడలి పుట్టురతనము, గుఱ్ఱడు నెదఁ బొదలు కల్మిగొమతోడ జగా
ళుల్గనుచుఁ గనికరము గదుఁ, జెల్కుచు లెంకలను బ్రోచు శేరువశౌడా॥

పుష్పితాగ్రవృత్తము.

పరమపురుష భానువంశచంద్రా, ధరణిసుతాధిప దారితాసురేంద్రా
నిరుపమగుణ నిత్యకీర్తిసాంద్రా, ప్రియచిరసూర్యపు రఘురామచంద్రా॥

గద్య.

ఇది శ్రీమద్వ్యాసాకపికృపాకటాక్ష పరిరక్షితసమాజ సారస్వతసమ్పాది
తప్రబంధ కవిపంచానన బిరుదాభిరామ విశ్వామిత్ర బ్రహ్మర్షి
సంప్రదాయాగాదవి నందగిరి వంశాబ్ధిసోమ సమాజసౌమ్యా
దమహోద్యమ సాంబశివ వేంకటప్పగారుయ
కపిలగాము విద్విర్మింబగు శివవేంకటీయ
గ్రంథమాల యందుఁ దృతీయా
పుష్ప మగు జగన్నా
థీయమహాప్రబం
ధమునఁ దృతీ
యాశ్వా
సము.

# జగన్నాథీయము.

## చతుర్థాశ్వాసము.

శ్రీమత్సమస్తసుగుణ, స్తోమా పాదాబ్జవినత•సుత్రామసము
ద్దామరిపుభీమదనుజవి, రామా పార్థపురిధామ•రాజలలామా॥

వ॥ అవధరింపుము సూతుండు శౌనకాదులకు వ్యాఘ్రాళీక్షేత్ర నిర్మాణ ప్రకారం బెరింగించినంతట నవ్విశేషం బంతయు నాలకించి ప్రహృష్టాంతరంగులై వారలు సూతున కిట్లనిరి. ౧

కం॥ సూత భవద్వదనాంబుజ, గీతం బగు విష్ణుకథ ప్ర•కృష్టప్రమదో
పేతమతిన్ వింటిమి మరి, తాతంకములడఁగె సఫల•మయ్యెన్ జనియున్॥ ౨

జగన్నాథునకు సుభద్ర భార్య యెట్లయ్యెనని యడుగుట.

తే॥ ఆజగన్నాయకుండు కృ•ష్ణావతార, మనియు నవ్విగ్రహత్రిత•యంబు కృష్ణ
బలసుభద్ర లటంచును • బల్కి తీవు, తచ్చరిత్రంబు కడు నద్భు•తంబు వినఁగ॥

సీ॥ సాధుసన్నుతజగ•న్నాథునకును నాసు, భద్ర భార్య యటంచుఁ•బలుకు చుంద్రు
తగఁ గృష్ణుఁడును సుభ•ద్రయు నన్నయు చెలి, యలుగాఁ బ్రసిద్ధ మా•నందునిప్పు
డా కృష్ణునంశయే • యగు జగన్నాథున, కా సుభద్ర యది యెట్టు • లయ్యె భార్య
సంశయం బెంతయు • జనియించె నీవిష, యంబు విస్పష్ట మా•నట్లు దెలిపి

గీ॥ మము కృతార్థులఁ జేయుము • మానివర్య, వాసుదేవకథాసుధా • వర్ష మతుల
హర్షసంధాయకము తృప్తి•యగునె యెంత, వినిన నిది దెల్పవే మాకు•వివరముగను॥

కం॥ అని శౌనకాదులడిగిన, విని సూతుఁడు బహుపురాణ•విజ్ఞానమహా
త్వనిశాంతఖ్యాతుండై, ట్లని చెప్పె లియన్నదీ కం•లారవపణితిన్॥ ౫

చ॥ ఘనమతులార మీకు మదిఁ • గల్గిన సందియ మెల్లఁ దీరగా
వినిచెదఁ బూర్వకాలికము•వృత్తము చాలఁగ గోప్య మైన తన
ర్చినయది యుండు దీన నల•శ్రీహరికైనను గర్మబంధభో
గనియతి తప్ప దంచెరుఁగఁ • గాఁ దగుఁ గాన నవశ్యవేద్యమౌ॥ ౬

చ॥ మును యదువంశమున్ బరమ•పూజ్యము సేయఁ దలంచి యా జనా
ర్దనుఁ డఖిలేశ్వరుండు మధు•రాపురిలో వసుదేవ దేవకీ
తనయుఁడు గా జనించి వసు•ధాతలరక్షణ మాచరించుచో
ఘనుఁడు మురారికిన్ సహజ • గా జనియించె సుభద్ర యయ్యెడన్॥ ౮

క॥ ఆదేవకీగర్భసుధా, పాథోనిధిచంద్రకళ సు•భద్ర నవవయః
ప్రాదుర్భవమున నయ్యా, హ్లాదకరాకారకలిత • యై విలసిల్లెన్॥ ౯

తే॥ సఖియకును బాల్యమంతంత•జారుచుండెఁ, గానునింతింతనన్నము•గాఁగఁజొచ్చెఁ
బడఁతికిఁ దటయౌవనో•ల్బణముగాఁగఁ, జోటకరించు మగుబ్బల•బ్బురమునూపె॥

సీ॥ తలఁపు లూరనిచిన్న•తనపుఁజూపులుమాని, సోలపుబిత్తరిచూపు • నూడ నేర్చె
మురిపెంపుటల్లారు•ముద్దుమాటలు మాని, బలుమిటారపుఁబల్కు • పలుక నేర్చె
మురువుఁ జూపెడునద్దు•ముద్దుచందము మాని, దినుసైనకులుకుటొ•డ్డికలు నేర్చె
నల కొరుంగనిభంగి • నగుచు నుండుటమాని, తవితీపు సెరజాణ•తనము నేర్చె

గీ॥ ఆటలోరుతనం బల•వాటుమాని, గరువతన ముప్పతిల మెలఁ•గంగ నేర్చె
నంబుజదళాయతాక్షి బా•ల్యంబు సడలి, మించు లేజవ్వనం బంకు•రించు వేళ॥ ౧౦

తే॥ గనుఁగొనఁగఁ జంద మాఁకుఁ•గళలు పదియు. వారటందురుదాని చి•న్నారిమోము
కళలచెలువంపుసొగ సెన్నఁ • గాఁ దరంబె, యింతిమోమున కిందున•కేమి తరము॥

క॥ తెలిదమ్మిరేకుమీఁదను, వాలఁగళ యెలదేఁటి నిలిచి • తోఁచిన యోనిన్
దులఁదుగుఁ గన్నులకన్నన్, గులుకుం జూపుసోల పెచటఁ • గొని తేవచ్చున్॥

తే॥ పొలఁతి నాసిక యై యెల్లి•పూలఁ గలుగు, పరిమళానుభవమ్మ్యార్తిఁ • బడసి చూపె
గంధవలి సర్వమును ప్ర•కాండసార, భములు వలచుచు నేటికిఁ • బ్రోధిగనుట॥

తే॥ అబలకెమ్మోవి ప్రతిబింబ • మన్నభాతి, బింబము సృజించెఁగా కేమి•విపులమధురి
మము నొడంగూర్ప నేర్చెనే•మరియు నందు, చేత సెబింబమను పేరుఁ•జెందెనదియు॥

తే॥ వనితయౌవనశృంగార • వనమునందు, గలుగునడబావి యనఁగఁ బొ•క్కిలిదనర్చ
నచటికృతకాచలద్వితయంబు కరణి, బటువుచనుగవ్వరోయి ని•బ్బరముదూపు॥

తే॥ జఘనమండలి సైకత•స్థలిని బోదలు, నవఁటిలోఁదెలు పెందొడ • లతనువిజయ
కాహళుల జంఘికలువాలు•కమత్పృష్ణ, సముచితమంచితములు పరిపదములు చెలికి॥

కం॥ పల్లవములు తల్పదసం, పల్లవవిటభృత్యమాధ•వసముద్దేశ
పోల్లసనముఁ దపస్స్థితి, మెల్లం బై చెడి విరాగ• మునఁగన టొందెన్.

సీ॥ క న్నొత్తి చూచెనా•కడుభయభ్రాంతయై, హరిణిదిక్కులు నూచి•యటమటించు
నిలిచి తూటాడెనా • కలఁగి గద్గదికతో, మదిఁ దారుమా రగు • మంజుఘోష
మైతీగె మెరసెనా • మలఁగి వివర్ణయై, కంది గ్రక్కునఁ గాకఁ • జెందుహేమ
నగుమొగం బెత్తెనా • నొగిలి కాంతి దొరంగి, శశిరేఖ వ్రక్కయై • సన్నగిల్లు

గీ॥ సెందొడలయందమొకకొంత•జెడఁగునూప, వాడియారంభయొకపార•వీడి గ్రుక్క
నచ్చరలు గిచ్చరలు దాని•హొయలుగనిన, నిలువుకన్నులఁగనుగొన•నలఁతి యెపుడు॥

సుభద్రను కృష్ణుడు వరునిగోరుమనుట.

కం॥ ఈరీతి నవోజ్జృంభిత, తారుణ్యవిలోకనీయ•తాసముపగతా
కార యగుచు నవ్వికచాం, భోరుహవక్త్రి మిగులఁ • బొలుపొందు నెడన్॥

మ॥ ఒకనాఁ డాముర దైత్యభేది ప్రియ మిం • పొందంగఁ దా నిష్టగో
ష్ఠికలాపంబున నుండి యచ్చెలియలిన్ • జేసన్న రావించి మ
చ్చిక మీరంగను గారవించి రుచిర•స్మేరాననుం డై వినో
దకథాసంగతిఁ బ్రొద్దు పుచ్చుచుఁ బ్రియా•దం బొప్పఁగా నిట్లనున్॥ ౨౧

తే॥ ఇంతిరో నీకునిటఁ బెండ్లి•యీడు వచ్చెఁ, దడవు సేయంగ రాదింకఁ•దలిరుఁబోఁడి
మనసు కెక్కినరాజకు•మారు నొకని, గోరుకొను మమ్మ నీ కొడఁ•గూర్తు నతని॥

కం॥ గారాబుఁ జెలియలవు నీ, కోరిక యొడఁగూర్తు సిగ్గు • గొనక కలతెరం
గేరుపడఁ దెలుపు మీ యన, నారాయణుఁ గని త్రపాలీ•నముఖానన యై॥ ౨౩

కం॥ తలవాంచి బొటనవ్రేలున, నిల వ్రాయుచుఁ గురులుకేల • నెగఁ ద్రోయుచు లే
మొలకనగవు శోభిని, పులకింపఁగఁ గులుకుపలుకు•తో నిట్లనియెన్॥ ౨౪

సుభద్ర కృష్ణుని నీవంటిభర్త కావలెనని యడుగుట.

ఆ॥ అన్న నాపయిన్ బ్రియంబున నీరీతి, నెలమి మెరయపలుకు • వలికి తీవు
తెలియ లనుచు ముద్దు • చెల్లించి వాత్సల్య, మలరఁ గోర్కెదీర్ప•వలయుఁ జుమ్ము॥

కం॥ రూపున గుణమున శౌర్యక,లాపరిణతి నెల్ల తెఱఁగులను నినుఁ బోలన్
జూపట్టెడు రాకొమరుని,నాపతిగాఁ జేయు మీ జనార్దన కరుణన్॥ ౨౬

తే॥ ఎల్ల తెఱఁగుల నినుఁబోలు నల్లుఁడుండు, గలుగవలెనంచుఁ గడుఁ గోర్కె గలదు నాకు
నెలమి వీరంగ ముద్దు నెల్లించి నాదు,తలఁపు నేఁ దీర్చు మన్న వాత్సల్యమలర॥

కం॥ అని వేఁడ మందహాసం,బునఁ దల పంకించి శౌరి ముదితంగని యి
ట్లనియెన్ భవదభిలషితం,బౌనరునె చేకూర్చు సద్గుణోత్తరయో పుడున్॥ ౨౮

కం॥ వినుమా నీవ సరి గా,కనయము నినుఁ బోల నుర్వి నన్యుఁడు గలఁడే
వనజాక్షి నాకు సములును,ఘనులును లేరనెను ప్రేమపాత్రము గాదే॥ ౨౯

కృష్ణుడు సుభద్రను మందలించుట.

కం॥ అనుజా వాత్సల్యంబున,గొనకొని నీకోర్కె లిత్తుఁ గోరుమటంచున్
మును మించి నీదు వాంఛిత,మనుకూలము గాని చంద మైతోఁచెంచెన్॥ 30

ఆ॥ ఆఁడువారిబుద్ధు లసురబుద్ధు లటంచు,నాడు వారిమాట లన్నతి మగునె
నీటఁ జేపకాళ్లు నెమకి వచ్చును గాని,యింతిచిత్తవృత్తి యెఱుఁగ నగునె॥

కృష్ణుడు సుభద్రకు వరమిచ్చుట,

ఉ॥ వినుము వత్సలత్వమున నాడితిఁ గోరిక లిత్తు నంచు నె
ట్లైనను నోఁ బ్రసక్తవిషయంబు విపు డీసమకూర్ప రామి నో
మానిని వేరుజన్మమున మాయకమై తగు వంశసంచితం
బౌనవతారమందు సతివై తగఁ బొందు మభీప్సితార్థమున్॥ 3౨

శా॥ పాశ్చాజ్జన్మము గాక నష్టయిన సంధ్యారూపమం దెన్నఁ బ్ర
త్యక్షం బైనమదంశమూర్తికిఁ ద్వదీయాంశాసమావేశయు
క్తక్షేత్రంబు కళత్రమయ్యెడు నయుక్తం బౌఁ గదా యొందుఁ బ
ద్మాక్షీ సోదరదంపతీత్వకలనం బత్యంతనింద్యంబుగన్॥ 33

ఉ॥ కోరఁగ రాని కోర్కె యొకింతకుంతల ధర్మ మెఱుంగ నేరమిన్
గోరితి వన్యజన్మ మొకఁగూడెడు నప్డు వికారరూపమున్

కూరిన విగ్రహాంబుల నంగుక్ జూమి లోకవిరుద్ధనింద్యతా
చారకృతాపరాధమున • జారుని భోగ్యము గాక దోషముల్ ॥ ౩౮

శా॥ అది యటు లుండ నిమ్ము తన•జానన యెల్లతెరంగులందు నా
కుఁ దెలియుఁ డౌధనంజయుఁ డ•కుంఠితశౌర్యపరాయణుండునున్
మదనసమాన రూపమున•మానసముదంచితుఁ డెల్లభంగులన్
మదపతి నీకునున్ దగిన•సాధుఁడు వాని వరింపు మియ్యెడన్ ॥

చ॥ అని వర మిచ్చి కూర్మి నెర•యన్ బ్రియసోదరి గారవించి ఫ
ల్గునునకుఁ బత్నిగాఁగ నొడఁ•గూర్చె నప్పుడు తద్వరాభియు
క్తి నిపుడు నీలశైలపతి•కిన్ సతిగాఁగ సుభద్ర స్వాంశచే
నొనరెఁ బురాణగాథ గల • దొక్కటి దీనికిఁ గారణంబుగన్ ॥ ౩౯

శివునకు బ్రహ్మహత్యకలుగుట.

సీ॥ పూర్వకాలమున నం•బుజగర్భునకు నహం,కారప్రధానమై • భూరిమహిమఁ
బంచమవక్త్రంబు • ప్రభవించె నప్పుడు, బ్రహ్మణ్యులైనట్టి•పరమమునులు
విశ్వాధినాథుఁ డౌ•విభుఁ డెవ్వఁ డని యడు,గఁగ నేనయని యహం•కారవక్త్ర
మున సముద్ధతిఁ బలి•కిన మహాదేవుఁడు, ప్రస్ఫుటక్రోధభై•రవమహోగ్ర
గీ॥ కారమునఁదోఁచి నిజపాణి • తలవిరిహతి, మించి యైదవమోము ఖం • డించినంత
హస్తమున నంటుకొనియె న • మ్మస్తకంబు,తద్విమోచనమునకు నా•తండు గడఁగె॥

కం॥ ప్రాయశ్చిత్తంబడఁగిన,ధీయుతు లగుమునివరులు ప • తివ్రతచే భి
క్షాయుక్తిఁగనిన ముక్తం, బై యిది పోవు నని చెప్పి • రంగీకృతుఁడై॥

తే॥ అఖిలలోకకుటుంబిని • యాదిలక్ష్మి హరికి ననపాయిని పతివ్ర • తాద్య గాన
నామెచే భిక్షగొనిన ని • యఘము పాయు,ననుచు వైకుంఠమునకేగె నభవుఁడపుడు॥

విష్ణువు లక్ష్మిని శివునకు భిక్షయిడవద్దనుట.

తే॥ అతనియుద్దేశ మెఱిఁగి శ్రీ•హరియుఁ గమల, నిలయఁ గనియిట్లు పల్కె మా•నినిహరుండు
బ్రహ్మహత్యావినిష్కృతిఁ • బడయఁ గోరి వేగ నిటవచ్చు నీచేత • భిక్షఁ గొనఁగ॥
తే॥ హస్తనిర్ముక్తమై బ్రహ్మ • హత్య యిటఁ, బడియె నేని మహాశక్తి • ప్రతిభ దాల్చి
కడఁగి యీలోకమెల్ల భ్రమిం•పఁగఁ గదిపుదుఁ, జేడుగుఁ గలిగించునని తెర• చెప్పెనంత॥

తే॥ కావున నీ వాహారుండవు ఛి, తక్కరుఁడెర నటమటము చేసితొలఁగు మెం • గ్లైనయింట
లేదనుచుఁ జెప్పుమనుపని • లేనిపనికి, బోవఁగా నేల యాపదఁ • బొంద నేల॥

వ॥ అని యిట్లు వాసుదేవుం డుపదేశింపఁ గమలాలయయును దదుక్తమార్గం
బున నడచునదియై యుండె నప్పుడు శంకరుండును. ౮౩

మ॥ చని వైకుంఠము సొచ్చి భైరవుఁడు భిక్షాందేహి యం చాజనా
ర్దనుసౌధాంగణసీమ నిల్చి పలుకన్ • దద్వాక్య మాలించి యా
వ్యసనాక్రాంతయు యానతిన్ జెలులు ద • వా! శ్రీకుతో వాగతా
యన శంభుఁ డిలు సేరెఁ గ్రమ్మరియుఁ దా • యాతండుగా నయ్యెడన్. ౮౪

తే॥ మరలి కొన్నాళ్ళకరుదెంచి • మధువిరోధి, మందిరాంగణమున నిల్చి • మదనవైరి
ఘనరవమున భిక్షాందేహి • యనఁగ మునుప, టట్ల శ్రీయింట లేదని • రామ చెలులు॥

కం॥ ఈరీతి మూఁడు నాలుగు సారులు సనుదెంచి యెపుడు • సదనంబున నా
సారసగేహిని లేదను, ధోరణిగా పలుక వినుచు • ధూర్జటి కినుకన్॥ ౮౫

శివుఁడు లక్ష్మిని శపించుట.

కం॥ తను వెరఁ జేసి లేదా, వనజాలయ యింటఁ జపల • వర్తనయగుచున్
జనెనా మంగిది యట్లనె, చనఁగాక యపన్నఁ జెలులు • సభయలయి వెసన్॥

కం॥ చని యంతఃపురిభార్గవి, గని యాభైరవుని కోప • కలనం బెరిగిం
చిన సభయయగుచు సరభస, మున భిక్షముఁ గొనుచు వచ్చె • ముంగిటికి వెసన్॥

తే॥ వచ్చియడుగులు దడఁబడఁ • బంధనంబు, సలిపి కడుభక్తి మెరయ భై • క్ష్యంబొసగి
ఈశ యపరాధమయ్యె క్షమింపుమాఁడు, వా రెరుంగుదురే భవ • త్ప్రభవంబు॥

కం॥ అని వినతి యగుచు వేఁడినఁ, దవయంత్రప్రళిప్తి వామె • తప్పన్యకృతం
బని యెఱిఁగి నెమ్మనంబునఁ గనికర మొంతయును గదురఁ • గా నిట్లనియెన్॥

ఉ॥ ఇందిర నాయెడన్ గపట • మిట్లొనరించుట నీస్వభావ మా
చందము గాదు నీపతి యె • సంగిన యానతి చేసి తీవు నా
డెందము గంది తిట్టితి వ • టే విను నాతిగుప లక్ష్మిసత్యతన్
బొందుమె నీకుఁ జాపలము • భూస్థలి నెందు స్వభావధర్మ మా॥ ౯౦

ఉ॥ ఎత్తినకాలి గాని యొక • యించుక నిల్కడలేక మాటిమా
పాత్రుట రిత్త యాటయును • నైచరియింపుము చంచలత్వమే

వృత్తిగ నిట్లు గాక నొక • పరిడి యింటను బీఁటవెట్టి నీ
వెత్తిరి సేనియుర్ గదం • కీపనుభక్ విపరీతవై ఖరక్ ॥ ౫౨

తే॥ జగతి నీచాతినీచానుసరణకరణిఁ, జలనధర్మము నీయందు దోఁసంగుఁ గాక
నీవు గదిసినవిజ్ఞాననియుతి సడలి, ప్రాజ్ఞుఁ డైనను సజ్ఞుఁ డై బడయుఁ గాక॥

తే॥ ఇట్లు గమలాలయానుశపింపఁ నామె, చెలులు హాహారవంబులు • సేయ బెరిఁగి
నరగ విచ్చేసె నటకుఁ జక్రధరుఁడు, శూలధరసాంత్వనక్రియాశాలి యగుచు॥

వ॥ అప్పుడు. ౫౫

కం॥ పరమ పతివ్రతలకు శ్రీ, కర మగువిశ్వజనయిత్రి • కమలాలయ చే
గురుభిక్ష గొనుట హాత్యా, దురిత మడఁగ విధిశిరంబు • దొలఁగెం జేతన్॥

బ్రహ్మహత్య శక్తి యగుట.

కం॥ సారకరనిర్ముక్తం బై, ధరణిం బడి విధిశిరం బు • దంచిత మాతృ
దర్భరమున నోరు దెరచి కడు, మరపెరవడ భువనత్రయము • మ్రింగం దివిరెన్॥

కం॥ అపు డారభసము కనుఁగొని, శిపివిష్టుఁడు వెరవగాఁ గు • కేశవు నాథుం
డుపగతుఁడై యడుగుము వర, మిపు డిచ్చెదనుడుగు మఁకగ్రిసిరపక జగముల్॥

తే॥ గడచె నష్టాదశమహాయుగంబులిట్లు, భైరవుని చేత నంటినప్పటియునుండి
ఘోర మైనట్టిబాధ సామునగూరెనిపుడు, దాని దీర్పంగవలయు నొగానవినుఁడు॥

బ్రహ్మహత్యాశక్తికి వరమిచ్చుట.

తే॥ అఖిలజగములు నిలుచు మీయందె గాన, మిమ్ము నిరువురనిటుఁ బట్టి మ్రింగఁగలదు
నిదియె సాకోర్కి దీని మీరిచ్చిరేని, మేలు గా నున్న నేఁ జేయుఁ బాలు దునిది॥

మ॥ అనినన్ గేశవుఁ డిట్లు పల్కె భవదీయాంతైనపూద్బాధ దీ
రను పాయం బొడఁగూర్తు నోర్మి చెలువారన్ నీవు వింధ్యాద్రిలన్
జని యుచ్ఛ్రైసిలు వింధ్యవాసిని యనన్ • సంప్రీతిఁ గొల్వం జనుల్
ఘనతన్ భక్తజనానుపాలనజిష్ణుత్వ యుక్తవై యుంతటన్॥ ౬౧

కం॥ ఇరువదియెనిమిదియగు ద్వా, పరమున భూభార మడఁప • బనివడి యేను
ర్వ్వర నవతరించి పటుసం, గరము ఘటింపింతు ధరణిఁ • గాంతులలోర్వన్॥ ౬౨

కం॥ పదునెనిమిదియుగములు గా, నొదవిన పెల్లాక లెల్ల • నుడిగించుటకున్
బదునెనిమిదియక్షౌహిణులు, బదయుత బలియిత్తు నీకు • నాహవభూమిన్॥ ౬౩

ఆ॥ అనుచు వర మొసంగి • యష్టమహాశక్తి, వింధ్యనగమునందు • విడిదిసేయఁ
బనిచె నదియె ద్రుపదు • పట్టియై హోమాగ్ని, కుండమున జనించెఁ • గూతురగుచు॥

కం॥ ఆపాంచాలతనూభవ, భూపాలవరులకుఁ బాండు • పుత్రులకుఁ గుళో
ద్దీపకులకు సతి యగుచు మ, హాపాతివ్రత్యవిభవ • యై విలసిల్లెన్॥ ౬౫

వ॥ ఇట్లుండు నంత.

భారతయుద్ధప్రశంస.

మ॥ ధృతరాష్ట్రాత్మజుఁ డౌనుయోధనుఁడు గుం • తీపుత్రులన్ ద్యూతసం
గతి నోడించి ధరాతలం బఖిలమున్ • గైకొన్న ధర్మానుజ
వ్రత నోలిన్ విపినాధివాస మట పై • నజ్ఞాతవాసం బొన
ర్చి తగన్ బిమ్మట నర్ధరాజ్యమున కర్థిన్ గోర్కి గాలించినన్ ౬౬

చ॥ ఘనతరలోభదూషితుఁడు • కౌరవనాథుఁడు సంధిమార్గమున్
మొనయక వాఁడిసూదిమొన • మోపినమాత్రము భూమి వారికి
నను మను వారు వీరును మ • హారణకాంక్ష నుపక్రమించి పై
కొని రిలఁ గల్గుభూపతులు • గూడిరి యియ్యిరువాఁగులందునన్॥ ౬౭

తే॥ అవని బహుభారపీడిత • యగుచు వేఁడ, భూమిభారావతారణార్థ • ముగ జనించి
నట్టివసుదేవసూతి యం • దర్జునునకుఁ బూనె రథచోదకత్వ మ • ప్పుడు గడంగి॥

ఆ॥ ఆపదలు దీర్చి సంపద • లందఁ జేయుఁ, దాన యెడుగడంచుఁ జి • త్తమున నమ్మి
యున్నపాండుతనూజుల • నుగ్రరణము, నందుఁ బడకుండఁ గాపాడ • నవధరించి॥

కం॥ పదునెనిమిదియక్షౌహిణు, లుడిగెత్తు ధదీర శక్తి • కొసఁగుటకొరకున్
గదనక్షోణి నిజాప్తులఁ, బ్రిదికింపఁ దలంచి శౌరి • పనివడి యంతన్॥ ౭౦

కం॥ ఒకనాఁడు రహస్యంబున, బకవైరిన్ బిలిచి యుచిత • వచనరచన మె
చ్చిక ముచ్చటాడి పనుదే, వకుమారుండటఁ బ్రసంగ • వశమున ననియెన్॥ ౭౧

భీమునకు కృష్ణుఁడుపాయము సెప్పుట.

ఉ॥ వింటివె వాయుపుత్ర యొక • వింత భవత్పితృయాజ్ఞ నేని తాఁ
దొంటిభవంబునం దఖిల • దుష్టవిదారిణి యైనశక్తి సు
మ్మంటివటుత్తునన్ జగము • లన్నియు మ్రింగఁ గడంగి మాన్పని
ప్పంటికిఁ బుట్టె నీయఖిల • భారతసైన్యములన్ గ్రసింపఁ గన్॥ ౭౨

కం॥ మొదటి వారివారలవరమున, నదితత్తుధ లప్పు డాఁచి • యుండి ధరిత్రిన్
బదునేనిమిది యక్షోహిణు, లదయత గ్రసియింప నిప్పు • డవనిజనించెన్ ॥ ౪౪

కం॥ వినుమా శక్తి గ్రసింపఁగఁ, గొను నక్షోహిణుల మీరు • కూడ నునికి నే
ననిశము మిము రక్షింపఁగ, మనమున వెర వరయు చుందు • మారుతతనయా॥

ఉ॥ నీ వొక రాతిరిం గపట•నిద్రవహించి పరీక్ష సేయుమా
దేవి నిశీథవేళఁ బర•తెంచి భయంకరశక్తిసంఘ సం
సేవిత యై శ్మశానమునఁ • జిందులు ద్రొక్కుచు నుండు నష్ట నీ
వావిధ మెల్లఁ జూచి భయ•మంద కెరుంగనియట్లు క్రమ్మరన్ ॥ ౪౬

కం॥ చనుదెంచి కేళిమందిర, మున నుండును శక్తిసౌమ్య•ముగ ద్రౌపది యై
చనుదెంచునపుడు బలమున, మనోజకేళిఁ దనియింపు • మా యువ్వెలఁదిన్ ॥ ౪౭

కం॥ ఏనప్పుడు సర్వలోకని, దానం బగునాదుశక్తి • తథ్యముగా నీ
లోనన్ జొనుపుదు నపరిమి, తానందము నొందుఁ దృప్త • యై శక్తి కడున్ ॥

కం॥ సంతృప్త యైనశక్తియు, సంతోషములోడ వర మొ•సఁగుదు నడుగు నీ
యంతర్వాంఛిత మను నీ, వంతట మాయేవురకును • నభయం బనుమీ॥

కం॥ ఇది నీచేఁ గావలసిన, యది భవదన్యుల కసాధ్య •,ముగుఁ గావున నీ
మదిఁ గొంకు లేక సాధిం, పఁ దగు మదుక్తివిధమెల్ల • భావించి యునన్ ॥ ౫౦

కం॥ సురవైరివాక్యపద్ధతిఁ, గరువలిసుతుఁ డొక్కనాఁడు • క్రైతవనిద్రా
పరుఁడై తనసతిచర్యలు, పరీక్ష యొనరించి చూచె • భయ మొదఁగొనకే॥ ౫౧

వ॥ అప్పుడు. ౫౨

## భీముడు శక్తి కృత్యములు చూచుట.

మ॥ కనియెన్ వాయుసుతుం డనేకవిధకం•కాళస్ఫురద్భీకర
ధ్వనికృద్భూరికపాలకుండలరటా•త్కారామిళద్భైరుని
స్వనన్నృత్యద్భవాళిఁ గ్రశక్తిపరిమం•త్సంసేవ్యమానన్ బల
ద్ఘనదంష్ట్రాంకురదుర్నిరీక్ష్యభయదా•కారోజ్జ్వలాడంబరన్ ॥ ౫౩

కం॥ భైరవు లెనమండ్రు మహా, గౌరవభేతాళవర్గ • మనవధిభయదా
కారోగ్రశక్తిలోకముఁ, జేరి యుపాసింపఁ బ్రభుతఁ • జెంది వహించెన్ ॥ ౫౪

మ॥ అప్డు డాశక్తి వహామహముల్ ధరతస్త్రీవ్యప్రాగ్ర్యరూపావలీ
తపణక్రీడకుఁ బొల్లు పంచికొనుచున్ • గాలిం దుకోలాహలం
బపరిజ్ఞేయభయావహం బగుచు దేశాంతల్లఁ గంపింపఁగా
విపులప్రాసభరంబునన్ మగిడి యాద్యోగంబుతోడన్ జనెన్ ॥ ౯౮

క౦॥ పదములు తడఁబడఁ గడుఁబడి, సదనమునకు వచ్చి ఘోరసందర్శనస
వ్యథ మై చిత్తము చెదరఁగ, బడపడి యొకభంగి శయ్య • పై వసియించెన్ ॥

ఉ॥ అప్పుడు సౌమ్యరూపధర • యై వనజాసన కృష్ణశయ్యపై
కొప్పుగ వచ్చినంత ఘన • కోదరు వాక్యము సంస్మరించి తా
నప్పవమానమూర్తి కుసు • మాయుధసంగరసంప్రవిష్టుఁ డై
యప్పువుబోఁడి తృప్త యగు • నట్లొనరించె బలంబు పెంపునన్ ॥ ౯౯

ఆ॥ సకలలోకధారి • సహా మైనతిన తేజ, మనిలతనయునందు • జొనిపెఁ గృష్ణ
దధిక తేజుఁ డగుచు • నవ్వాయుజుఁడు మహా, శక్తి తృప్తి నొంద • సలిపె రతము॥

క౦॥ మరు కేళి తృప్తి నొందినఁ, బరవశ యై సుఖనిలీన • భావ యగుచు నా
వర మిత్తు నడుగు మనుచున్, బరమోత్సాహమునఁ బలికెఁ • బావనితోడన్ ॥

ద్రౌపది భీమునకు వరమిచ్చుట.

క౦॥ వరమిత్తు వేని మాయే, పురి నీసంగరమునందుఁ • బోరివుచ్చక నీ
వరయుము గృప నభయంబిడి, సరసీరుహనేత్రి సుపరి • సన్నాశయ వై॥ ౧౦౦

క౦॥ అని వరముఁ వేఁడికొన న, వ్వనజాసన పల్లయని యెఁ • బడపడ ప్రకృతిన్
గని తనపౌరపాటునకును, మనమున విభ్రాంత యగుచు • మానిని యంతన్ ॥

చ॥ కరువలిపట్టి నూచి యనెఁ • గారణ మేమి యిటు లీవునన్ను నీ
వరమడుగంగ ఖేద మగు • వైఖరి దోఁచెడు నేఁడు నీయెడన్
సరసిజనాభు రోచన పొ • సంగెను నేఁ డెరిగింపు నిక్కము మీ
సరమరలాడి తేని కుల • మారడివోవ శపింతు నియ్యెడన్ ॥ ౧౦౧

చ॥ అన భయ మంది వాయుసుతుఁ • డంగనతో ననె నేఁడు దేవకీ
తనయుఁడు నాకు నీడగు విధం బఖిలంబు నెరుంగఁ దెల్పె యా

యని యిట నుండ సోదరుల • నైదుగురిన్ బ్రదికింపు మంచు నిన్
జనమున వేఁడు మంచు నను శాసన మిట్లొనరించె జావుడున్ ॥ ౯౩

## ద్రౌపది కృష్ణుని శపించుట.

చ॥ కనులెదుట నిండ మాధవునిఁ • గన్గొని సోదరి వంచు వాని నీ
మనమున నెంచుకొని యనుమానము నొందక నీదు తేజమున్
గొనిపితి వెంతయున్ బవనసూనుని కోఁ గపటంపు నైజమై
తవ రెడునిట్టి నీదు చరితం బుచితంబె సురాసురాంతకా ॥ ౯౪

కం॥ చేసిన కర్మఫలంబులు, బోసేయక తీరునే ప్రభున కైనను నీ
కీసేఁత భవాంతరవి, న్యాసతఁ దెలియలికి మగఁడ • వైయుండు మిఁకన్ ॥

ఉ॥ వారక నాయెడన్ గపటవర్తనఁ బూనితి గాన దీన నీ
వారయ దిక్కు లేక గహనాంతరమందుఁ గిరాతబాణపా
తోరుతరోపఘాతమున • నొంది జుగుప్సిత మైన తీరునన్
ఘోరపుఁ జావు చావుమని • కోపము మీరఁగఁ దిట్టె నాతనిన్ ॥ ౯౬

కం॥ ఈ దేహస్థియుతంబుగ, నాదట మార్త్యంతరంబు • నంది సుభద్రన్
సోదరి నిజపత్నిగఁ దా, మోదర గ్రహియింపు మనుచు • మదిత శపించెన్ ॥

చ॥ అది విని కృష్ణుఁ డిట్లనియె • నక్కట నీవిపు డేమి ద్రవ్యతీ
పొదలెడునట్టు లిట్టి పుపుంబోఁడిరో నాఁ గలకార్య మిట్టిదై
యొదవె సుభద్ర కోరె నిది • యుగ్మలి కే వర మిచ్చితిన్ జగ
ద్విదితము మచ్చరిత్రము పవిత్రము సంశయ మొంద నేటికిన్ ॥ ౯౭

కం॥ పురుషుండ నేను బ్రకృతియె, పరికింపఁగ స్త్రీస్వరూప ప్రకృతిపురుషయో
గరహస్యము సుమి విశ్వ, ప్రరోహకారణము శ్రుతిశిరఃకథితం బౌ॥ ౯౮

సీ॥ నెలఁతరో విను నేను • నిర్గుణుం డనునిరం, జనుఁడ నస్సంగుండ • సాక్షి మాత్రుఁ
డను నాదు సాన్నిధ్యమున జడప్రకృతిల్పం, హాణ మొంది యీ విశ్వ • మై వెలుంగు
నరయ మదీయ తేజోంశ ప్రవేశంబు, చేఁ జిదాభాసుండు • జీవుఁ డగుచు
నఖిలభూతసముండ • నగుట నా కెవుడును, జ్ఞాపరిహారముల్ • సంభవింప

గీ॥ నట్లు గావున భ్రాతృపుత్రాదిభావ, మెల్ల నీ దేహసంబంధ • మింతె గాక
యాత్మ కీభేద మెసఁగునే • యంబుజాక్షి, యిది యెఱుంగమిఁ బలికితి • విట్లు నీవు॥

వ॥ అని ద్రౌపదీ వాక్యంబులు గీటునం బుచ్చి యాభక్తవత్సలుం డాత్మీయ భక్తప్రాణరక్షణంబునలనం బరితుష్టుం డయ్యెఁ దదనంతరంబున.

సీ॥ భారతయుద్ధంబు • ప్రాప్తమయ్యెను బదు, నెనిమి దక్షోహిణు • లానరేవారి
వీరబలంబులు • విక్రమోజ్జ్వలులు భీ, ష్మద్రోణకర్ణులు•శల్యుఁడును గ్ర
మముగ సైన్యేశు లై • యమరి యష్టాదశ, దినములు కలన వ•ర్తించి రందు
భీమార్జునులు సము•ద్దామబాహాశక్తి, మీరని మర్దించి ర•మిత్రసేన

గీ॥ మిగులు బలమునశ్వత్థాము•డెగి వధించె, కడకు నుభయసైన్యంబులు•కలఁ గూలె
పాండవులుకృష్ణసాత్యకు•ల్బదికిరిందుఁగృపుఁడుఁగృతవర్మద్రౌణిమి•గిలిరియందు

తే॥ కాలచోదితమైయదు • గణముడెగి ప, రస్పరనిరూఢసంప్రహా • రములసమసె
నటువిశాంతమునగనుచో • గాసి నున్న, వ్యాధుడొకఁడమ్ముచే కృష్ణు • హతుని
జేసె॥

తే॥ ద్రౌపదీశాపవిధ మట్లు • దథ్యమయ్యె, నపల ఫల్గునుఁడే తెంచి • హరియవస్థ
గాంచి శోకించి యపుడు సం • స్కారమిచ్చె, పొంగి జలరాశి ముంచి నాం •
పోయెఁ దనువు॥

జగన్నాథావతారము.

౧౦॥ కడలిఁ బడి కృష్ణదేహము, వడిదరఁగలఁ గొట్టికొనుచు • వచ్చి కలియుగం
బడరినయెడ బూర్వాంబుధిఁ బడివచ్చెన్ నీలశైల • ప్రాంతంబునకున్॥

కం॥ ఇంద్రద్యుమ్నునియానతి, నింద్రుని శిల్పి చనుదెంచి • హితమతితోని
స్తంద్రారాచ్ఛ విగ్రహములు పేంద్రుని రచియించునప్పు • డీశునియాజ్ఞన్॥

కం॥ వనధిఁ దోఁచినకృష్ణుని, తనుసంధులు దెచ్చి గూఢ • తమముగనందున్
మెనిపి హరివిగ్రహంబుల, పొనరించి యొసంగెనపుడు • భూమీశునకున్॥౧౦౭

సుభద్రను జగన్నాథునకు భార్యగా జేయుట.

తే॥ అసుభద్రకు హరియిచ్చినట్టివరము, ద్రౌపదీశాపమునుఫల • రూపమొంది
యాజగన్నాథునకును భార్యయయితోచె, నాసుభద్ర మహామును•లారవినుఁడి॥

తే॥ ఇది జగన్నాథునకు బత్ని • యైనుభద్ర, పొసగుటకుగల్గినటువంటి • పూర్వగాథ
యధికగోప్యము దీనిప్పు • తెల్పినంతమిల్ల, దెలిపితిని మీకునిక్కేల • దెల్లముగను॥

వ. అనియిట్లు సూతుండు సుభద్రా శ్రీకళత్ర కారణంబెఱింగించిన విని ప్రహృష్ట చిత్తులయి మును లతని కిట్లనిరి. ౧౧౦

తే॥ పరఁగు కృష్ణావతారాను • భావ మనఘ, నీజగన్నాథుఁ జెప్పెద • విత(డు) బుద్ధ
దేవునవతార మనుచు నం • తింతు రార్యు, లవ్విధం బేమి? సందేహ • మపనయింపు॥

వ॥ అని యడిగిన సూతుం డిట్లనియె.

బౌద్ధావతారము.

సీ॥ అవని యధర్మోప • హతమై జనంబులు, క్షుద్రదైవతపూజ • కొడిగి జంతు
హత్యల బలులను • నాసురవిధిఁ జేయు, చును తమోనిరతులై • వనరుచునికి
జనులను సత్యవి • శ్రాంతులఁ జేయఁగా, హరిబుద్ధరూపుఁడై • యవతరించె
కపిలవస్తునగరా • ధిపతిశుద్ధోధనుం, డనుభూమిపతికి మా • యాఖ్యసతికి

గీ॥ నద్భుతావహజన్ముఁడై • యఖిలసురలు, వినుతి సేయఁ గ్రమంబున • వృద్ధిఁ బొందు
నధికవైరాగ్యమునఁ బరి • భోగతతి యను, గాంచి బుద్ధుఁడనంగ వి • ఖ్యాతిఁ గాంచె॥

తే॥ అఖిలభూతంబులందు ద • యానిరూఢి, యమరఁ గలవైన హాని సే • యక పరోప
కారశీలత నంచితా • చారనిష్ఠ, మెలఁగి మనుజుండు ముక్తుఁడై వెలయు ననుచు॥

తే॥ ఆత్మసిద్ధాంతపద్ధతి • ననుసరించి, జనులనందరఁ ద్రిప్పి దు • స్తంత్రఘోర
మతములజయించి యాత్మీయ • మతము నిల్పి, జగములకు మేలొనర్చె నా • చక్రధరుఁడు

ఆ॥ అట్లు బుద్ధుఁడైన • హరి కదీయావతా, రాంతమున స్వకీయ • మైనయంశ
కలియుగమున నా జ • గన్నాథమూర్తియం, దచ్చుపడఁగ నిలిపి • యరిగెనపుడు॥

ఆ॥ సర్వజనులు మోక్ష • సామ్రాజ్య మొందంగ, సమబుద్ధి భ్రాతృభావ • సహితులగుచు
నొకరి కొకరు చాల • నుపకారశీలురై, మనఁగ వలయు సాధు • మార్గనియతి॥

కం॥ అనునూక్తి బౌద్ధమతమున, కనయంబును ముఖ్యధర్మ • మగుటను జను లె
ల్లను వర్ణధర్మభేదము, లెవయుక మనుమనుట బుద్ధు • నీప్సిత మగుటన్॥ ౧౧౭

తే॥ ఆజగన్నాథునందు బు • ద్ధాంశ గలిమి, దత్ప్రసాదము వర్ణభే • దంబు లేక
రమణఁ గైకొందు రెల్ల వ • ర్ణములవార, లీనియమమందు నేటికి • నెసఁగుచుండు॥

తే॥ వర్ణభేదంబుదలఁచి యో • వ్వార లచటఁ, దత్ప్రసాదము గ్రహియింపఁ • దడయువారు
వార లాచంద్రతారక • నారకస్థు, లౌదు రనుచు నందురు వారు • సత్యమిది వినుఁడి॥

ఉ॥ ఎండిన గుల్లిఁకన్ జెడిన • సేకట నొందినఁ గంటి కింపుగా
గుండినఁ దత్ప్రసాదము సం•భోన్నతి సేయుఁ బరిగ్రహింప మా
ర్గంబు లేవఁడేని దాసిని గ•డున్ నెగ బొంది గ్రహింప కుండునా
తం డిహమున్ బరంబు సెడి • దైన్యము నొందుఁ గృతాపరాధుఁడై॥ ౧౨౮

శా॥ నీలాద్రీశునియందు నాటుగతుఁ డుం•న్మీలత్ప్రభావాఢ్యుఁడై
లోలన్ నిల్పుట బౌద్ధధర్మముల సం•క్షోభంబు తత్త్రిత్రిమం
ద్రోలిం గల్గెడువర్ణధర్మనియమం • బొక్కింత పాటింప కే
కేళన్ సర్వసమత్వలక్షణము భా•వింపంగ నొప్పన్ ॥ ౧౨౯

వ॥ ఇది జగన్నాథునందు బౌద్ధావతారసంప్రవేశంబు గలదనుట కుపలక్షణంబు గావున నీలాద్రీశుని బౌద్ధావతారయుక్తునిఁగా నెరుంగునది యని చెప్పిన బ్రహ్మసమేతులై శౌనకాదు లామోదపంక్తిని నభినందించి హరికథాశ్రవణవిధానకృతార్థంమన్యమానసులై రని చెప్పుట యును.

సీ॥ శాలివాహనశక•సంవత్సరంబునఁ, బదియునెన్మిదినూర్ల•పైనమున్న
దారగువర్త్తమా • నానందవత్సర, వైశాఖపూర్ణిమా • వసరమునందు
నవ్యాడాలినివాసుఁ • డగుశ్రీ జగన్నాథు, సమధికశుభరథో • త్సవమునందు
నడవిపొంబళినను • మాహ్వాయుండును నంద, గిరివేంకటపాహ్వ్య • బరగుమేను

గీ॥ కలిసి శివవేంకటాఖ్య సం•తిపులనంగ, శ్రీవాడాలి జగన్నాథ•దేవునెదుట
హితమతినిజగన్నాథీయ•కృతిరచించి, యొసగితిమిశాశ్వతస్ఫూర్తి•నొసగునట్లు॥

సీ॥ పరమహంసయఁబరి • వ్రాజకాచార్యుండు, పురుషోత్తమానంద • పూర్వకావ
ధూత యాదేవునిం • దుఁ బ్రతిష్ఠగావించి గ్రామంబు నగ్రహా • రముగ దెచ్చి
కాఁగొన్నిదినములు • వ్యవస్థక్తిఁబూజించి తనవెనుక గ్రామ మా • లవము భూమి
పతులకు స్వాధీన • పరచి తా నేగ నవ్వల రాజ్యధూర్వహు • లల యతిందు

గీ॥ కట్టడలనెల్ల పాలించి • గడపుమండి, రంత నాంగ్లేయ పాలకు • లరసి దీని
పాలనమ్ము స్వదేశ భూ • పతులచేతి, కిమ్ము టనపరమగుననిఁ • యెంచి యాపుడు॥

సీ॥ గురజ జమీన్దారి • గోల్పోయియున్న శ్రీరాజాదివిరువ వి • భాజితుండు
కనుదన పాపయా • ఖ్యాతుఁడౌ గతజమీన్దారున కిచ్చిరీ • ధర్మకర్తృ

తనుదద్విభునియనం♦తరము దత్పుత్రుండుఁ, దద్భ్రాతృ పుత్రుఁ డుం♦త్తమవిధమున
బాలించి రవ్వల ♦ నోలి దేవస్థానపాలన సభ్యుల ♦ పరముఁ జేసి

గీ॥ రాసభికులకు ప్రతినిధి ♦ యగుచు దీని, నిర్వహించెను పిన్నము ♦ నేనియచ్చ
యాఖ్యుఁడవ్వలప్రతినిధియయ్యెఁ గొల్లి, శీతయాఖ్యుండు వినయ వి♦ఖ్యాతియుతుఁడు॥

సీ॥ కొల్లిసీతయసమా♦ఖ్యుఁడువడాలి క్షేత్రి, జగదీశ్వరప్రతి♦ష్ఠాప్రకార
బోధకంబగుజగ ♦ న్నాథీయకృతిసకృ, స్వామిసన్నిధినివి ♦ ద్వద్వరేణ్య
యుతసభఁజదివిరి ♦ యుతప్రబంధకవి పం, చాననబిరుదన ♦ మన్వితమగు
సౌవర్ణభూషణ ♦ త్సంస్కృఁబుధులన, మత్కమందొసఁగెద ♦ దనుమతమున

గీ॥ మాకశివవేంకటాహ్వయ ♦ సహితులకును, శ్రీజగన్నాథుకరుణావి ♦ శేషమునను
బరిధిలమగు మనాందరిలా ♦ రకము గాను, దీనికృతితల్లజంబున ♦ ద్ధిల్లఁగాత॥

ఆశ్వాసాంత్యము.

శా॥ ఉద్యద్భానుసహస్ర సన్నిభ విభా ♦ పూర్యద్యోల్లసత్కౌస్తుభ
ప్రోద్యద్భూరి భుజాంతర స్థగితభూ ♦ పుత్రీకుచద్వంద్వభా
కృద్యోతిప్త మృగమదాంక విసర ♦ తోరభ్య విభ్రాజితా
ఖ్యద్యోతాన్వయ వార్ధిచంద్ర త్రిజగ ♦ త్కళ్యాణ సంధాయకా॥ ౧౨౮

పుష్పగుచ్ఛబంధము.

చ॥ పరమరమారసజ్ఞ పద ♦ పద్మపతత్పుర వార ధీరతా
కరవర నీరదాభ కన ♦ కప్రకటాంబర సారగీర సౌ
త్వరపరసారద వ్రతతి ♦ తస్తుత మానిజ నాజవంజవా
చిరతర ఘోరతాధ్యశివ ♦ శిష్ట శిరంకర భూరమారతా॥ ౧౨౯

కం॥ అధరిధునీజనకపదన, దధరిదయారస నిదాన ♦ దరహీర లస
చ్ఛుభ్రాంశు నిర్మల యశో, విభ్రాజిత సూర్యపురప ♦ విశ్రనివాసా॥ ౧౩౦

మంగళమహాశ్రీవృత్తము.

శ్రీకరసమస్తనుగు ♦ ణాకర జగత్త్రితయ ♦ సేవితపదాంబుజ వి ♦ లాసా
నాకసదభిష్టుత స ♦ ముంచితచరిత్రినను ♦ దభ్యుదయకారణ వి ♦ కాసా

ప్రాకటదయావిభవ ◆ పాలితమునీనికర ◆ భక్తజనదుష్కృత ని ◆ రాసా
లోకచయరక్షణ వి ◆ లోల శశిభాస్కర వి ◆ లోకయుతమంగళ మ ◆ హాశ్రీ॥

గద్య.

ఇది శ్రీమద్వ్యాసాకపీకృపాకటాక్ష పరివర్ధితసహజ సారస్వతసమ్పాది
తత్ప్రబంధ కవిపంచానన బిరుదాభిరామ విశ్వామిత్ర బ్రహ్మర్షి
సంప్రదాయాడవి నందగిరి వంశాబ్ధిసోమ సహజసాహ్యా
దమశమోద్యమ సాంబశివ వేంకటప్ప రాయ
కవిలలామ వినిర్మితంబగు శివవేంకటీయ
గ్రంథమాల యందుఁ దృతీయ
పుష్ప మగు జగన్నా
థీయమహాప్రబంధ
మునఁ సర్వం
బును
చతుర్థాశ్వాసము
సమాప్తము.
శ్రీ